RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 26 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, మే,11, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




# వక్రబుద్ధి....

# మళ్లీ డ్రోన్ దాడులు..?


పంజాబ్ లో మోగుతున్న సైరన్లు..!

కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన గంటల్లోనే పాక్ కవ్వింపు చర్యలు..!

శ్రీనగర్ లో పేలుళ్ల శబ్దాలు వినిపించాయన్న సీఎం ఒమర్ అబ్దుల్లా..

గుజరాత్ లో పరిస్థితి వెల్లడించిన రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి..

**న్యూఢిల్లీ,మే,10:** కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనే పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మరో సారి ప్రదర్శించినట్లు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌తో పాటు పలు సరిహద్దు రాష్ట్రాలపై డ్రోన్ల ద్వారా దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో సరిహద్దు ప్రాంతాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శనివారం రాత్రి అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి పలు భారత



భూభాగాలపై పాకిస్థాన్ దాడులకు తెగబడినట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్, ఉధంపూర్‌లలో భారీ శబ్దాలు వినిపించాయని స్థానికులు చెబుతున్నారు. శ్రీనగర్‌లో భారీ శబ్దాలు వినిపిస్తు న్నాయని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సైతం పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రయోగించిన పలు డ్రోన్లను భారత గగనతల రక్షణ వ్యవస్థలు సమర్థవంతంగా ఎదుర్కొని,ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. పోఖ్రాన్ తోపాటు శ్రీనగర్‌లోని ఆర్మీప్రధాన కార్యాలయం సమీపంలో కొన్ని డ్రోన్లను కూల్చివేసినటు సమాచారం.

# ఒప్పందాన్ని.. ఉల్లంఘించిన పాకిస్థాన్..

**న్యూఢిల్లీ,మే,10:** భారతదేశం, పాకిస్థాన్ మధ్య కుదిరిన ఒక అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆరోపించారు. రాత్రి 11గంటలకు కొద్దిసేపటి ముందు ఆయన ఒక సంక్షిప్త మీడియా సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. పాకిస్థాన్ చర్యలకు భారత



సాయుధ దళాలు తగిన రీతిలో బదులిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. "గత కొన్ని గంటలుగా, ఈ సాయంత్రం మనం కుదుర్చుకున్న అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోంది," అని విక్రమ్ మిస్రీ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన అన్నారు. "ఇది ఈరోజు ముందుగా కుదిరిన అవగాహనను పూర్తిగా ఉల్లంఘించడమే," అని ఆయన నొక్కి చెప్పారు. ఇరు దేశాల మధ్య సయోధ్యకు ఈ పరిణామాలు విఘాతం కలిగిస్తాయని ఆయన పరోక్షంగా సూచించారు. భారత సాయుధ దళాలు పాకిస్థాన్ వైపు నుంచి జరుగుతున్న ఈ ఉల్లంఘనల కు "తగిన రీతిలో సమాధానం ఇస్తున్నాయని" మిస్రీ తెలిపారు. సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు భారత్ కట్టుబడి ఉందని,అయితే తమ సార్వభౌమ త్వానికి భంగంవాటిల్లితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేసారు. "ఈ ఉల్లంఘనలను తక్షణ మే సరిదిద్దాలని పాకిస్థాన్‌కు పిలుపునిస్తున్నాము," అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. విక్ర మ్ మిశ్రీ చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలు, హెచ్చరి కలపై పాకిస్థాన్ నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు. ఈ తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# గచ్చిబౌలిలో అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

## హైదరాబాద్‌లో 72వ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం - భాగ్యనగరంలో ప్రపంచ సుందరి పోటీల కోలాహలం - 110 దేశాల అందగత్తెల రాక


**హైదరాబాద్, మే,10, తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ మహానగరం ప్రతిష్ఠాత్మక 72వ మిస్ వరల్డ్ 2025 పోటీలకువేదికైంది. నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ అందాల పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. విశ్వసుందరి కిరీటం దక్కించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా 110కి పైగా దేశాల నుంచి వచ్చిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. మన దేశం తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ఈ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగింది. 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతాలాపనతో పోటీలు అధికారికంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా 250 మంది కళాకారులు ప్రదర్శించిన పేరిణి నృత్యం ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది.



## మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ దూరం..!

**హైదరాబాద్, మే,10, తెలంగాణ పత్రిక:** భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్ ఇప్పుడు హైదరాబాద్‌లో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలపై పడింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాళ్టి నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా... ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున పోటీలకు తరలివచ్చిన అతిథులకు ఇవ్వాల్సిన డిన్నర్ పార్టీని కూడా క్యాన్సిల్ చేసుకున్నారు. ఇక, ఈ పోటీలు దేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. అయితే, భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయడం లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు అంటున్నాయి.



## టీవీ ప్రసారాల్లో సైరన్‌లు వాడొద్దు

### మీడియా ఛానెళ్లకుకేంద్రం కీలక సూచన

**న్యూఢిల్లీ, మే, 10:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి జాతీయ, ప్రాంతీయ మీడియా ఛానెళు విస్తృతంగా కవరేజీ ఇస్తున్నాయి. అయితే,పౌరులను అప్రమత్తం చేసేందుకు వినియోగించే సైరన్‌లను వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించవద్దని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది. కేవలం మాక్ డ్రిల్‌ల సమయంలో పౌరులకు అవగాహన కోసం మాత్రమే వినియోగించాలని పేర్కొంది. ఈ మేరకు కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్‌ఫైర్‌సర్వీస్, సివిల్ డిఫెన్స్ అండ్ హోమ్ గార్డ్స్ విభాగాలు అడ్వైజరీజారీ చేశాయి. "ఇలాతరచుగా ఈ శబ్దాలు వినియోగించడం ప్రజల్లో గందరగోళానికి దారితీస్తాయి.

# ఉగ్రవాదంపై భారత్ వైఖరి మారదు: జైశంకర్

## ఉగ్రవాదంపై భారత్ దృఢమైన, రాజీలేని వైఖరి

ఉగ్రవాదం విషయంలో భారత్ ఎల్లప్పుడూ దృఢమైన,రాజీలేని వైఖరిని అవల ంబిస్తోందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని దాని అన్ని రూపాల్లోనూ భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తుందని ఆయన తెలి పారు. మరో కీలక పరిణామంగా, కాల్పుల విరమణతో పాటు సరిహద్దుల్లో సైనిక చర్యలను నిలిపివేసేందుకు భారత్, పాకిస్థాన్ మధ్య ఒక అవగాహన కుదిరిందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించే దిశగా ఈ ఒప్పందం దోహదపడుతుందని భావిస్తున్నారు. ఈ మేరకు రెండు దేశాలు



పరస్పరం అంగీకారానికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన ద్వారా సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## తెలంగాణలో మూడు రోజులు వర్షాలు

**హైదరాబాద్,మే,10, తెలంగాణ పత్రిక:** తెలంగాణ ప్రజలకు చల్లటి కబురు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది.

# మోదీ గారూ, పాకిస్థాన్‌ను ప్రపంచ పటంలో లేకుండా చేయండి



మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

మల్లారెడ్డి యూనివర్సిటీలో సైన్యానికి మద్దతుగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట ర్యాలీ

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే వివేకానంద

పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందని మల్లారెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, మే,10, తెలంగాణ పత్రిక:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతున్న పాకిస్థాన్‌ను ప్రపంచ పటంనుంచే తొలగించాలని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ సైనికులకు సంఘీభావం తెలిపే కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠంలో భారత సైన్యానికి మద్దతుగా ఆపరేషన్ సిందూర్ పేరిటసంఘీభావ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు హరీశ్ రావు,మల్లారెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయ కులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డిమాట్లా డుతూ, "పాకిస్థాన్‌తో మనం ఇప్పటికీ బాధలు పడుతూనే ఉన్నాం. వాళ్లు ఉగ్రవాదులను పోషి స్తున్నారు" అని మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చే శారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి, "మోదీజీ, పాకిస్థాన్‌ను లేపేయండి. పాకి స్థా న్‌ను ముక్కలు ముక్కలు చేసి ప్రపంచ మ్యాప్ లో లేకుండా చేయండి. మనకు స్వాతంత్రం వచ్చి75ఏళ్లు అయింది. కానీ అదే పాక్‌తో ఎప్ప టికీఇబ్బందులుపడుతున్నాం" అన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దేశంక్లిష్ట పరిస్థితుల్లోఉన్నప్పుడు ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగాఉండాలని ప్రజలకు మల్లారెడ్డి పిలుపునిచ్చారు.



# అధికారికంగా బిచ్చగాళ్లయ్యారు..

## పాక్ పై ఒవైసీ ఘాటు వ్యాఖ్యలు - ఐఎంఎఫ్ ఒక బిలియన్ డాలర్ల రుణం ఇవ్వడాన్ని తప్పుబట్టిన ఒవైసీ

**హైదరాబాద్, మే,10, తెలంగాణ పత్రిక:** ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి, భారత్‌పై దాని దుందుడుకు చర్యల నేపథ్యంలో ఒవైసీ శనివారం ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, "పాకిస్థాన్ ఇప్పుడు అధికారికంగా ఒక బిచ్చగాడి దేశంగా మారింది" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి పాకిస్థాన్ ఒక బిలియన్ డాలర్ల రుణం కోరడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. "గత 75 ఏళ్లుగా ఏం చేశారు, ఈ దుస్థితికి రావడానికి కారణం ఎవరు? అయినా దురదృష్టవశాత్తూ ఐఎంఎఫ్ వారికి రుణం ఇస్తోంది.అంతర్జాతీయ మిలిటెంట్ ఫండ్" అని ఒవైసీఘాటు వ్యాఖ్యలు చేశారు."మన భూభాగం, మన సైనికులు, మన ప్రజలపై దాడులు జరుగుతున్నా అమెరికా, జర్మనీ, జపాన్ వంటి దేశాలు దీనికి ఎలా అంగీకరిస్తున్నాయి?" అని ఆయన ప్రశ్నించారు.పాకిస్థాన్ అంతర్గత వైఫల్యాలను ఎత్తిచూపుతూ, "దేశాన్ని పాలించడం చేతకాదు, ఆర్థిక వ్యవస్థను నడపడం తెలియదు. ఇస్లాం గురించి మాట్లాడటం తప్పవాళ్ల దగ్గర ఏమీ లేదు. భారత్‌లో హిందూ-ముస్లింల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికే ఈ వ్యూహాలు పన్నుతున్నారు" అని విమర్శించారు. శత్రువుల దాడులను మన సైనికులు ధైర్యంగా తిప్పికొడుతున్నారని ప్రశంసించిన ఒవైసీ, "శ్రీనగర్ వరకు డ్రోన్లు వస్తున్నాయి.

# ఎలాగైతేనేం.. భారత్-పాక్ యుద్ధం ఆపాను: కేఏ పాల్

## ఇరు దేశాల నేతలతో టచ్‌లో ఉన్నానని, ఎట్టకేలకు శుభవార్త వచ్చిందన్న కేఏ పాల్ మే 24న జింఖానా మైదానంలో శాంతి సభకు హాజరుకావాలని పిలుపు

**హైదరాబాద్, మే,10, తెలంగాణ పత్రిక:** భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్ స్పందించారు. ఈ విషయంలో ఓ శుభవార్త అందిందని, తాను చేసిన శాంతి ప్రయత్నాలు ఫలవంతమయ్యాయని వెల్లడించారు. భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల విషయంలోతాము జోక్యం చేసుకోబోమని అమెరికా ఉపాధ్యక్షుడు చెప్పడం సరికాదని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ తాను పట్టువిడవకుండా అమెరికాలోని రిపబ్లికన్లు, డెమొక్రటిక్ పార్టీల నేతలతోపాటు, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల నాయకులతోనూ నిరంతరం సంప్రదింపులు జరిపానని పాల్ తెలిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగానే ఉద్రిక్తతలు చల్లబడే దిశగా, శాంతియుత వాతావరణం నెలకొనే దిశగా ఎట్టకేలకు శుభవార్త అందిందని పేర్కొన్నారు. అమెరికా ఈ విషయంలో జోక్యం చేసుకోబోమని చెప్పినా, నేను ఆశలను విడిచిపెట్టలేదు. ప్రార్థిస్తూనే ఉన్నా.. రాత్రీ పగలు పనిచేస్తూనే ఉన్నా" అని పాల్ అన్నారు. "యుద్ధం ద్వారా నష్టమే కానీ లాభం లేదు. ఈ విషయాన్ని గమనించాలి. లక్షల మంది అమాయక ప్రజలు చనిపోతారు. లక్షల కోట్లు ఆస్తి నష్టం కలుగుతుంది" అని పాల్ ఆవేదన వ్యక్తం చేశారు.



## ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని 4 ఎకరాల మగ వడ్లు దగ్ధం...



వీణవంక, మే 10.( తెలంగాణ పత్రిక ప్రతినిధి ).వీణవంక మండలం వల్భపూర్ గ్రామానికి చెందిన నాలి మహేందర్ కు చెందిన నాలుగు ఎకరాల మగ వడ్లు పూర్తిగా కాలిపోయాయి.వల్బాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ పొలాన్ని కౌలుకు తీసుకొని వరి ధాన్యాన్ని పండించాడు. పంట చేతికి వచ్చిన వడ్లను కుప్పగా పోసి వాటి శాంపిల్ చూపెట్టేందుకు, బయటకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో వడ్లతో పాటు గడ్డివాము కూడా పూర్తిగా దగ్ధమైంది. దాదాపు 40 వేల రూపా యల విలువచేసే ధాన్యము అగ్నికి కాలిపోయిందని,ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తనను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు



మల్లాపూర్ మే 10 (తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండలం వేంపెల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంజాన్ గారి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పరామర్శించారు. వారితో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,మాజీ జడ్పీటీసీ నానం రాజారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ ఫిషర్మన్ మండల అధ్యక్షులు రొద్ద రాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు,యండి జాఫర్, కల్లెడ గంగాధర్, పొన్నం భూమనందం గౌడ్,మామిడి రాజశేఖర్ రెడ్డి,తోగిటి నాగరాజు,బైండ్ల శ్రీకాంత్,వెంకటేష్,సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణం



కోదాడ : మే 10 (తెలంగాణ పత్రిక )కోదాడ మండలం యర్రవరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ధూళ్ళగుట్ట బాల ఉగ్రనరసింహ స్వామి వారి ఉత్సవాల సందర్భంగా శనివారం క్షేత్రం నందు ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం వేడుకలకు గాను ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణ సుముహూర్తాన స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణానికి దేవాలయ కమిటీ ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథం చేతుల మీదుగా స్వామివారికి కళ్యాణ పట్టు వస్త్రాలను సమర్పించారు. అలాగే భక్తులు కూడా పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తులు స్వామివారి కళ్యాణాన్ని కనులారా చూసి తిలకించి స్వామివారి దర్శన భాగ్యం పొందారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన అజ్జమర్రి గ్రామ పన్యాల శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి

నర్సాపూర్ ప్రతినిధి మే:10: ( తెలంగాణ దినపత్రిక ) – రోడ్డు ప్రమాదంలో మరణించిన చిలిపిచెడ్ మండల అజ్జమర్రి గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ పన్యాల పోచయ్య గారి కుమారుడు పన్యాల శ్రీధర్ (14 సం.) మరణించిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. – అతి చిన్న వయసులో కుమారుని కోల్పోవడం చాలా బాధాకరమని వారిని ఓదార్చారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని లైసెన్సులు కూడా పొంది ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి, ధర్మారెడ్డి, రాజిరెడ్డి, ఎంపిటిసి మన్నె మల్లయ్య, వీరస్వామి, చిరంజీవి, గోవర్ధన్, మల్లేష్, మధు, రాజు యాదవ్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదం అంతమై... దేశంలో శాంతి నెలకొనాలి.!



### - మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 10 (తెలంగాణ పత్రిక): ఉగ్రవాదం అంతమై భారతదేశంలో శాంతి నెలకొనాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆకాంక్షించారు. దుర్గా ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో సిద్దిపేటలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో 108 హోమగుండాలతో శనివారం హనుమాన్ యజ్ఞం నిర్వహించారు. ఈ హనుమాన్ యజ్ఞంలో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాప్రసాద్ స్వామీ ఆశీస్సులతో చేసే ఈ హోమం ఫలించాలని కోరుకున్నారు. దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా హోమం సిద్దిపేటలో జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో ఈ భక్తి కార్యక్రమాన్ని మొట్టమొదటగా సిద్దిపేటలో ప్రారంభించడం జరిగిందన్నారు. యువతను భక్తి మార్గంలో నడిపించి, క్రమశిక్షణతో సన్మార్గంలో నడిచేందుకు ఈ హనుమాన్ దీక్ష ఉపయోగపడుతుందని తెలిపారు. దీక్ష సమయంలో యువకులు మండుతున్న ఎండలో చెప్పులు లేకుండా తిరుగుతూ భక్తి భావాన్ని కలిగిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.ప్రజలు మంచి మార్గంలో వెళ్లడానికి హనుమాన్ భక్తులు స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. భగవంతుడిని,తల్లిదండ్రులను పూజిస్తూ, కష్టాన్ని నమ్ముకుని యువకులు నిజాయితీతో జీవితంలో పైకి రావాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు చెప్పారు. పహల్గాంలో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌లోనీ ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం అద్భుతంగా పోరాటం చేస్తోందన్నారు. భారత సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని కోరుకున్నారు. అనంతరం సిద్దిపేట పట్టణం రంగాధాంపల్లిలోని హనుమాన్ దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా నిర్మించిన అన్నదాన భవనాన్ని ప్రారంభించి, హనుమాన్ స్వాములతో కలసి బిక్ష చేశారు.

## స్కూల్ అసిస్టెంట్లకు డివిజన్ కేంద్రాల్లో శిక్షణ ఇవ్వాలి

### -పీ ఆర్ టీ యూ సిద్దిపేట జిల్లా శాఖ

నంగునూరు, మే 10(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం (విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా) నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణను పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ స్వాగతిస్తోందని ఆ సంస్థ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ తెలిపారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ శిక్షణలు జిల్లా కేంద్రంలో కాకుండా డివిజన్ కేంద్రాల్లో నిర్వహిస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉపాధ్యాయులకు వృత్యంతర నైపుణ్యాల మెరుగుదల, విద్యార్థుల నమోదు పెరుగుదల కోసం చర్యలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామన్నారు. దీంట్లో భాగంగా "తెలంగాణ ప్రభుత్వం – విద్యాశాఖ" మారుతున్న కాలానుగుణంగా వేసవి సెలవుల్లో ప్రతి ఉపాధ్యాయునికి శిక్షణ అందించాలనే కార్యక్రమాన్ని పిఆర్టియు స్వాగతిస్తుందని చెప్పారు. ఎండల తీవ్రత వల్ల జిల్లాలోని నలు మూలల నుండి ఉపాధ్యాయులందరినీ జిల్లా కేంద్రానికి స్కూల్ అసిస్టెంట్ల శిక్షణ కోసం రప్పించడం ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. దీనికి తోడు జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులందరికి ఒకేసారి ఏర్పాట్లు చేయడం కూడా కష్టమవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్కూల్ అసిస్టెంట్లకు శిక్షణ



డివిజన్ల వారీగా నిర్వహించాలని కోరారు. డివిజన్ కేంద్రాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులు వారి స్వస్థలాలకు సమీప డివిజన్ కేంద్రంలో పాల్గొనేటట్లు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఉపాధ్యాయులకు ఇబ్బందులు తగ్గుతాయని చెప్పారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు శిక్షణను విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా శిక్షణ కేంద్రాల్లో నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కన్నుల విందుగా లంద గంగ, బోనాల సమర్పణ



కొల్చారం/తెలంగాణ పత్రిక/ ఆదిశక్తి పరాశక్తి అయిన రేణుక ఎల్లమ్మ దేవికి లంద బోనం,గంగ బోనంతో పాటు కాటమయ్య బోనాలను సమర్పించారు. శనివారం నాడు మండల కేంద్రంలోని కొల్చారంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఐదో వార్షికోత్సవం పురస్కరించుకొని ఉదయం సిద్దిపేట ఒగ్గు కళాకారులచే గ్రామ పొలిమేరలోని ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి లందలోని ఉన్న అమ్మవారికి ఘటంతో పాటు ఊరేగింపుగా వెళ్లి శ్రీ రేణుక ఎల్లమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ చివరలో ఉన్నటువంటి కోతుల చెరువు వద్దకు గంగబోనాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. ముందుగా కాటమయ్య బోనాన్ని పెద్ద గౌడ్ ఇంటి నుండి ఊరేగింపుగా డోలు చప్పులతో ఆటపాటలతో తీసుకొచ్చి కాటమయ్యకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, దుర్గా గౌడ్, అశోక్ గౌడ్, రామా గౌడ్, శివకుమార్ గౌడ్, వెంకట్ గౌడ్, కృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, ఉపేందర్ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గా ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పాప గౌడ్, సుధాకర్ గౌడ్, కిరణ్ గౌడ్ తదితర గౌడ సంఘ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## - భారత వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళులు అర్పిస్తూ మెదక్ జిల్లా చిలప్ చేడ్ మండల్, రోడ్డు చౌరస్తా వద్ద "గిరిజన సంఘాలు , ఆల్ పార్టీ నాయకులు నేతలు క్యాండిల్ ప్రదర్శన-

### ఉగ్రవాద చర్యలను ఖండించిన "గిరిజన సంఘాలు, ఆల్ పార్టీ నేతలు

నర్సాపూర్ ప్రతినిధి మే:10 ( తెలంగాణ దినపత్రిక ) "భారతదేశ సరిహద్దు ప్రాంతంలో పాకిస్తాన్ జరిపిన కాల్పులకు వీర జవాన్ మురళి నాయక్ మృతి చెందడంతో "మెదక్ జిల్లా చిలప్ చేడ్ మండలం, తాసిల్దార్ కార్యాలయం నుండి ,రోడ్డు చౌరస్తా వద్ద "గిరిజన సంఘాల, ఆల్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో" క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు "గిరిజన జన సమితి"ప్రచండ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో "గిరిజన సంఘాలు "ఆల్ పార్టీ నాయకులు" ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రభుత్వం భారతదేశం పట్ల అక్కసుతో కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ పాకిస్తాన్ యుద్ధానికి కాలు దువ్వుతుందని అందులో భాగంగానే సరిహద్దు ప్రాంతంలో విధులు నిర్వహి స్తున్న భారత ఆర్మీపై కాల్పులకు దిగడంతో హోరాహోరీ జరిగిన పోరాటంలో విరోచితంగా పోరాడిన వీరజవాన్ మురళి నాయక్ ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందడం జరిగిందని వారికి "గిరిజన సంఘాల, మరియు ఆల్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో" శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు యావత్ ప్రజల తరఫున ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ వారికి, "చిలప్ చేడ్, మండల, ఎమ్మార్వో కార్యాలయం నుండి,,, రోడ్డు చౌరస్తాలో వద్ద క్యాండిల్ ప్రదర్శన నిర్వహించి ఘన నివాళులు అర్పించారు...,పాకిస్తాన్ ఉగ్రవాద



చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు... పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పాక్ ఉగ్రవాద సంస్థల్ని పెంచి పోషించడం మరియు యుద్ధానికి కాలు దువ్వడం సరియైన పద్ధతి కాదని ఇప్పటికైనా తన బుద్ధి మారాలని లేకపోతే దేశ ప్రజలు పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పక తప్పదని అన్నారు.. పాకిస్తాన్ చర్యలను ప్రపంచ దేశాలు నిశితంగా పరిశీలిస్తున్నాయని ప్రపంచం మొత్తం భారత ఆర్మీకి మద్దతుగా ఉందని ఇప్పటికైనా పాకిస్తాన్ తన వైఖరి మార్చుకోవాలని ఇలాగే వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు..పాల్గొన్నవారు , "చిలప్ చేడ్ మండల" ఎంపీడీవో గారు,గిరిజన సంఘాలు,ఆల్ పార్టీ నాయకులు, పోలీస్ అధికారులు, మీడియా మిత్రులు,నాయకులు, ప్రజా సంఘాలు , గ్రామస్తులు, తాండవాసులు, విద్యార్థులు, యువకులు, మేధావులు, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## కమ్యూనిస్టు ఉద్యమ నేత మద్దికాయల ఓంకార్

### ఎం సి పి ఐ (యు) పార్టీ డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్



నర్సంపేట మే 10 (తెలంగాణ పత్రిక): దుగ్గొండి మండలం రేబల్లె ఎం సి పి ఐ (యు) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభకు సంబంధించిన వార్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన పార్టీ డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ మాట్లాడుతూ... అమరజీవి ఓంకార్ బలహీన వర్గాలను ఏకం చేసి నాటి నైజాం నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలను చేసి, ప్రజల గుండెల్లో కమ్యూనిస్టు ఉద్యమ నేతగా, అసెంబ్లీ టైగర్ గా ప్రఖ్యాతిగాంచారని వారి సేవలను కొనియాడారు. మే 12వ తేదీన మచ్చాపూర్ లో గల ఓంకార్ స్మారక స్థూపం వద్ద వారి శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ ఉంటుందని, ఈ సభను విజయవంతం చేయడానికి విద్యార్థులు,యువకులు, మేధావులు కదలి రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గటికె. కోటేశ్వర్,సిరిబొమ్మలభాస్కర్, పేరబోయిన ఐలోని, కొమురయ్య, మొగిలి, లాల్ మహమ్మద్ చంద్రరావు,అక్బర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## హర హర క్షేత్ర సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగ క్లాసులు...



వీణవంక, మే 10.( తెలంగాణ పత్రిక ప్రతినిధి )వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో హరి హర క్షేత్ర సేవ సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు చింతల వెంకటరమణారెడ్డి ప్రభుత్వ టీచర్ ఆలోచన మేరకు యోగ గురువును మాట్లాడి ఏడు సంవత్సరాల నుండి 20 సంవత్సరాల పిల్లల వరకు ప్రతిరోజు ఉదయం 6గంటల నుండి 7:30 వరకు యోగ క్లాస్ నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు పిల్లలు 45 మంది పాల్గొనడం జరుగుచున్నది. ఈ కార్యక్రమం వారం రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నిర్వహించడం వల్ల పిల్లల తల్లిదండ్రులు ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదములు తెలుపడం జరిగింది.

## వెంకటేశ్వర దేవస్థానం డైరెక్టర్ గా బైరి నాగమణి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 10 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట వెంకటేశ్వర దేవస్థానం నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరేణి జారీ చేసింది. దేవస్థానం డైరెక్టర్ గా నియామకమైన శనివారం ప్రమాణ స్వీకారం చేసిన బైరీ నాగమణికి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పేదల హరికృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన దేవస్థానం పాలకవర్గం సమావేశంలో పూజల హరికృష్ణ మాట్లాడుతూ నూతన పాలక వర్గం మంచి నిర్ణయాలు తీసుకుంటూ దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం తరఫున దేవస్థానానికి, పాలకవర్గానికి అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. బైరి నాగమణి మాట్లాడుతూ దేవాలయ ప్రతిష్ట జరిగి 50 వార్షికోత్సవం జరుపుకోబోతుందని, దేవస్థానంలో స్వర్ణోత్సవ వార్షికోత్సవాలు బ్రహ్మోత్సవాలుగా దేవస్థానం నిర్వహించబోతుందని ఇంత విశిష్టమైన సంవత్సరంలో తమ పాలకవర్గంలో సేవలందించేందుకు భాగ్యం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామివారి భక్తులకు పుర ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం నూతన పాలకవర్గం మరియు సిద్దిపేట 38వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, గంప మహేందర్, మార్గ సతీష్, బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాధవచారిని పరామర్శించిన కమిషన్ చైర్మెన్

దుబ్బాక ప్రతినిధి, మే10(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామం బహుజన ఉద్యమ నేత వడ్ల మాధవచారి, తండ్రి వడ్ల శామయ్య ఇటీవలే మరణించడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం దశదిన కర్మకు హాజరై శామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ మంచి పేరు కలిగిన వ్యక్తి, అందరితోనూ కలుపుగోలుగా ఉండే శామయ్య మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్, ప్రాథమిక పాఠశాల మాజి చైర్మెన్ వడ్ల ప్రభాకర్, బాలచారి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మాంద్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగం 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత తగ్గిందన్నది నిస్సందేహం. అమెరికాలోని కొందరు మితవాద ఆర్థికవేత్తలు సైతం 'ఇది దీర్ఘకాలిక మాంద్యం' అంటున్నారు (ఆ పదానికి వారిచ్చే నిర్వచనం వింతగా ఉంటుంది). ఈ అంశాన్ని కొన్ని గణాంకాల ద్వారా వివరించడం ఈ వ్యాసం ఉద్దేశం. జిడిపి ని (స్థూల జాతీయోత్పత్తి) లెక్కించే విధా నాలు ఆ యా దేశాల్లో చాలా వరకూ విశ్వసనీయత కలిగినవి కావు. ఇక మొత్తం ప్రపంచానికి సంబంధించి ప్రత్యేకంగా చెప్పనవసరమే లేదు. భారత దేశంలో అధికారిక లెక్కలను అనేకమంది పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. అధికారులేమో 7 శాతం, ఆ పైబడి వృద్ధిరేటు ఉన్నట్టు చూపుతున్నారు. కాని ఈ పరిశోధకులు అది 4 శాతం నుండి 4.5 శాతానికి మించదని, ఈ పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ఇదే మాదిరిగా ఉంటోందని గట్టిగా చెప్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన గత కాలంతో పోల్చి నయా ఉదారవాద విధానాల కాలంలో జిడిపి వృద్ధిరేటు గురించి చంకలు గుద్దుకోవడం అర్థం లేనిది. గత కాలంతో పోల్చితే వృద్ధిరేటు పెరిగింది పెద్దగా లేదు. పైగా అసమానతలు బాగా పెరిగిపోతున్నాయి. పోషకాహార లభ్యత గురించి లభిస్తున్న గణాంకాలను బట్టి శ్రామిక ప్రజానీకపు స్థితిగతులు బాగా క్షీణించాయని స్పష్టంగా చెప్పవచ్చు. అంత నిలకడ లేని ఈ జిడిపి గణాంకాలను పక్కనపెట్టి ప్రపంచ జిడిపి సంగతేమిటో చూద్దాం. ఇందుకోసం నేను ప్రపంచబ్యాంక్ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటున్నాను. 2015 నాటి ధరలు ఆ యా దేశాల్లో ఎలా ఉన్నాయో, పరిశీలించి, వాటిని 2015 నాటి డాలర్‌తో ఆ యా దేశాల కరెన్సీ మారకపు రేటును లెక్కలోకి తీసుకుని ఆ ప్రాతిపదికన జిడిపి లెక్కలను అంచనా కట్టారు. 1961 నుంచీ గడిచిన కాలాన్ని కొన్ని ఉప కాలాలుగా విభజించి ఆ యా ఉప కాలాలలో వృద్ధి ఏ విధంగా ఉన్నదీ పరిశీలించడం కొంచెం చిక్కులతో కూడుకున్న విషయమే. ఒక దశాబ్ద కాలాన్ని ఒక ఉప కాలంగా విభ జిస్తే గనుక దానిలో ఒక సమస్య వస్తుంది. ఆ దశాబ్దపు మొదటి ఏడాది గనుక వృద్ధి రేటు బాగా తక్కువగా ఉంటే, దాంతో పోల్చినప్పుడు తక్కిన దశాబ్దకాలం యావత్తూ వృద్ధిరేటు చాలా ఎక్కువగా జరిగినట్టు లెక్క వస్తుంది. అందుచేత సరైన అంచనాలకు రావడానికి వీలుగా నేను 1961 నుంచీ గడిచిన కాలంలో బాగా ఎక్కువ వృద్ధిరేటు సాధించిన సంవత్సరాలను ఎంచుకున్నాను. ఆ విధంగా చూసినప్పుడు 1961, 1973, 1984, 1997, 2007, 2018 సంవత్సరాలలో అత్యధిక వృద్ధిరేటు జరిగినట్టు తేలింది. ఇప్పుడు వీటిలో ప్రతీ రెండింటి మధ్య కాలంలోని వృద్ధిరేటును పరిశీలించాను. ఆ రేట్లు ఈ విధంగా (పట్టిక) ఉన్నాయి.పట్టికలోని అంకెలను బట్టి మూడు నిర్ధారణలు చేయవచ్చు. మొదటిది: మొత్తంమీద చూసినప్పుడు ప్రభుత్వాల నియం త్రణలో దేశాల ఆర్థిక వ్యవస్థలు నడిచినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు నయా ఉదారవాద కాలంలోని వృద్ధిరేటు కన్నా చాలా ఎక్కువగా ఉంది. "మార్కెట్టే సర్వ శక్తి సంపన్నం" అంటూ ఇప్పుడు జరుగుతున్న చర్చల్లో నయా ఉదారవాద కాలంలోనే జిడిపి వృద్ధిరేటు బాగా ఎక్కువగా ఉందన్న అభిప్రాయం కలుగుతుంది. ఈ అభిప్రాయం పూర్తిగా తప్పు. వాస్తవానికి నయా ఉదారవాద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు గణనీయంగా మందగించింది.రెండవది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థలు నడిచిన కాలానికి, నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన నాటికి మధ్య కొంత వ్యవధి ఉంది. ఈ కాలంలో వృద్ధిరేటు 5.4 శాతం నుండి 2.9 శాతానికి పడిపోయింది. 1967 నుండి ద్రవ్యోల్బణం వేగవంతం అయి 1973–74 వరకూ కొనసాగింది. దానిని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వ వ్యయాన్ని కుదిస్తూ, భారీ స్థాయిలో నిరుద్యోగాన్ని పెంచే వ్యూహాన్ని అనుసరించింది. ఈ వ్యూహం ఫలితంగా 1973 నుంచీ వృద్ధిరేటు మందగించింది. అప్పటి నుంచీ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద ప్రభుత్వాల నియంత్రణ ఉండే విధానం నిలిచిపో యింది. ఇలా వృద్ధిరేటు మందగించిపోవడం నయా ఉదారవాద విధానాలను ప్రవేశపెట్టడానికి కావలసిన భూమికను కల్పించింది. అప్పటికే పెరుగుతూ అంతకంతకూ అంతర్జాతీయ స్వభావాన్ని సంతరిం చుకుంటున్న ద్రవ్య పెట్టుబడి అంతకు ముందునుంచే నయా ఉదారవాద విధానాలకు మళ్ళాల్సిందేనంటూ ఒత్తిడి పెంచుతోంది. సరిగ్గా ఆ సమయానికే పాత విధానాల పర్యవసానంగా ముందు ద్రవ్యోల్బణం, తర్వాత వృద్ధిరేటు మందగించడం జరిగాయి. మూడవది: పైన ఇచ్చిన అంకెలను చూస్తే అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయిన అనంతర కాలంలో వృద్ధిరేటు మందగమనం కొనసాగుతూనే వుంది. హౌసింగ్ బుడగ బద్దలైపోవడంతో పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా సంక్షోభంలో పడింది. అప్పుడు ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం చేసుకుంది (ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాల జోక్యం ఉండరాదనే నయా ఉదారవాదం బండారం దీనితో బైటపడింది). కాని వాస్తవ ఆర్థిక వ్యవస్థకు దాని నుంచి ఎటువంటి ప్రేరణా లభించలేదు. వృద్ధిరేటును పెంచడానికి ప్రభుత్వాల వ్యయం పెరగడం గాని, హౌసింగ్ బుడగ వంటి మరేవైనా బుడగలు ఏర్పడి తాత్కాలికంగా వృద్ధిరేటు వేగాన్ని పెంచడానికి దోహదం చేయడం వంటివి కాని జరగలేదు. మనం 2018 సంవత్సరాన్ని ఆఖరి గరిష్ట వృద్ధి సంవత్సరంగా తీసుకున్నాం. ఆ తర్వాత చూస్తే వృద్ధిరేటు మరీ అన్యాయంగా పడిపోయింది. 2018 నుంచి 2022 మధ్య వృద్ధిరేటు సాలుకు 2.1 శాతం మాత్రమే ఉంది. ప్రపంచ జనాభా వృద్ధిరేటు సుమారు 1 శా తంగా ఉంది (మన దేశ జనాభా లెక్కలు 2021లో సేకరించి వుండా ల్సింది. కాని ఇంతవరకూ ఆ పని ప్రారంభం కానేలేదు.). దీనిని పరిగణనలోకి తీసుకుంటే ప్రపంచ తలసరి ఆదాయం ఒక శాతం చొప్పున మాత్రమే పెరుగుతున్నట్టు భావించాలి. ఐతే, ప్రపంచంలో ఆదాయాల మధ్య అసమానతలు బాగా పెరుగుతున్నాయి. దానిని బట్టి ప్రపంచ జనాభాలో అత్యధిక మెజారిటీ ఆదాయాలలో పెరుగుదల లేకుండా స్తంభించిపోవడం కాని తరిగిపోవడం కాని జరుగుతోంది. దీనిని వివరించడానికి దిగువ విషయాన్ని ఉదహరిస్తాను. ప్రపంచ ఆదాయం మొత్తంలో సగభాగం కన్నా ఎక్కువ జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం ప్రజలు పొందుతున్నారు. వీరి ఆదాయాలు ఏటా కనీసం 2 శాతం చొప్పున పెరుగుతున్నాయనుకుంటే అప్పుడు తక్కిన 90 శాతం మంది ఆదాయాలూ ఏ పెరుగుదలా లేకుండా స్తంభించిపోయినట్టే కదా. అంటే నయా ఉదారవాదం చివరి దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచ జనాభాలో అత్యధిక ప్రజానీకపు ఆదాయాలు పెరుగుదల లేకుండా స్తంభించిపోయేట్టు చేసిందని స్పష్టం అవుతోంది. ఇది పాత వలస పాలనా కాలాన్ని గుర్తుకు తెస్తోంది. అప్పుడు కూడా ప్రపంచంలోని అత్యధిక శాతం ప్రజల నిజ ఆదాయాలు పెరగకపోగా తరిగిపోయాయి.

## గెలుపు ఓటములను సమానంగా చూడాలి జిల్లా ఎస్పీ

### - అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి
### - ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి ప్రపత్తులతో జరుపుకోవాలి- ఉమ్మడి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను, ఉత్సవాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ





వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం మే10: తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న శ్రీ భూ సమేత శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమం ఉమ్మడి తెలుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ముందుగా ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు హాజరైన జిల్లా ఎస్పీని దేవాలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామివారికీ పూజా కార్యక్రమం నిర్వహించి ఎస్పీని సన్మానించారు. ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి ప్రపత్తుల తో జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. సాంప్రదాయ నృత్యాలతో భక్తులను అలరించిన మహిళలను అభినందించి 2వేల నగదు బహుమానం అందజేశారు అనంతరం ఉమ్మడి తెలుగు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి ఇరుజట్ల క్రీడాకారులను కరచాలనం చేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏ ఆటలోనైనా గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక వికాసం, మనోధైర్యం, దేహదారుఢ్యం పెంచుకోవచ్చని అయితే ఆటల్లో ప్రతి ఆటగాడు తన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కబడ్డీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ రాష్ట్రానికి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, వెంకటేశ్వర రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్, తేజ వర్ధన్,గ్రామస్తులు, గోపాల్, నీలవరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య, భాస్కర్, శ్యాంసుందర్, రాము, బాలగౌడ్, సోమగౌడ్, రవీందర్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్లో 8 ఎంవీఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

నంగునూరు, మే 10(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో ఎనిమిది మెగా వోల్ట్ ఆంపియర్ల(ఎంవీఏ) ట్రాన్స్ఫార్మర్ ను బిగించారు. రాంపూర్, పాలమాకుల, జేపీ తాండా, మగ్దుంపూర్ గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దీనిని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఈ సబ్ స్టేషన్ లో ఐదు ఎంవీఏ ల ట్రాన్స్ ఫార్మర్ ఉంది. వ్యవసాయ విస్తీర్ణం, వ్యవసాయ బోర్లు పెరగడంతో దీని సామర్థ్యం సరిపోడం లేదు. ఫలితంగా లో ఓల్టేజి ఏర్పడి విద్యుత్ సరఫరా లో తరచూ అంతరాయం ఏర్పడుతోంది. ఫలితంగా పొలాలకు సాగునీటిని అందించడం ఇబ్బందిగా తయారయింది. సామర్థ్యం సరిపోకపోవడం వల్ల తరచూ విద్యుత్ సరఫరా ట్రిప్ అవుతుండడంతో విద్యుత్తును పునరుద్ధరించడం విద్యుత్ సిబ్బందికి కష్టంగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం పెంచాలని రైతులు చాలా కాలం నుంచి కోరుతున్నారు. విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడానికి విద్యుత్ అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందడంతో ఎనిమిది ఎంవీఏ సామర్థ్యం గల ట్రాన్స్ ఫార్మర్ మంజూరయింది. దీంతో ఐదు ఎంవీఏల ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో నూతనంగా మంజూరైన ఎనిమిది ఎంవీఏ సామర్థ్యం



కలిగిన ట్రాన్స్ ఫార్మర్ ను శనివారం బిగించినట్లు టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈఈ చంద్రమౌళి తెలిపారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ పెరుగుతున్న విద్యుత్ భారాన్ని తట్టుకుంటుందని డీఈఈ రామచంద్రయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ మారుతి, లైన్ మెన్ సంపత్ రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ ఉపకేంద్రంలో ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచినందుకు బీజేపీ జిల్లా నాయకుడు వాసరి యాదమల్లు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బట్ట బాలరత్నం ఆధ్వర్యంలో రైతులు టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, సిబ్బందిని ఘనంగా సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## 17న గోదావరి కళాసంఘాల సమాఖ్య,37వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,విజయవంతం చేయండి

### -ముఖ్య అతిథిగా హాజరు కానున్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్- గోదావరి కళా,సంఘాల సమాఖ్య, అధ్యక్షులు కనకమ రమణయ్య,

గోదావరిఖని:మే10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) గోదావరిఖని పట్టణంలో ఈనెల 17న కళా సమైక్య సభ్యులందరి సహకారంతో, జరుగుతున్న గోదావరి కళా సంఘాల సమైక్య 37వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని గోదావరి కళా సంఘాల సమైక్య అధ్యక్షులు కనకం రమణయ్య కళాకారులకు కళాభిమానులకు కళాపోషకులకు ప్రజలకు పిలుపునిచ్చారు, వేడుకల ఆవిర్భవ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ వారి, సతీమణి మనాలి ఠాకూర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక విభాగం అధికారులు, కళా రంగానికి చెందిన ప్రముఖులు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు, గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో, శనివారం గోదావరిఖని పట్టణంలోని సింగరేణి, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవరణలో గల స్ఫూర్తి భవన్లో కళా సంఘాలు కళాకారులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడారు, 17,వ తేదీన గోదావరిఖని పట్టణంలో ఆర్ సి ఓ ఏ క్లబ్బులో అంగరంగ వైభవంగా కళోత్సవ నిర్వహణ జరుగుతుందన్నారు, వివిధ కళా సంఘాల బాధ్యులు కళాకారులు,, వివిధ కళారూపాల ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. గోదావరి కళా సంఘాల సమైక్య వ్యవస్థాపకులు, బొంకూరి మధు, రేణిగుంట రాజమౌళిలు మాట్లాడారు, గోదావరిఖని పట్టణంలో గొప్ప సంకల్పంతో గోదావరి కళా సంఘాల సమైక్య ఆవిర్భావ దినోత్సవాలు ఏర్పాటు చేస్తున్నందుకు



అభినందించారు. కార్యక్రమాలను విజయవంతం చేసుకోవాలని కళాకారులకు కళాభిమానులకు కళాపోషకులకు పిలుపునిచ్చారు, గోదావరి కళాశాల సమైక్య ఆవిర్భావ ఆవిష్కరణ గురించి వెల్లడించారు, కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో , వ్యవస్థాపక సభ్యులు బొంకూరి మధు, రేణిగుంట రాజమౌళి గోదావరి కళా సంఘాల సమైక్య సలహాదారులు, కాశిపాక రాజమౌళి, ప్రధాన కార్యదర్శి మాదరి వాసు, వివిధ కళా సంస్థల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు బోడకుంట వెంకటరాజ్యం, సోగాల వెంకటి, తిప్ప బత్తిని అంజయ్య, బీరుక,లక్ష్మణ్,పులిపాక దేవేందర్, నాగుల శ్రీనివాస్, నూకల మొండయ్య, పోచమల్లు నాగరాజు, సురేష్, వడ్డేపల్లి సందీప్, బట్టల గీత, లలిత తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

### సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల : మే 10 (తెలంగాణ పత్రిక ):మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన కె.నరేష్ పోలీస్ పుట్టిన రోజు మరియు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన కె .గోపి శ్రావణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు వారి సంయిక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ పాల్గొని ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తదుపరి సత్యనారాయణ మాట్లాడుతూ. ఇలా పుట్టిన రోజు వివాహ వార్షికోత్సవాలు అలాగే వారి వారి గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలా ఆశ్రమాలలో అన్నదానం చేయడం పుణ్యకార్యం అని ప్రతి ఒక్కరు స్పందించి. ఇలాంటి ఆశ్రమాలకు ఇలాంటి అన్నదాన కార్యక్రమాలతో పాటు ఎవరికి తోచిన విధంగా వారు నిత్యావసర వస్తువులు కూరగాయలు ఆశ్రమానికి కావాల్సిన వివిధ. గృహపకరణ వస్తువులతో పాటు వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించి అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు. కె. నరేష్, కె శ్రావణి, డి.గోపి, మనస్వి, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

## వీరమరణం పొందిన జవాన్ కు నివాళులు



వేంసూరు, మే 10 (తెలంగాణ పత్రిక)దేశ భద్రత కోసం సరిహద్దుల్లో పోరాడుతూ వీరమరణం పొందిన జవాన్ తెలుగు రాష్ట్రాల ముద్దుబిడ్డ ఎం. మురళీనాయక్ కి చిత్రపటానికి శనివారం వేంసూరు మండలం, భీమవరం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, మే 10 (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి మండలం, రేజర్ల గ్రామానికి చెందిన దేశి రెడ్డి బాలకృష్ణారెడ్డి – అంజలి కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు వరుణ్ కుమార్ రెడ్డి – మల్లిక లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



కోదాడ : మే 10 (తెలంగాణ పత్రిక )కోదాడ స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణలో ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. డైకిన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, నెల్లూరు. శనివారం ప్రాంగణ ఎంపికలో 24 మంది సెలెక్ట్ అయ్యారు సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 2.4 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ సిద్ధార్థ, కిషోర్ మరియు విద్య సాగర్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అభినందించడం జరిగింది. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ ఏజాజ్, రమేష్, స్రవంతి మరియు అధ్యాపక మిత్రులను అభినందించడం జరిగింది.

## అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులర్పించిన మద్దిశెట్టి సామేలు




సత్తుపల్లి, మే 10 (తెలంగాణ పత్రిక)దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం అని అమిత్ షా యూత్ బి గ్రేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు.

## భరోసా ఆధ్వర్యంలో పేద వ్యాపారికి గొడుగు అందజేత

గోదావరిఖని:మే10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) గోదావరిఖని రోడ్డు మీద ఎండలో పండ్లు అమ్ముకుంటున్న నిరుపేద గృహినికి భరోసా ఆధ్వర్యంలో గొడుగును అందజేశారు. గోదావరిఖని 5 ఇంక్లైన్ ఏరియాలో ఎలాంటి నీడలేకుండా చాలా రోజుల నుండి ఎండలో పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వసంత అనే మహిళ తీవ్ర ఇబ్బందికి లోనవుతుందని గ్రహించి భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమా గొడుగును అందించారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షుడు కుంటసదీ రహీం, ప్రజా సేవకులు బొల్లం మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



## బోధన్ ఆస్పత్రిలో బంధువులే వార్డ్‌బాయ్‌లు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-10 పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. ఆస్పత్రిలో కనీస వసతులు లేకపోవడంతో రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం పట్టణానికి చెందిన గంగాధర్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశాడు. కుటుంబీకులు వెంటనే పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ వార్డ్‌బాయ్‌లు అందుబాటులో లేక బాధిత బంధువులే అతడిని వీల్‌చైర్‌లో కూర్చోబెట్టుకుని తీసుకెళ్లారు. ఆస్పత్రిలో 12మంది వార్డ్‌బాయ్‌లు ఉండగా.. ఒక్కరు కూడా అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు.

## దృష్టి రథం ప్రారంభించిన అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి



భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 10 (తెలంగాణ పత్రిక): మేజర్ గ్రామ పంచాయతీ ముల్కనూర్ లో దృష్టి రథం ను మాజీ ఎమ్మెల్యే ఎం సి ఆర్ సి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం రోజున భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ కొత్తకొండ గ్రామాలలో ఐకాన్ శరత్ మ్యాక్స్ విజన్ సెంటర్, ముల్కనూర్ సొసైటీ ఆధ్వర్యంలో దృష్టి రథం కార్యక్రమంను ప్రారంభించిన అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడేవారు సంఘం పరిధిలో ఉన్న ముల్కనూర్ పట్టకుండా లో ఏర్పాటు చేసిన రిజైన్ సెంటర్లను వినియోగించుకొని కంటి సమస్యలపై అవగాహన పొందాలని కోరారు. ఐకాన్ కార్యదర్శి డాక్టర్ స్వప్న సమంత మాట్లాడుతూ వారికి సాంకేతిక పరికరాలతో ఉత్తమమైన వైద్యం అందించడానికి వైద్యులు కృషి చేయాలని కంటి సమస్యల పై బాధితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ బాబు డాక్టర్ సంజన జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి సంఘ ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సభ్యులు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు బైక్ నడుపుతూ పట్టుబడిన వారి తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు



మునగాల : మే 10 (తెలంగాణ పత్రిక ) మునగాల సర్కిల్ పరిధిలోని మునగాల నడిగూడెం మోతే పోలీస్ స్టేషన్లలో గత వారం రోజుల నుంచి సూర్యాపేట జిల్లా ఎస్పీ ఉత్తర్వుల ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తుల యొక్క మోటార్ సైకిళ్లను పోలీస్ స్టేషన్లో పట్టుకొని శనివారం మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మూడు మం డలాలకు సంబంధించిన మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తులు మరియు వారి తల్లిదండ్రులు అందరినీ మునగాల సిఐ ఆఫీస్ యందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది . ఎవరైనా మైనర్ పిల్లలకి వెహికల్స్ ఇచ్చినట్లయితే వారి పైన కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకొని వారి వెహికల్స్ ని సీజ్ చేయడం జరుగుతుంది అలానే మైనర్స్ యొక్క పేరెంట్స్ పైన కూడా చట్ట ప్రకారం చర్య తీసుకొనబడుతుంది ఈరోజు దాదాపుగా 40 మంది మైనర్ డ్రైవింగ్ చేసిన వ్యక్తులు మరియు 80 మంది వరకు వారి పేరెంట్స్ ఎట్టి కౌన్సిలింగ్లో పార్టిసిపేట్ చేయడం జరిగింది. మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బొమ్మెర శ్రీనివాస్ విన్నపం

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 10 మే ( తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షోభంలో పడిందని అన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్ సిటీ కార్యాలయంలో శనివారం కలిసి వినతి పత్రం అందజేసి గోడు వెలిబుచ్చారు. రాష్ట్రంలో సగం భూభాగం వెనుకబడ్డ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడ్డ ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షోభంలో పడి కొట్టు మిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సీ రిజర్వేషన్ జడ్పిటిసి,ఎంపీటీసీలు జనరల్ లో కలపడం వలన లక్షలాదిమంది ఎస్సీ కులాల తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం లేకుండా తీరని అన్యాయం జరిగిందని తెలిపారు,ఎస్సీ రైతుల తరతరాలు సాగు భూములకు, పోడు భూములకు హక్కు దిక్కు లేకుండా అంధకారంలో నెట్టివేశారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల పోరాట జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ రజిని అంబేద్కర్,లాయరు మల్లన్న,బలవంతపు సంపత్ కుమార్, ఆక్రుపాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై సమీక్ష సమావేశం

### భూసేకరణ పెండింగ్ పనులను వేగంతవంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి






తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ మే 10:నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కింద భూసేకరణ పూర్తయినందున తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. నెల్లికల్ లిఫ్ట ఇరిగేషన్ కు సంబంధించి పిఎన్ పూర్తయినందున బిల్లుల చెల్లింపును , తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు.

కాగా నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి భూసేకరణ పేపర్ నోటిఫికేషన్ ఇదివరకే జారీ చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన చెల్లింపులు చేయాల్సి ఉన్నందున వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ ఛార్జీలపై సైతం ఈ సమీక్ష సందర్భంగా సమీక్షించి సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. నిడమనూరు చెరువుకు నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ నుండి నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నిడమనూరు ట్యాంకుకు ఓటి ద్వారా నీళ్లు నింపేందుకు ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి దున్నపోతుల గండి, పోతుల పాలెం, వీర్లపాలెం భూసేకరణ తో పాటు, రెండు లిఫ్టులకు ఇది వరకే ఎంజాయ్మెంట్ సర్వే పూర్తయినందున తదుపరి ప్రక్రియపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన లెఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిలు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలో పెండింగ్లో ఉన్న ఎత్తిపోతల పథకాల పనులను, భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇరిగేషన్ ఎస్.ఈ మల్లికార్జున్, ఈ ఈ కరుణాకర్, డిఈ కేశవ్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## ప్రజల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుంది

### - జిల్లాలో పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు- సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దు...జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు

దేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని, ప్రజల రక్షణకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఐ.పి.ఎస్ ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని ప్రధాన బస్టాండ్ లు, రైల్వే స్టేషన్, ప్రధాన రహదారులలో, రద్దీ గల ప్రాంతాలలో, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో, ప్రత్యేక బలగాలతో ముమ్మర తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఉదయం, సాయంత్రం వాహనాల తనిఖీ, అనుమానస్పద వ్యక్తులను గుర్తించి, విచారించటం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలి. ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, దేశ భద్రత, సున్నితమైన అంశాలపై పోస్ట్ చేసే ముందు జాగ్రత వహించాలని,



అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీస్ శాఖ, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని ఎస్పీ గారు తెలిపారు.

# మారని మధ్యతరగతి స్థితిగతులు!

హైదరాబాద్: ఎక్కడ చూసినా ఉరుకులు- పరుగులు. కుటుంబ పోషణ కోసం పడరాని పాట్లు, ఆరోగ్య సంరక్షణ కోసం ఉదయాన్నే వ్యాయామా లు.. పిల్లల చదువుల కోసం తంటాలు పడుతూ, లక్షల్లో ఫీజులు కడుతూ, హైరానా పడుతూ, నిద్రలేని రాత్రులు గడుపుతూ,మానసిక రుగ్మ తలకు గురవుతున్న మధ్యతరగతి జీవుల ఆర్థిక స్థితిగతులు మారకుండా సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఏదో సాధించేశామని చెప్పుకోవడం అతిశయోక్తి మాత్రమే కాగలదు. విజ్ఞానం పెరిగినా ఆర్థిక బాధలు ఆయుష్షును మింగేస్తున్నాయి. మానవ విజ్ఞానం గగనాన్ని తాకింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని దగ్గర చేసింది. అయినా ఎక్కడో ఏదో వెలి తి, అసంతృప్తి కనిపిస్తున్నాయి. ఒకప్పటికీ, ఇప్పటికీ మానవ జీవితంలో ఎన్నో మా ర్పులు సంభవించాయి. మానవ జీవిత గమనంలోని మలుపులను, మార్పులను ఒక్కసారి అవలోకనం చేసుకోవడానికి చరిత్ర పుటలను వెనక్కి తిప్పి చూస్తే మనకే ఆశ్చర్యం కలుగక మానదు. మానవ పరిణామ క్రమం ఒక ఎత్తయితే, నాగరికత పెరిగిన తర్వాత మనిషి జీవన విధానంలో సంభవించిన పెను మార్పులు మరొక ఎత్తు. దీనికి కారణం మనిషి ఆలోచనలు, ఆ ఆలోచనలకు కార్యరూపమిచ్చి, ప్రయోగాత్మక పద్ధతిలో విశ్లేషించడం, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ప్రదర్శించడం. తాముఊహించిన విషయాలు, ఆలోచనలు నిజమా? కాదా? అనే అంశం పై ప్రయోగాల ద్వారా నిర్ధారణకు రావ డం విజ్ఞాన తృష్ణకు దారితీసింది. దీనినే క్లుప్తంగా సైన్స్ అని చెప్పవచ్చు. ప్రపంచ గమనాన్ని మార్చిన సైన్స్ ప్రజా జీవితాలను ఎంతో సౌకర్యవంతంగా మలచింది. ఈ ప్రపంచంలో ప్రతీ జీవికి తెలివితేటలున్నాయి. అయితే మానవజాతికు న్న మేధస్సు మిగిలిన జీవరాశులకు లేకపోవడం వల్ల సమస్త ప్రాణులను, సకల సృష్టిని శాసించగల స్థితికి మానవుడు చేరుకున్నాడు. మానవ సామర్థ్యానికి ఆసక్తి, పట్టుదల తోడు కావడం వల్ల ఏదైనా సాధించగల మహోన్నత స్థితిని సాధించాడు. పూర్వకాలంలో కొన్ని ప్రపంచ దేశాలు పలు రకాల మహమ్మారులకు తుడిచిపెట్టుకుపోయాయి. ఇలాంటి సం ఘటనలు వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడానికి దోహదం చేసాయి. ఇటీవలి కాలంలో కోవిడ్ మహమ్మారికి ప్రపంచం సుమారు రెండు సంవత్సరాలు స్తంభించిపోయింది. మానవ విజ్ఞానం వల్ల ఈ మహమ్మారికి త్వరితగతిన వ్యాక్సిన్ కనిపెట్టడం జరిగింది. మశూచి, ప్లేగు, కలరా వంటి మహమ్మారుల వల్ల కోట్లాది మంది ప్రజలు మృ త్యువాత పడ్డారు. అప్పట్లో వైద్యశాస్త్రం అంతగా అభివృద్ధి చెందలేదు. ఈ కారణంగానే ఇంతటి విధ్వంసం జరిగింది. ఎడ్వర్డ్ జెన్నర్ ప్రపంచంలో మొట్టమొదటి సారిగా వ్యాక్సిన్‌ను కనిపెట్టి మశూచికి అడ్డుకట్ట వేసాడు. తర్వాత కాలంలో అనేక వ్యాధులకు అనేక వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చి, మరణాల స ంఖ్యను తగ్గించాయి. ఈ విశాలమైన భూభాగంపై మానవాళి భాగస్వామ్యం ఒకశాతం మాత్రమే. భూతలంపై ఇంత స్వల్ప శాతం గల మానవుడు 99 శాతం జీవరాశులను శాసించ డం, కేవలం మానవ దయాదాక్షిణ్యాల మీద పలు జీవరాశుల మనుగడ ఆధారపడి ఉండడం పెరిగిన మానవాధి కృతకు పరాకాష్ఠ గా చెప్పవచ్చు. మానవ విజ్ఞానం పెరగడం, టెక్నాలజీ శరవేగంగా మానవ జీవితాల్లో ప్రవేశించడం వల్ల అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన మాట వాస్తవం. అనేక రంగాల్లో మానవ మేధ స్సు ప్రపంచ గమనాన్ని సమూలంగా మార్చడం జరిగింది. పంచ భూతా లను సైతం తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ఆశిస్తున్న శాస్త్ర విజ్ఞానం మరణాన్ని జ యించడంలో మాత్రం వైఫల్యం చెందింది.

## మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు వర్ధంతి సందర్బంగా మజ్జిగ, కూల్ డ్రింక్స్ పంపిణి

మెట్టుపల్లి, మే, 10,( తెలంగాణ పత్రిక ) మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెట్టుపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 5వ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా వ్యవసాయ మార్కెట్ అమాలి, చాట,జాడు,కార్మికులకు మజ్జిగ పాకెట్లు మరియు కూల్ డ్రింక్ పాకెట్స్ పంపిణీ చేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు గ మాట్లాడుతూ మా నాన్న మంత్రిగా ఉండగా కోరుట్ల నియోజకవర్గంలో అత్యధిక పనులు చేశారని పశు వైద్యశాల ఏర్పాట్లు చేశారని ఆయన కోరుట్ల నియోజకవర్గంలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన చేసిన అభివృద్ధి పనులే ఇప్పటికి నడుస్తున్నాయని అన్నారు .ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి విజయ్ జువ్వాడి చంద్రశేఖర రావు పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి పట్టణ యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి ఎర్రోళ్ల హనుమాన్లు యమ రాజయ్య జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ తుమ్మలపల్లి రాంప్రసాద్ పూదారి నర్సాగౌడ్ మర్రి సహదేవ్ పిప్పిర రాజేష్ మోకిం షకీల్ లింగారెడ్డి బుర్ర మహేందర్ అన్నమయ్య నరేష్





జాకీర్ రమేష్ బత్తుల భరత్ పూదారి రాము పుల్ల రాజా గౌడ్ మహేందర్ యూట్యూబ్ రాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వేసవికాల శిక్షణ తరగతుల విద్యార్థులకు బహుమతులు అందజేత



కోటగిరి తెలంగాణ పత్రిక మే 10. కోటగిరి మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి కాల శిక్షణా తరగతులు నేటితో ముగిసాయి. ఏప్రిల్ 20 తారీకు నుండి మే 10వ తారీఖు వరకు కార్యక్రమాలు ధ్యానము, చదరంగము, యోగ, జనరల్ నాలెడ్జ్ , కరాటే తదితర అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా పాటవాలు చూపిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్, హనుమంతరావు, శివ చరణ్, గోగినేని నితిన్ చంద్ర,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన డాక్టర్ మట్టా



వేంసూరు, మే 10 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండలం, భీమవరం గ్రామంలో సుమారుగా 200 మంది ఉపాధి హామీ కూలీలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా మజ్జిగ పాకెట్లు, బిస్కెట్లు, అరటి పండ్లు, రెండు కూలింగ్ వాటర్ క్యాన్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం దయానంద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనిచేసే కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పని ప్రదేశంలో నీడ, మంచినీరు,ఫస్ట్ ఎయిడ్ కిట్లు దగ్గరలో ఉంచుకోవాలని, అదే విధంగా వేసవిలో ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు, పని సమయంలో నీడ ఉండేలా చూసుకోవాలని, తగినంత నీరు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు..

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెలకంటి రాము



గోదావరిఖని:మే10( తెలంగాణ పత్రిక ప్రతినిధి). రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 30వ డివిజన్ మల్లికార్జున నగర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన పైడి రాజయ్య కూతురు పైడి శ్రావణి గారి వివాహానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు నెలకంటి రాము ఆ కుటుంబానికి వివాహ ఖర్చులకు గాను పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, అండగా ఉంటామనే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పంజా ఆంజనేయులు, నాయకులు వికాస్, వాణి మరియు తదితరులు పాల్గొన్నారు...

## “మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ!

ఎల్లారెడ్డి, మే10(తెలంగాణ పత్రిక):మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని గ్రామ స్వరాజ్యం సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం లింగంపేట్ మండలం లింగంపల్లి గ్రామంలో 30 రోజులు కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ఎస్బిఐ సహకారంతో కుట్టుమిషన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ....గ్రామ స్వరాజ్యం సంస్థ మహిళా సాధికారత సేవల కోసం పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాజన్న,ఉప సర్పంచ్ రవి,కార్యదర్శి భవాని,ఏపీఎం శ్రీనివాస్,జిల్లా కోఆర్డినేటర్ రంగ వెంకటలక్ష్మి,మండల కోర్డినేటర్ జాజి లావణ్య,మహిళా సమాఖ్య అద్యక్షురాలు దుర్గవ్వ,సీఏ శ్రవణ్,గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఉప్పల్ మినీ శిల్పారామం లో వారంతకు సాంస్కృతిక కార్యక్రమాలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ మే 10 ( తెలంగాణ పత్రిక ):ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ రాగ రమ్య కల్చరల్ సంస్థ వ్యవస్థాపకులు రమ్య ఆధ్వర్యం మాతృ దినోత్సవం సందర్భంగా గురువులు వాళ్ళ కూతురు కుమారుడితో కలిసి ప్రదర్శనలు ఇచ్చారు. మాధురి తన కూతుర్లతో శ్రీ విఘ్న రాజం భజే , శ్రీమతి స్వప్న ప్రవీణ్ తన కొడుకుతో భావములోన అంశాన్ని , విశ్వజ తన కూతురు తో గణేశా పుష్పాంజలి, అశ్విని తన కూతురుతో ఇట్టి ముద్దులాడి అంశాన్ని పద్మజ తన కూతుర్లతో స్వాగతం కృష్ణ, అన్నమాచార్య కీర్తన, రాజ్య లక్ష్మి తన కుమారులతో వీణ కీబోర్డ్ పై పాటలు పాడారు, బిందు తన కుమార్తె తో, వాసంతి కొడుకుతో భక్తి పాటలను ఆలపించారు. అమ్మలందరికి రమ్య ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ కు ఘనంగా సన్మానం



తెలంగాణ పత్రిక (కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) ప్రతినిధి: కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ప్రారంభోత్సవానికి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గౌరవ ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ ని శాలువతో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్జి %వీఎ% రమేష్ ఘనంగా సన్మానించారు . ఆసిఫాబాద్ జిల్లా సబ్ జడ్జి యువరాజా , ఆసిఫా బాద్ మెజిస్ట్రేట్ శ్రీమతి జక్కుల అనంతలక్ష్మి , సిర్పూర్ మెజిస్ట్రేట్ అజయ్ కుమార్ లు సాధారణంగా ఆహ్వానించి శాలువాలు కప్పారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ న్యాయవాద పరిషత్ సీనియర్ న్యాయవాది బోనగిరి సతీష్ బాబు ఆధ్వర్యంలో గౌరవ హైకోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ కి అయోధ్య రామ మందిర నమూనా జ్ఞాపికను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమరం భీం ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంతెన చరణ్ తేజ, సీనియర్ న్యాయవాది సంగ్రాస్ శ్రీనివాస్ రావ్, న్యాయవాదులు ఆకాష్ జాదవ్, సంగ్రాస్ భార్గవ్,ప్రత్యూష, ఇగురపు సంజీవ్, వాట్సన్, అనూష, న్యాయవాదుల క్లర్క్ అసోసియేషన్ ఆసిఫాబాద్ అధ్యక్షులు శివచందు, తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధువరులను ఆశీర్వదించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు



మల్లాపూర్ మే 10 (తెలంగాణ పత్రిక):మల్లాపూర్ మండల కేంద్రం లో కే ఎం ఆర్ గార్డెన్స్ లో మల్లాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ మర్రిపెల్లి సతేమ్మ మల్లయ్య కూతురి వివాహం జరుగగా నూతన వధువరులను టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆశీర్వదించారు. వారితో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం,యండి జాఫర్, కల్లెడ గంగాధర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,తోగిటి నాగరాజు,బైండ్ల శ్రీకాంత్,వెంకటేష్,ఇట్టేడి సంజీవ్ రెడ్డి,సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ప్రైమ్ రిపోర్టర్ చంద్రశేఖర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక, ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి సిర్పూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దామెర చంద్రశేఖర్ ను పరామర్శించడానికి తన నివాసమైన గోరేటికీ శుక్రవారం వచ్చారు.కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి కి చెందిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దామర చంద్రశేఖర్ భార్య మరియు ఇటీవల 15 రోజుల క్రితం చనిపోవడం జరిగింది సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శుక్రవారం తన నివాసానికి వచ్చి పరామర్శించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు.



## మధువన్ హోటల్‌కు కొత్తగూడెం బస్టాండ్ ఆవరణలో మంజూరు చేయబడిన అక్రమ పార్కింగ్ హక్కులు

### - మరియు ప్రజల ప్రవేశానికి ఆటంకం గురించి ప్రాతినిధ్యం- ఎండి. సాదిక్ పాషా న్యాయవాది






కొత్తగూడెం టౌన్ మే 10 ( తెలంగాణ పత్రిక) కొత్తగూడెం బస్ స్టాండ్ వద్ద ప్రజా ప్రయాణీకుల సౌలభ్యం మరియు హక్కులను ప్రభావితం చేసే తీవ్రమైన ఆందోళన కలిగించే విషయం.బస్ స్టాండ్ ఆవరణలో బారికేడ్లు ఏర్పాటు చేయబడి, ప్రయాణీకుల కదలికలను పరిమితం చేస్తున్నాయని నా దృష్టికి వచ్చింది, అదే సమయంలో, మధువన్ హోటల్‌కు బస్ స్టేషన్ కాంప్లెక్స్ లోపల ప్రత్యేక పార్కింగ్ అధికారాలు మంజూరు చేయబడినట్లు కనిపిస్తోంది. ఇది గణనీయమైన చట్టపరమైన మరియు నైతిక ప్రశ్నలను లేవనెత్తుతుంది. ఆర్ టి సి ప్రజా ప్రాంగణాలను నియంత్రించే నిబంధనల ప్రకారం, బస్ స్టాండ్‌లు ఆర్ టి సి కార్యకలాపాలు మరియు ప్రజా ప్రయోజనాల ఉపయోగం కోసం మాత్రమే ఉద్దేశించబడ్డాయి. ప్రజా రవాణా సౌకర్యంలో మధువన్ హోటల్ వంటి ప్రైవేట్ వాణిజ్య సంస్థలకు పార్కింగ్ సౌకర్యాలను మంజూరు చేయడం లేదా అనుమతించడం ఆర్ టి సి ఆస్తి వినియోగం యొక్క ఉద్దేశ్యం మరియు స్ఫూర్తిని పూర్తిగా ఉల్లంఘించినట్లు కనిపిస్తుంది. అంతేకాకుండా, బస్ స్టాండ్ ప్రాంగణాన్ని పార్కింగ్ కోసం ఉపయోగించడానికి మధువన్ హోటల్‌కు ఏదైనా అధికారిక అనుమతి మంజూరు చేయబడిందా లేదా అనేది అస్పష్టంగా ఉంది. అటువంటి అనుమతి ఉంటే, దానిని బహిరంగంగా బహిర్గతం చేయాలి. అటువంటి అనుమతి మంజూరు చేయబడకపోతే, ప్రైవేట్ పార్కింగ్ ప్రయోజనాల కోసం ప్రాంగణాన్ని ఉపయోగించడం కొనసాగించడానికి వారిని అనుమతించడం ఏకపక్షమే కాకుండా చట్టవిరుద్ధమైనది మరియు ప్రజా ప్రయోజనం మరియు పరిపాలనా పారదర్శకత సూత్రాలకు విరుద్ధంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, ప్రైవేట్ లీజుదారునికి అనవసరమైన ప్రాధాన్యత ఇస్తూ, ప్రయాణీకుల స్వేచ్ఛా కదలికను పరిమితం చేసే బారికేడ్ల ఏర్పాటు, ప్రయాణించే ప్రజల ప్రాథమిక హక్కులను తీవ్రంగా విస్మరించడాన్ని ప్రతిబింబిస్తుంది. ఆర్ టి సి నిర్వహణ యొక్క ప్రాధాన్యత ఎల్లప్పుడూ ప్రయాణీకులకు ప్రాప్యత, భద్రత మరియు సౌకర్యాన్ని నిర్ధారించడం వైపు ఉండాలి.కాబట్టి, డిపో మేనేజర్ కొత్తగూడెం ఆర్టీసీ బస్ డిపో కొత్తగూడెం నేను మిమ్మల్ని ఇలా కోరుతున్నాను: 1. పార్కింగ్ ప్రయోజనాల కోసం ఆర్ టి సి ప్రాంగణాన్ని ఉపయోగించడానికి మధువన్ హోటల్‌కు అధికారిక అనుమతి మంజూరు చేయబడిందా లేదా అని స్పష్టం చేయండి. 2. అటువంటి అనుమతి లేకపోతే, అటువంటి అనధికార వినియోగాన్ని నిలిపివేయడానికి తక్షణ చర్యలు తీసుకోండి. 3. ప్రయాణీకులకు అడ్డంకులు మరియు అసౌకర్యాన్ని కలిగించే బారికేడ్లను తొలగించండి 4. డిపో తీసుకున్న అన్ని చర్యలు ఆర్ టి సి నియమాలు, నిబంధనలు మరియు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకోండి.మీ కార్యాలయం చట్టానికి అనుగుణంగా సత్వర చర్యలు తీసుకుంటుందని మరియు ప్రైవేట్ వాణిజ్య ప్రయోజనాల కంటే ప్రజా ప్రయాణీకుల హక్కులను కాపాడుతుందని నేను విశ్వసిస్తున్నాను. మీకు ధన్యవాదాలు,ఎండీ సాదిక్ పాషా.న్యాయవాది – కొత్తగూడెం

## కీలక ఖనిజాల అన్వేషణలో సింగరేణి రాణించాలి

- విస్తృత అవకాశాలు ఉన్న ఖనిజ అన్వేషణకు సంసిద్ధంగా ఉండండి
- సంప్రదాయేతర ఇంధన వనరులోనూ సింగరేణి సత్తా చాటాలి.
- సింగరేణి భవిష్యత్తు విస్తరణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష



కొత్తగూడెం టౌన్ మే 10 ( తెలంగాణ పత్రిక) బొగ్గు రంగంలో అగ్రస్థానం లో ఉన్న సింగరేణి రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలో ప్రవేశించి తన సత్తాను చాటాలని, 136 సంవత్సరాల మైనింగ్ అనుభవాన్ని ఉపయోగించుకొని సంస్థ భవిష్యత్తుకు సుస్థిర ప్రణాళికలు రూపొందించుకోవాలనిహా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి భవిష్యత్తు విస్తరణ ప్రాజెక్టులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షించారు. గ్రాఫేట్, లిథియం, కాపర్ తదితర ఖనిజాలకు రానున్న రోజుల్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో వాటి అన్వేషణకై ఉన్న అవకాశాలన్నింటినీ అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని నిర్దేశించారు. ఇందుకోసం ఇప్పటికే కన్సల్టెంట్ ఏజెన్సీలను నియమించుకొని ముందుకు వెళుతుండటంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విషయంలో అనుభవజ్ఞులైన అధికారుల ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు అలాగే సంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్నందున సింగరేణి ప్రాంతాల్లోనూ, దేశంలోని ఇతర ప్రాంతాలలో అందుబాటులో ఉన్నహా అవకాశాల అన్వేషణకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. అలాగే రాజస్థాన్ తో చేసుకున్న అవగాహన ఒప్పందం మేరకు విద్యుత్, సోలార్ ప్లాంట్ ఏర్పాట్లపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సి&ఎండి ఎన్ బలరాం నాయక్, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిచక్రం అవార్డులు అందుకున్న నర్సంపేట డిపో ఉద్యోగులు

### అభినంధించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి



నర్సంపేట మే 10 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రిజియన్ మేనేజర్ విజయభాను ఆధ్వర్యంలో నాల్గవ త్రైమాసిక ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం తొర్రూర్ డిపో లో నిర్వహించడం జరిగింది. నర్సంపేట డిపో కి చెందిన ఉద్యోగులు హరిసింగ్, ఎన్ ఎన్ రావ్, ఎస్ ఎస్ పాణి,పి వి రావ్, మహేష్ లు ఇందన పొదుపు ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిడిపో ఆధాయానికి కృషి చేసినందుకు ఆర్ ఎం మెమెంటో క్యాష్ అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ మాట్లాడుతూ అవార్డులు అందుకున్న నర్సంపేట డిపో ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి మిగతా ఉద్యోగులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ ఆర్ ఎం ,ఓ ఎం భానుకిరణ్, మహేష్ కుమార్, నర్సంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, ఎం ఎఫ్ ప్రభాకర్ సేఫ్టీ వార్డెన్ బాబు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రికను విడుదల చేసిన గీతా కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరుశురాం



మెట్టుపల్లి, మే, 10,( తెలంగాణ పత్రిక) మెట్పల్లి పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం వారి ఆధ్వర్యంలో మల్లాపూర్, చిట్టపూర్, సాతారం డబ్బా, మేడిపల్లి గ్రామ చౌరస్తాలలో సర్దార్ సర్వాయి ఆవిష్కరించిన రాష్ట్ర గీతా కార్మిక సంఘం అధ్యక్షులు కోడూరి పరుశురాంపాపన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ జరిగింది . అనంతరం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరశురాం గౌడ్ మాట్లాడుతూ 12వ తారీకు సోమవారం రోజున మల్లాపూర్ మెట్పల్లి గ్రామం మండలాలలో సర్దార్ సర్వాయి పాపన్న ఐదు విగ్రహాల ఆవిష్కరణ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ ధర్మపురి అరవింద్, నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు , విగ్రహావిష్కరణ చేస్తారని మరియు గీతా కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని నియోజకవర్గ గౌడ సంఘ నాయకులు మరియు నియోజకవర్గ గౌడ సంఘ ప్రజలు అత్యధిక మంది పాల్గొని విజయవంతం చేయాలని ఆహ్వాని అందని వారు ఇదే ఆహ్వానంగా అనుకొని మన కార్యక్రమం మనం ముందు ఉండాలని ఉద్దేశంతో అందరూ రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, గొల్లపల్లి రామా గౌడ్, రాష్ట్ర కార్యదర్శి రంగు రామా గౌడ్ ,జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, ఆరెల్ల నరస గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శోభయాత్ర...





వీణవంక, మే 10.( తెలంగాణ పత్రిక ప్రతినిధి ).వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి శోభాయాత్ర గ్రామ పురవీధుల గుండా వైభవంగా సాగింది. గత వారం రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీ అలివేలుమంగ పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి గ్రామ పురవీధుల గుండా భక్తులు సంతోష సంబరాలతో, భజన కీర్తనలతో , ఆనందోత్సవాల నడుమ రాత్రి 11 గంటల వరకు వైభవంగా జరిపారు. ఈ శోభాయాత్రలో లో మహిళలు మంగళ హారతులు పడుతూ, టెంకాయలు కొడుతూ, వాహనం ముందు నీరు ఆరగిస్తూ.. మనోవాంఛ సంకల్పది నెరవేరాలని, కలియుగ భగవంతుడైన శ్రీ వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు. శనివారం త్రయోదశి పర్వదినాన శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేకము మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రలో గోవింద స్వామి మాలదారులు, హనుమాన్ స్వామి మాలదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బండిని ఢీకొన్న లారీ వ్యక్తి మృతి



ఎల్లారెడ్డి, మే10(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలం మోడేగాం గ్రామం వద్ద శనివారం బండిని లారీ ఢీకొనడంతో చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన నర్సాగౌడ్ వయసు 55 సంవత్సరాలు మృతి చెందినట్లు సదాశివనగర్ పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొండిసడక్ నుంచి చిన్న మల్లారెడ్డి గ్రామానికి వెళ్తున్న నర్సాగౌడ్ బండిని ఎదురుగా అతివేగంతో వస్తున్న లారీ ఢీకొనడంతో తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది.

## చెరువులో చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి



నార్సింగి మే 10 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలోని కాముని చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి యువకుడు మృతి చెందాడు. ఈ సందర్బంగా బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పట్టణనికి చెందిన నరేశ్ 30సం యువకుడు కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. గత 2 రోజుల క్రితం గ్రామ శివారులోని కాముని చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు.శనివారం మధ్యాహ్నం మృతదేహం తేలాడంతో బయటకు తీశారు.బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎసై అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నార్సింగి మే 10 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారునికి ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి చెక్కును బీజేపీ మండల అధ్యక్షుడు శీర్ణ చంద్రశేఖర్ శనివారం అందజేశారు.పట్టణ కేంద్రానికి చెందిన తమ్మారెడ్డి ప్రశాంత్ రెడ్డి భార్య ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందారు.సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారం తో చెక్కు మంజూరు కాగా శీర్ణ చంద్ర శేఖర్,బీజేపీ నాయకులతో పాటు లబ్ధిదారుని కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ రఘునందన్ రావు గతంలో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కూడా ప్రజలకు సేవ చేయడంలో ముందంజలో ఉన్నారని, ఇప్పుడు ఎంపీ అయ్యాక కూడా బాధితులకు బాసటగా నిలిస్తున్నారని అన్నారు. బీజేపీ,పార్టీ నాయకులు సదా ప్రజా సేవలో నిమగ్నమై ఉంటారని అన్నారు. అనంతరం తమ్మారెడ్డి ప్రశాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు చెక్కును మంజూరుకు సహాయం చేసిన ఎంపీ రఘునందన్ రావు,మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి, మైలారం లక్ష్మణ్, దాయం నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# కొత్త మోసానికి తెర లేపుతున్న షోరూమ్‌లు ?

# కొత్త బండి లో పాత ఇంజన్లు అమరుస్తున్న వైనం !

**- షోరూమ్ నుండి బయటికి వచ్చిన పిమ్మట నెలలో లోపాలు ?- భారీ స్థాయిలో మోసపడుతున్న వినియోగదారులు !- ఫిర్యాదు చేసిన చేసేదేమీ లేదంటూ చేతులెత్తేస్తున్న యాజమాన్యం ?- వడ్డీలు సాలక అధిక మొత్తంలో మోసగిస్తున్న వ్యాపారస్తులు!?**



అశ్వరావుపేట మే 10 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో వాహనాల విక్రయదారులు అనేక మోసాలకు పాల్పడుతున్నారు. కొత్త వాహనాలలో పాత ఇంజన్ అమర్చి వినియోగదారులకు కట్టబెడుతున్నారు ఇటువంటి సందర్భంలో ఒకటి నుండి పది రోజుల మధ్య కాల వ్యవధిలో వినియోగదారుడు వాహనాన్ని నడిపే సందర్భంలో అనేక మోసాలు బయటపడటం మరల వాహనాన్ని షోరూమ్ కు తరలించడం షోరూం యాజమాన్యం చిన్న కంప్లీట్ ఉందని రిపేర్ చేసి మరల వాహనాన్ని అప్పగిస్తామని వినియోగదారులకు నచ్చజెప్పే ప్రయత్నం కొనసాగిస్తున్నారు మరల 10 రోజుల సమయంలో వాహనంలో అనేక సమస్యలు తలెత్తడంతో మరల వినియోగదారుడు షోరూమ్ కి తీసుకువెళ్లి మరలా కంప్లీట్ పై ఫిర్యాదు చేయగా కొత్త బండి కదా! షోరూం నుంచి వచ్చినది కదా! చిన్నాచితక ప్రాబ్లమ్స్ ఉంటుంది కదా! మేము రిపేర్ చేసి ఇస్తాము అని చెప్పటం షరా మామూలు అయిపోయిందని వినియోగదారులు బెబ్బేలు ఎత్తుతున్నారు చివరికి వాహనంపై విరక్తి కలిగి వినియోగదారుడు తిరిగి మరల షోరూమ్ యాజమాన్యానికి అప్పగించే పరిస్థితి ఏర్పడినప్పటికీ మీరు ఇచ్చిన నగదు తిరిగి ఇవ్వలేమని లేకుంటే రెండు దిశలుగా ఇవ్వటం జరుగుతుందని చెప్పటం క్షరామాములైపోయిందని వినియోగదారులు షోరూం యాజమాన్యాలపై తిరగబడే ఘటనలు నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్నాయి ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల పరిధిలోని టూ విల్లర్ షోరూమ్ లో అధికమే ఇటు వంటి షోరూమ్ ఇళ్లల్లో యాజమాన్యం కొత్త వాహనాలు విక్రయం జరుపబడును అని పెద్దపెద్ద అక్షరాలతో బోర్డులను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు ఇటువంటి సందర్భంలో మండలానికి చెందిన యువకులు కొత్త వాహనంపై మూసుకొని షోరూమ్లుకు వెళ్లి వాహనాన్ని యాజమాన్యం చెప్పిన రేట్లకు వడ్డీతో మరియు రిజిస్ట్రేషన్ చార్జీలు ఇన్సూరెన్స్ చార్జీలు తో సహా అమృతం రేట్లతో వాహనాలను వినియోగదారులకు అంటగడుతున్నారు ఇటువంటి సందర్భంలో వినియోగదారుడు వాహనాన్ని షోరూమ్ నుండి తీసుకువచ్చిన 10 రోజుల పేమట అనేక సమస్యలు లేవనెత్తుతున్నాయని అంతేకాకుండా చివరకు కొత్త వాహనాలలో పాత ఇంజన్లను సైతం అమర్చి విక్రయిస్తున్నారని వినియోగదారుల సైతం షోరూమ్ యాజమాన్యంపై మండిపడుతున్నారు.

**కొత్త బండిలో పాత ఇంజన్లు**

సత్తుపల్లి పట్టణం, అశ్వరావుపేట పట్టణం లోని షోరూం యాజమాన్యం కొందరు మెకానికులను ఏర్పాటు చేసుకొని షోరూం నందు టు వీలర్ వాహనాలను చిన్నాచితక రిపేర్లు చేయించి వినియోగదారులకు అందిస్తూ ఉంటారు ఇటువంటి సందర్భంలో కొత్త వాహనాలను కూడా కొన్ని కొన్ని ముఖ్య భాగాలను తొలగించి పాత వాహనాల నుండి సేకరించి కొత్త వాటికి అమర్చి వినియోగదారులకు అంటగడుతుంటారు ఇటువంటి వాహనాలలో ఇంజన్ ను సైతం మార్పులు చేస్తున్నారని షో రూమ్ నుండి టూ వీలర్ తీసుకువచ్చిన పెమట కేవలం పది రోజుల వ్యవధి లోనే పలుమార్లు షోరూమ్ కు తీసుకు వెళ్ళటం జరిగిందని మెకానికులు చిన్నచిన్న కంప్లీట్ లు వచ్చాయని రిపేర్ చేస్తామని వాహనాలను పరిశీలన చేసి భాగాలను తీసే సమయంలో ఇంజిన్ లో కూడా మార్పులు జరిగాయని గుర్తించడం జరిగిందని అశ్వరావుపేట పట్టణానికి చెందిన వాహన వినియోగదారుడు మీడియా ముఖంగా తెలపడం జరిగింది.



**అధిక వడ్డీలతో నడ్డి విరుస్తున్న యాజమాన్యం !**

టు వీలర్ షోరూం నందు వాహనాలు విక్రయ సమయాలలో వినియోగదారుల నుండి వడ్డీల రూపంలో అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని తేటతెల్లమవుతుంది. ఒక్కొక్క బండి మండలం బట్టి రేట్లు నిర్ణయించడం తదుపరి వాటిని ఫైనాన్స్ కంపెనీ ద్వారా వినియోగదారులకు కట్టబెట్టడం సర్వసాధారణమే ఇటువంటి సందర్భంలో వినియోగదారుల వద్ద నుండి టూ వీలర్ రిజిస్ట్రేషన్ చార్జీలు మరియు ఇన్సూరెన్స్ చార్జీల తో పాటు రకరకాల వస్తువులను అమర్చి అధిక మొత్తంలో ధరలను మండిస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు దీంతోపాటు ముఖ్యంగా ఫైనాన్స్ కంపెనీ తో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొని మొదటగా ప్రకటనల ప్రకారం జీరో వడ్డీ అంటూ నమ్మబలికి వినియోగదారుడు వద్ద నుండి ఒకటి రెండు (కిస్తీలు) నెలల వాయిదాలు పేరుతో అధిక మొత్తంలో వినియోగదారుల వద్ద నుండి వసూళ్లకు పాల్పడుతున్నారని దీంతోపాటు ఫైనాన్స్ కంపెనీ నుండి సభ్యుడు సంబంధించిన రవాణా చార్జీలు భోజనం చార్జీలు తోపాటు అనేక రకాల చార్జీలను వసూళ్లకు పాల్పడటం జరుగుతుందని దీంతో వినియోగదారుడుకు టూ వీలర్ కొనుగోలు చేసిన రేటు కంటే రెట్టింపు రేటు అవటం మొత్తంలో ధర పూర్తిగా చెల్లించకపోవడం దీంతో చివరికి షోరూమ్ లకే మరల వాహనాలు తరలించడం షరా మామూలవుతుందని వినియోగదారుల సైతం గగ్గోల పెడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారుల స్పందించి సత్తుపల్లి అశ్వరావుపేట పట్టణాలలో ఉన్న షోరూమ్ లపై అధికారులు దాడులు నిర్వహించాలని పాత వాహనాల ముఖ్య భాగాలను కొత్త వాహనాలకు అమర్చి వాహనాలను విడుదల చేయడంలో కీలక పాత్ర వహిస్తున్న యాజమాన్యంపై కేసులను మోపాలని అవసరమైతే షోరూమ్లను సైతం మూయించే ప్రయత్నం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రెండు మండలాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

## శని త్రయోదశి పర్వదినాన శనీశ్వరునికి తైలాభిషేకం-శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి



వెల్దుర్తి, మే 10, (తెలంగాణ పత్రిక):లోక కళ్యాణ్ అర్థం కోసం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భారతదేశానికి రక్షక కవచంగా ఉన్న సైనికులు ఆత్మస్థైర్యంగా ఉండాలని భగవంతుడు ఆశీర్వదించాలని శనీశ్వరునికి తైలాభిషేకంహో చేయడం జరిగిందని శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి అన్నారు. శనివారం మండల పరిధి బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ నిర్వాహకులు వైస్ చైర్మన్ జగ్గా అశోక్ గౌడ్ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ తో కలిసి శనీశ్వరునికి త్రయోదశి పరాదినాన్ని పురస్కరించుకొని తైలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు. శని త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి తైలాభిషేకం చేయడం వలన అంత మంచి జరుగుతుందని సూచించారు. అందరు భక్తి భావం పెంపొందించుకొని ఒకరిపై ఒకరు ప్రేమ అనురాగాలతో ప్రజలంతా మసులుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఓ ప్రముఖ వ్యాపారవేత్త రమేష్ చందర్ గుప్తా శ్రీరామ నూతన ఫంక్షన్ హాల్ లో స్వామివారికి పాదాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి ఆశీర్వాదాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ నిర్వాహకులు తలారి మల్లేష్ తోపాటు మరికొంతమంది ఉన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- జిల్లా డిఆర్డివో పిడి జయదేవ్ ఆర్య.**

దుబ్బాక ప్రతినిధి, మే10 (తెలంగాణ పత్రిక):అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దని దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డీఆర్డివో పిడి జయదేవ్ ఆర్య అన్నారు. శనివారం రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. రైతులకు మద్దతు ధరను చెల్లించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దళారులకు దాన్యం విక్రయించి రైతులు నష్టపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు, రైతులు సమన్వయంతో వ్యవహరించి కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులతో మాట్లాడి ఏమైనా అసౌకర్యాలు ఉంటే తెలియజేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. గోనెసంచులు లారీల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆస కిషన్, టెక్నికల్ అసిస్టెంట్ రవి, సిఏ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సహకారంతో అందిన వైద్యం

**- పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు**

నంగునూరు, మే 10(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామానికి చెందిన బద్దిపడగ బాల్ రెడ్డి 10 రోజుల కిందట అనారోగ్యానికి గురవడంతో కుటుంబ సభ్యులు నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం అందేవిదంగా చూడాలని కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎం.డి.ఇమ్రాన్ ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన దామోదర రాజనర్సింహ మెరుగైన వైద్యం అందించాలని నిమ్స్ ఆస్పత్రి వైద్యులను ఆదేశించారు. దీంతో మెరుగైన వైద్యం అందడంతో బాల్ రెడ్డి కోలుకున్నారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంటికి వచ్చారు. మంత్రి దామోదర్ రాజనరసింహ ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఇమ్రాన్ బాల్ రెడ్డిని పరామర్శించారు. సందర్భంగా బాల్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం కరుణాకర్ రెడ్డి, సాగర్ రెడ్డి, రమేశ్ రెడ్డి, బోడ రాములు, బదుగు సదానందం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న హరీశ్ రావు

నంగునూరు, మే10(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో దేవుని నర్మెట గా ప్రసిద్ధి చెందిన నర్మెట గ్రామం లో జరుగుతున్న శ్రీ లక్ష్మణ సమీప సీతా రామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మో త్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి నూతనంగా నిర్మించిన ద్వారాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ళబండి వెంకట రమణ చారి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హరీశ్ రావుకు ఆలయ పూజారులు స్వాగతం చెప్పి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం హరీశ్ రావుకు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హరీశ్ రావును సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడమే కాక, ఆలయం చుట్టూ ప్రహరీ గోడకు గ్రిల్స్ తో పాటు, ద్వారాలను స్వంత ఖర్చులతో నిర్మించిన ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ల బండి వెంకట రమణాచారి దంపతులను హరీశ్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో , బీఆర్ఎస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు సుశీల, మాజీ ఎంపీపీలు జాప శ్రీకాంత్ రెడ్డి, దువ్వల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు కూతురు రాజిరెడ్డి, పుప్పాల నారాయణ, శనిగరం బాబు, మాజీ సర్పంచులు నార్లపురం శ్రీనివాస్, నాయిని రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకుడు నార్లపురం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## "విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తల్లి కూతుళ్ల దుర్మరణం

కామారెడ్డి ,మే 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పెద్దగుల్ల తండాలో శనివారం ఉదయం ఇంట్లో ఉన్న కూలర్ కు విద్యుత్ షాక్ తగిలి తల్లి కూతుర్లను దుర్మరణం చెందిన సంఘటన గ్రామస్తులను కలిచివేసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తల్లి కాంషాబాయి, (30) కూతురు శివనీ (12) ఉదయం లేవగానే కూలర్ ను ఆఫ్ చేయడానికి వెళ్లినప్పుడు కరెంట్ షాక్ తగిలి మృతి చెందినట్లు వారు తెలిపారు. గత వారం రోజుల నుంచి గ్రామంలో ఎవరి ఇంట్లో చూసినా ఏ వస్తువును ముట్టుకున్న విద్యుత్ షాక్ తగులుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయం ఎన్నోసార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలిపినప్పటికీ వారు పట్టించుకోలేదని చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని కుటుంబీకులు రోధిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదాఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న జుక్కల్ పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం ప్రభుత్వ విప్

తుర్కపల్లి, మే 10( తెలంగాణ పత్రిక)గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ధర్మారం కర్షల గడ్డ తండా నుండి బిలియా నాయక్ తండా వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతవాసులు ఎన్నో రోజుల నుండి కలలు కంటున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వస్తున్నాయా అని మహిళలను అడిగారు. ఈ సందర్భంగా సన్నబియ్యం వస్తున్నాయి. చాలా బాగున్నాయని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ,మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, బొత్త రాములు, పనిగట్ల సుదర్శన్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ ,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు వల్ల రమేష్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు గడ్డమీది నిఖిల్, పాంగల బాలకృష్ణ, గురు శ్రీశైలం, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కోదాడ సబ్ డివిజన్ పోలీస్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమం

కోదాడ : మే 10 (తెలంగాణ పత్రిక )5వ తేది నుండి గత వారం రోజులుగా సూర్యాపేట జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కోదాడ సబ్ డివిజన్ పరిధిలో పట్టుబడిన 108 మంది మైనర్ పిల్లలను వారి తల్లిదండ్రులను పిలిపించి కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ నందు వాహన చట్టాలు, రోడ్డు భద్రత, ప్రభుత్వం అములోకి తెచ్చిన కొత్త నిభందనలు, జరిమానా, శిక్షలు, వాహన యజమానులపై, తల్లిదండ్రులపై చర్యలు మొదలగు అంశాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొని మైనర్ పిల్లలకు వారి తల్లిదండ్రులకు వాహన యజమానులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన చట్టాలు వాటి పరిణామాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా నియమాల పట్ల పటిష్టంగా పనిచేస్తుందని, ప్రతిరోజు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రమాదాల నివారణలో కోసం నూతనమైన కార్యాచరణ చేపట్టామని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా ఈనెల 5వ తేదీ రోజు నుండి వారం రోజులుగా కోదాడ సబ్ డివిజన్ పోలీస్ పరిధిలో నీ అన్ని పోలీస్ స్టేషన్లో లో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు వాహనాలు నడుపుతున్న మైనర్ పిల్లలను గుర్తించి వాహనాలు సీజ్ చేయడం, కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది, పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని వారికి వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా వారు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాదాల బారిన పడేస్తున్నారు అని తెలిపారు. పిల్లలను ఆదిలోనే మంచి లక్షణాలు అలవరుస్తూ పెంచాలి, ఎవరైనా చెడు ప్రవర్తన కలిగి ఉంటే వారికి కౌన్సిలింగ్లు నిర్వహించి లేదా చట్టపరిధిలో అవగాహన కల్పిస్తూ మంచి మార్గం వైపు నడిచేలా కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన నియమ నిభదనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేస్తూ ఒక్కసారి పట్టుబడితే అతనికి 25 సంవత్సరాల వయసు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదు అని గుర్తు చేశారు, అలాగే గరిష్టంగా 25 వేల రూపాయల జరిమానా విధించడం తల్లిదండ్రులపై వాహన యజమానులపై చర్యలు తీసుకుంటూ జైలుకు పంపడం లాంటివి ఈ కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తుందని హెచ్చరించారు. కోదాడ సబ్ డివిజన్ పోలీస్ పరిధిలో ఇలాంటి స్పెషల్ డ్రైవ్ లను కొనసాగిస్తామని వాహన చట్టాల నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# మిర్యాలగూడలో కలెక్టర్ విస్తృత పర్యటన

## ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు

### పారిశుద్ధ్య కార్మికులు బాధ్యతగా విధులు నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 10:మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన టియుఎఫ్ఐడిసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతిలో మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనులపై సమీక్షించారు.జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలో షాదీఖాన కు ఎంపికచేసిన స్థలాన్ని, తడకమళ్ళ జంక్షన్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు.అనంతరం సమీక్షిస్తూ షాదీఖాన పనులు మొదలుపెట్టాలని, అయితే ప్రస్తుతం ఉన్న స్థలం సరిపోనందున పక్కనే ఉన్న స్థలాన్ని సేకరించేందుకు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. తడకమళ్ళ జంక్షన్ లో నిర్మాణాల వల్ల ట్రాఫిక్ కు అంతరాయం తో పాటు,ట్రాఫిక్ జామ్ అవుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వాటిని సరి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే పట్టణంలో బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ప్రతిపాదిస్తే రోడ్లు భవనాల శాఖ ద్వారా సరి చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగో వార్డ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ 6 ఎకరాలలో ఉన్నందున అది సరిపోనందున పట్టణానికి దూరంగా స్థలాన్ని గుర్తించాలని ఆమె అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో నలుగురు శానిటేషన్ కార్మికులను ఇండోర్ పంపేందుకు సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో టెండర్ల జారీ, కోర్టు కేసుల పరిష్కారం,తదితర అంశాలపై సమీక్షించారు.మున్సిపల్ కార్మికులు తాగునీరు, పారిశుద్ధ్యం తో పాటు అన్ని రకాల విధులు నిర్వర్తించాలని,అన్ని పనుల నిర్వహణపై శ్రద్ధ తీసుకోవాలన్నారు.జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచే విషయంపై లేఖ రాయాలని అన్నారు. పట్టణంలో బ్లాక్ స్పాట్లను రోడ్డు భద్రత కింద సరిచేసేందుకు ప్రతి పాదనాలను పంపించాలన్నారు. కోర్టు కేసులను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రెఫర్ చేయాలని చెప్పారు.ఆర్ అండ్ బి ఫ్లైఓవర్ సమస్యలు ఆర్ అండ్ బి ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ ,స్థానిక తహసిల్దార్ లచ్చిరామ్,తదితరులు హాజరయ్యారు.

# ఉగ్రవాదంపై భారత్ ఉగ్రరూపం

## కీలకమైన ఉగ్రవాదులను హతమార్చిన భారత సైన్యం

## వీరత్వానికి సెల్యూట్-వేముల మహేందర్ గౌడ్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,10(తెలంగాణ పత్రిక):భారత సైన్యాన్ని ఎదిరించే దమ్ము లేక సామాన్య ప్రజలపై పాక్ సైన్యం చేస్తున్న బాంబు దాడులు వారి నీచమైన బుద్ధికి నిదర్శనమని, జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోతే..భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో..ఈనెల 7న పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి..ఉగ్రవాద శిబిరాలను నిర్వీర్యం చేసినప్పటి నుండి..పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూ..ఎల్ఓసి వెంట కాల్పులు జరుపుతూ..భారత్ పైన డ్రోన్లతో, బాంబులతో అమాయక ప్రజలపై దాడులు చేస్తుంటే..పాక్ సైన్యాన్ని నిల్వరించి వీర మరణం పొందిన జవాన్లకు కన్నీటితో ఘన నివాళు లర్పిస్తూ..వారి త్యాగానికి పాదాభివందనం చేస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశం కోసం, ధర్మం కోసం శక్తి వంచన లేకుండా పోరాడుతూ..ఉగ్రవాదులకు, తీవ్రవాదులకు కాపు కాస్తున్న పాక్ సైన్యాన్ని చీల్చి చెండాడుతూ దూసుకు పోతున్న మన భారత సైన్యానికి మనమంతా అండగా నిలబడదామన్నారు. రోజు రోజుకు భయంతో భారత సైన్యం దాటికి ఉక్కిరి బిక్కిరి అవుతూ..ఊపిరి ఆడని దయనీయస్థితిలో పాకిస్తాన్ ఉందని, అయినప్పటికీ పశ్చాత్తాపం, తప్పు చేశామనే బాధ ఏమాత్రం వారిలో లేదన్నారు. ప్రపంచ పటంలో పాకిస్తాన్ లేకున్నా మంచిదే కానీ..ఉగ్రవాదం, తీవ్రవాదం లేకుండా వాళ్లు బ్రతకలేరని, మత ఉన్మాదంతో ప్రపంచ అశాంతికి కారణమవుతున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు బహిష్కరించాలన్నారు. 140 కోట్ల మంది భారతీయులు ఒక్కసారి గట్టిగా జై భారత్ అంటే ఆ శబ్దానికే పాకిస్తాన్ నామరూపాలు లేకుండా పోతుందన్నారు. పాకిస్తాన్ కు అహం, బలుపు చైనా,టర్కీ దేశాలని..రేపు పాకిస్తాన్ ఉగ్రవాదులు మీపై కూడా దాడి చేస్తే మీకు అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని భారతదేశానికి క్షమాపణలు చెప్పి ఇకముందు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వంకర బుద్ధి మానుకొని ప్రశాంతంగా జీవించాలని, లేకపోతే ప్రపంచ పటంలో మీ దేశాలు కూడా ఉండవని..ఇది హిందూస్తాన్ హెచ్చరికగా చెప్తున్నామన్నారు.



# ప్రజా పాలనలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం

## పంచాయితీ, గ్రామీణాభివృద్ధి మంత్రి సీతక్క



మే 10 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం తెలంగాణలో కొలువు దీరిన ప్రజా ప్రభుత్వంలో పంచాయితీ కార్యదర్శుల పాత్ర కీలకమని పంచాయితీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం జరిగిన పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళన%శీ% హైదరాబాద్ లో పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరుగగా రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు జరుగాలన్నా పంచాయతీ కార్యదర్శుల బాధ్యతేనని చెప్పారు. పల్లెల్లో పచ్చధనం, పరిశుభ్రతను కాపాడడమే కాకుండా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని సీతక్క వ్యాఖ్యనించారు. కార్యదర్శుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలు అభివృద్ధి పదంలో నడుస్తున్నాయన్నాయంటే కార్యదర్శుల వల్లేనని స్పష్టం చేశారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పల్లెలన్నీ స్వచ్ఛంగా ఉంచుతూ దేశవ్యాప్తంగా ఎన్నో అవార్డులను తీసుకొన్నున్నారని ఇది పంచాయతీ కార్యదర్శుల వల్లనే సాధ్యమైందన్నారు.కార్యదర్శుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఓ పి ఎస్ నుండి జే పి ఎస్ గా మార్చి కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు. గ్రేడ్-4 కార్యదర్శుల 4ఏళ్ల ప్రోహిబిషన్ కాలాన్ని సర్వీస్ లోకి తీసుకోవాలని సూచించారు. మెడికల్, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జగిత్యాల జిల్లా పంచాయితీ కార్యదర్శులు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం, జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలతో

# తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ డ్యామేజ్

## అందాల ఆరబోత తెలంగాణ శ్రమైక జీవన సౌందర్యానికి గొడ్డలిపెట్టు

### అతివల అంగాంగ ప్రదర్శన ఏ ధర్మానికి సంకేతం?ప్రజా సమస్యలు పట్టించుకోరా?అక్కరకు రాని అందాల పోటీలకు కోట్లు తగలేస్తారా?ఇది అందాల పోటీ కాదు ప్రజా ధనం లూటీ-వెంటనే అందాల పోటీల నిర్వహణ విరమించుకోవాలి:మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్)(తెలంగాణ పత్రిక)మే:-10 ప్రపంచ అందాల పోటీలతోతెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ డ్యామేజ్ అవుతోందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మహోన్నతమైన భారతీయ సంస్కృతికి మచ్చతెచ్చే విధంగా ఉన్న ప్రపంచ అందాల పోటీల నిర్వాహణను వెంటనే విరమించు కోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మన దేశం ఉన్న క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా రూ. 200 కోట్లకు పైగా ప్రజాధనాన్ని తగలేస్తూ విష సంస్కృతికి తెరదీసి తెలంగాణ రాష్ట్ర శ్రమైక జీవన సౌందర్యాన్ని అప్రదిష్టపాలు చేయడం సిగ్గు చేటు అని ఆయన మండిపడ్డారు. యుద్ధ మేఘాలు కమ్ముకొని దేశమంతా ప్రమాదఘంటికలు సూచించే సైరన్ మోతలు, విద్యా సంస్థలు, విమానాశ్రయాల మూసివేతలు, విద్యుత్ సరఫరా నిలిపివేతలతో అల్లాడుతుంటే హైదరాబాద్ లో అందాల ఆరబోత లేమిటని జీవన్ రెడ్డి నిలదీశారు. రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న హత్యలు, లైంగికదాడులు నిరోధించకుండా విద్యా వైద్యం, ఉద్యోగం, ఉపాధి, అవుట్సోర్సింగ్, కార్మికులకు వేతనాలు, ఇండ్ల నిర్మాణం, పింఛన్లు వంటి వాటి మీద దృష్టి పెట్టకుండా మిస్ వరల్డ్ అందాల పోటీల మీద సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడం దారుణమని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ అందాల పోటీలు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణ మని ప్రభుత్వం చెప్పడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అందాల పోటీలతో హైదరాబాదు చరిత్ర సంస్కృతి, తెలంగాణ చారిత్రక కళా సంస్కృతుల గురించి ప్రపంచానికి చాటి చెప్పుతామని ప్రభుత్వ పెద్దలు ఊదర కొడుతున్నారని, ఈ పోటీలతో తెలంగాణలో పర్యాటక రంగం, చేనేత పరిశ్రమ- ఇలా అన్ని రంగాలలో పెట్టుబడులు వచ్చి రాష్ట్రం అభివృద్ధి చెంది, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఈ పోటీలపై పెడుతున్న కోట్లాది రూపాయల ఖర్చు ఆయా రంగాల అభివృద్ధి పై పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఆదాయంతోపాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. అతివల అంగాంగ ప్రదర్శనను ఏ ధర్మం అంటారని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ అందాల ప్రదర్శన భారతదేశ సంస్కృతికి నిదర్శనమా?, తెలంగాణ వైభవాన్ని ప్రతిబింబిస్తుందా?అని ఆయన మండిపడ్డారు. రైతుల ఆత్మ హత్యలు, స్త్రీల అత్యాచారాలు , నిరుద్యోగం లాంటి సమస్యలు రేవంత్ రెడ్డి సర్కారు దృష్టికి రావడం లేదా?. ఉద్యోగులకు, పెన్షనర్ లకు సక్రమంగా చెల్లింపులు జరిపే పరిస్థితి లేని విధంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని, ఎక్కడా అప్పులు పుట్టడం లేదని, బ్యాంకర్లు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని, కనపడగానే చెప్పులెత్తుకెళ్లే దొంగలను చూసినట్టు చూస్తున్నారని స్వయంగా పేద ఏడ్పులు ఏడ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పోటీల కొరకు వందల కోట్ల ప్రజాధనాన్ని మంచినీటి ప్రాయంలా ఖర్చు చేయడం దారుణమని ఆయన దుయ్యబట్టారు. ధనం లూటీ అని ఆయన నిప్పులు చెరిగారు. తెలంగాణ మహిళల ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీక. అందాల పోటీల పేరుతో అంగాంగ ప్రదర్శన మహిళా సాధికారతకు సంకేతకాదు. మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రపంచ సుందరి పోటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. మహిళలను వినియోగ వస్తువుగా మారుస్తున్న విషసంస్కృతిని వ్యతిరేకించాలి. ఈ పోటీలు నిర్వహించ దం వెనక ఉన్న కుట్రను అర్థం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న దోపిడీ చర్యలను అడ్డుకోవాలి. బహుళజాతి వ్యాపార సంస్థల స్వప్రయోజనాలను తిప్పికొట్టాలి అని జీవన్ రెడ్డి పిలుపు నిచ్చారు.

# అర్జీ.1 ఏరియాలో " మెగా జాబ్ మేళా" -

## ఆర్జీ. 1 జిఎం శ్రీ డి. లలిత్ కుమార్-80 నుండి 100 ప్రైవేట్ కంపెనీలు పాల్గొననున్నాయి - సింగరేణి సి &ఎండి ఎన్.బలరాం ఐ ఆర్ ఎస్.




గోదావరిఖని:మే10( తెలంగాణ పత్రిక ప్రతినిధి ):గోదావరిఖని మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు తెలంగాణా రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం - సింగరేణి సి%డ%ఎం.డి ఎన్. బలరాం ఐ ఆర్ ఎస్. సూచనల మేరకు రామగుండం ఏరియా1లో తేది.18.05.2025, ఆదివారం రోజున "మెగా జాబ్ మేళా" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించుటకు ఈరోజు ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షతన సమావేశ హాలు నందు ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా జియం గారు తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తలపెట్టిన ''మెగా జాబ్ మేళా'' కార్యక్రమానికి తేది.18.05.2025, ఆదివారం రోజున నిర్వహించుటకు సంబందించిన పనుల గురించి, చేపట్టవలసిన ప్రణాళికల గురించి అధికారులతో సమీక్షా నిర్వహిచడం జరిగింది. ఇట్టి "జాబ్ మేళా" కు సంబందించి హైదరాబాదుకు చెందిన 80 నుండి 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ కంపెనీలలో వివిధ రకాల ఉద్యోగ అవకాశాలకు సంబందించి కంపెనీల యొక్క ప్రతినిధులు పాల్గొనటం జరుగుతుందని తెలిపారు. ఈ కంపెనీలలో పని చేయుటకు ఆసక్తి అర్హత కలిగిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసి వారికి ఉద్యోగ ఆవకాశాలు కల్పించుటకు త్వరలో ఇంటర్వ్యు ఆధారంగా ఎంపిక చేసి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతందని తెలిపారు. ఇట్టి "మెగా జాబ్ మేళా" నిర్వహణకు సంబందించిన అన్ని రకాల వసతులు, ఏర్పాట్లను పకడ్బందింగా నిర్వహించాలని ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా సజావుగా జరుగు విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జియం శ్రీ లలిత్ కుమార్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారి చేసారు. కావున ఆసక్తి గల నిరుద్యోగ యువతి యువకులు పదవ తరగతి లోపు లేదా పదవ తరగతి నుండి పిజి, సాంకేతిక విద్య మరియు ఇతర పై చదువులు చదివిన వారు 2 పాస్ పోర్ట్ సైజ్ పొటోలు, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాఫిలతో అర్జీ .1 జివిటిసి నందు తేది.16.05.2025 లోపు ధరఖాస్తులను స్వయంగా అందజేయగలరని జియం తెలియజేసారు. ఇతర వివరాలకు సెల్ నెం. 9491144252 నెంబరుకు సంప్రదించగలరు ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులుు ఆంజనేయులు, శివ నారాయణ, కర్ణ, వర ప్రసాద్, డాక్టర్ అంబిక, రవీందర్ రెడ్డి, లక్ష్మి రాజం, ధనలక్ష్మి బాయి, శ్రావణ్ కుమార్, అశోక్ రావు, రాజేశ్వర్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు

# ఇస్తున్నారా తల్లిదండ్రులు జర జాగ్రత్త

### - ఇద్దరు వేర్వేరు మైనర్ కొడుకులకు వాహనాలు ఇచ్చిన తండ్రులపై కేసులు నమోదు- మొదటిసారి కౌన్సిలింగ్ చేసి విడిచిపెట్టిన తర్వాత మళ్లీ నిర్లక్ష్యంగా నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తాం- ఆదిలాబాద్ టూ టౌన్ లో ఒక కేసు, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు- మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులను నమోదు చేస్తాం- మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారు లేదా ప్రమాదాలను గురి చేస్తున్నారు- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.




తెలంగాణ పత్రికఆదిలాబాద్ జిల్లా, మే 10 :-గతవారం జిల్లా వ్యాప్తంగా 295 మైనర్ లు నడిపిన వాహనాలను వారం రోజులపాటు తాత్కాలికంగా జప్తు చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందజేసిన తర్వాత నిన్న రాత్రి ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు మరియు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఇద్దరు మైనర్లకు వాహనాలు ఇచ్చిన తండ్రులపై వేరువేరుగా రెండు కేసులు నమోదు చేయబడ్డాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాలలో ఆదిలాబాద్ టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు 17 సంవత్సరాల మైనర్ యువకునికి తండ్రి వేణుగోపాల్ పై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో 125 బిఎన్ఎస్ సెక్షన్ ప్రకారం క్రైమ్ నెంబర్ 224/25 తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు నర్సయ్య, తన కొడుకు 12 సంవత్సరాల వ్యక్తికి వాహనాన్ని ఇచ్చి నందున పొచ్చర గ్రామం వద్ద వాహనాన్ని సీజ్ చేసి ఇచ్చిన తండ్రి నరసయ్య పై 125 బి ఎన్ ఎస్ సెక్షన్ ప్రకారం క్రైమ్ నెంబర్ 138/25తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిర్లక్ష్యం వహించిన, నిబంధన అతిక్రమించి మైనర్లకు వాహనాలను ఇచ్చి న తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అదేవిధంగా ప్రమాదాలకు గురి చేస్తున్నారని విషయాన్ని గమనించి తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా ఉండాలని సూచించారు. మైనర్లు అర్హత వచ్చేంతవరకు ఆగి వాహన లైసెన్స్ ను పొందిన తర్వాత వాహనాలు నడపాలని లేనియెడల తల్లిదండ్రులపై అనవసరంగా కేసులు నమోదు అవుతున్నాయి అనే విషయాన్ని గ్రహించాలని సూచించారు.

# డాక్టర్ శ్వేతకు 'ఉత్తమ వైద్యురాలిగా' రాజ్ న్యూస్ అవార్డు

## మంత్రుల చేతులమీదుగా అవార్డు ప్రదానం

### లీమ్స్ హాస్పిటల్‌కు గర్వకారణం: డాక్టర్ రామ్ రాజ్




హైదరాబాద్, మే 10 (తెలంగాణ పత్రిక): వైద్యరంగంలో అంకితభావంతో సేవలందిస్తున్న శంషాబాద్‌కి చెందిన లీమ్స్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ శ్వేతకు రాజ్ న్యూస్ 'ఉత్తమ వైద్యురాలు' అవార్డు లభించింది. ఈ సందర్భంగా రాజ్ న్యూస్ సంస్థ ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు డాక్టర్ శ్రీధర్ బాబు, సీతక్క చేతులమీదుగా డాక్టర్ శ్వేతకు అవార్డు ప్రదానం జరిగింది."సేవకు గుర్తింపుగా గౌరవం" %-% మంత్రి శ్రీధర్ బాబు"వైద్యులు రోజూ ప్రజల ప్రాణాలను కాపాడే ధైర్యవంతులుగా నిలుస్తున్నారు. వారు అందించే సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులు ఇవ్వడం అభినందనీయం. డాక్టర్ శ్వేతలాంటి యువ వైద్యులు మరిన్ని ఉన్నత స్థాయిలో సేవలందించాలని కోరుకుంటున్నాం," అని శ్రీధర్ బాబు అన్నారు."మహిళలకు ఆదర్శంగా డాక్టర్ శ్వేత" %-% మంత్రి సీతక్క"మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ముఖ్యంగా వైద్యరంగంలో డాక్టర్ శ్వేత లాంటి వారు యువతకు ప్రేరణగా నిలుస్తున్నారు. ఆమె సేవలు అభినందనీయం," అని సీతక్క పేర్కొన్నారు."మా బృందానికి ఇది ప్రోత్సాహకరం" %-% డాక్టర్ రామ్ రాజ్డాక్టర్ శ్వేత అవార్డు విజేతగా నిలవడం లీమ్స్ హాస్పిటల్ కు గర్వకారణమని, ఇది వారి వైద్య బృందం అంకిత భావానికి గుర్తింపుగా భావిస్తున్నామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ తెలిపారు. "రోగులకు మానవతా ధోరణితో వైద్యం అందించడమే మా లక్ష్యం," అని చెప్పారు.రాజ్ న్యూస్ ప్రతీ ఏడాది వైద్యరంగంలో విశిష్ట సేవలందిస్తున్న వైద్యులను గుర్తించి పురస్కరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈసారి అవార్డు గ్రహీతలలో డాక్టర్ శ్వేత ప్రత్యేక గుర్తింపు పొందారు.

## నర్సంపేట ఏసీపీగా నూతన బాధ్యతలు చేపట్టిన పి.రవీందర్ రెడ్డి..



నర్సంపేట మే 10 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా నర్సంపేటలో శనివారం రోజు నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన పి.రవీందర్ రెడ్డి వరంగల్ జిల్లా నర్సంపేట ఏసీపీగా భాధ్యతలు నిర్వర్తిస్తున్న కిరణ్ కుమార్ హైదారాబాద్ డి.జి.పి కార్యాలయానికి బదిలీ పై వెళ్లారు .ఖమ్మం జిల్లా కేంద్రంలో విధులు నిర్వర్తించిన ఏసిపి పి.రవీందర్ రెడ్డి నియమితులను చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది

## నాంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన రాజన్న ఆలయ ఈఓ కె.వినోద్



వేములవాడ, మే,10, తెలంగాణ పత్రిక.తేది:11.05.2025, ఆదివారం రోజున ఉదయం గం. 10:30 లకు రాజన్న ఆలయ దత్తత ఆలయమైన నాంపల్లి గుట్ట శ్రీ భూనీలా సమేత లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించుటకు గాను ఆలయ ఉద్యోగులతో కలసి నాంపల్లిగుట్ట చేరుకొని ఏర్పాట్లు పరిశీలించారు ఈ సందర్భంగా కల్యాణోత్సవం కు వచ్చు భక్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని సూచించారు.నాంపల్లి గుట్ట యందు అత్యంత వైభవంగా స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించబడునని తెలుపుతూ ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజేష్, డి ఇ మహిపాల్ రెడ్డి, ఏ ఈ రాంకిషన్ రావు పాల్గొన్నారు.

## తీవ్ర మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య.!



దుబ్బాక ప్రతినిధి, మే10(తెలంగాణ పత్రిక):ఆర్థిక ఇబ్బందులు భరించలేక మద్యానికి అలవాటు పడి తీవ్ర మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉ న్నాయి... చిట్టాపూర్ గ్రామానికి చెందిన గంగాల పరశురాముడు (40)వ్యవసాయం చేస్తుండేవాడు. మృతుడు తనకు ఉన్న ఎకరంనర భూమిలో వ్యవసాయం చేస్తూ వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషించేవాడు. ఆ డబ్బులు కుటుంబ పోషణకు సరిపోవడంలేదని ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి అలవాటు పడి అప్పులు చేశాడు. శుక్రవారం భార్య భర్తలకు డబ్బుల విషయంతో గొడవ జరగడంతో బయటకు వెళ్తున్నా అని చెప్పి ఏడు గంటలకు పరుశురాముడు ఇంట్లోనుంచి వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో భార్య రేణుక ఫోన్ లిఫ్ట్ చెయ్యకపోవటంతో శనివారం ఉదయం 9 గంటల సమయంలో పొలం పక్కన వ్యక్తి అయిన కుశ పరుశురాములు అనేవ్యక్తి మృతుని భార్య రేణుకకు పొలం వద్ద తన భర్త మామిడి చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడని చెప్పడంతో కుటుంబ సభ్యులు వెళ్ళగా చనిపోయిఉన్నాడు. పరశురాములు ఆర్థిక ఇబ్బందులు భరించలేక మద్యానికి అలవాటు పడి జీవితంపై విరక్తి చెంది ఎవరు లేని సమయంలో తనకు తానుగా ఉరి చనిపోయాడని ఇట్టి విషయంలో ఎవరిపై ఎలాంటి అనుమానాలు లేవని తగు చర్యలకు మృతుడి భార్య రేణుక పిర్యాదు చేశారు. మృతునికి ముగ్గురు కూతుర్లు మనీషా, మేఘన, రమ్య ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గజసింగారంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 10:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగారం గ్రామంలో అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 11000/- విలువగల చెక్కు పంపిణీ చేశారు నాయకులు మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలు, అత్యవసర చికిత్సలు, ఆపదల్లో ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి సకాలంలో సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి దయాపూతో అనేక మంది బాధితులకు మెరైన చికిత్సల కోసం అవసరమైన నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందిచెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సాయం తమకు అండగా నిలిచిందని నాయకులకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వంతం సురేష్ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు ముచ్చ దాసు బాండ్ల అంజయ్య ఉమ్మారెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయము నకు విచ్చేసిన ఖమ్మంనియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి

కొత్తగూడెం టౌన్ మే 10( తెలంగాణ పత్రిక)సింగరేణి ప్రధాన కార్యాలయము నకు 10.05.2025, శనివారము నాడు గౌరవ ఖమ్మం నియోజకవర్గ ఎంపి శ్రీ రామసహాయం రఘురామి రెడ్డి విచ్చేసారు. డైరక్టర్(ఈ%డ%ఎం) శ్రీ డి.సత్యనారాయణ రావు మరియు డైరక్టర్(పా) %డ% పి%డ%పి శ్రీ కే.వెంకటేశ్వర్లు గార్లు పుష్పగుచ్చం తో వారికి స్వాగతం పలికారు. ఈ సంధర్భముగా గౌరవ ఖమ్మం నియోజకవర్గ ఎంపి శ్రీ రామసహాయం రఘురామి రెడ్డి డైరక్టర్(పా) %డ% పి%డ%పి శ్రీ కే.వెంకటేశ్వర్లు తో నూతన బొగ్గు గనుల ప్రారంభం, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు సరిపడా డాక్టర్ల నియామకం, ఉద్యోగులకు కావలసిన ఇతర సౌకర్యాల కల్పనపై మరియు సింగరేణి సిఎస్ఆర్ నిధుల ద్వారా సమీప గ్రామాలలో చేసే రోడ్లు, లైటింగ్ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అదే విధముగా యజమాన్యం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి డైరక్టర్(పా) %డ% పి%డ%పి శ్రీ కే.వెంకటేశ్వర్లు గౌరవ ఖమ్మం నియోజకవర్గ ఎంపి శ్రీ రామసహాయం రఘురామి రెడ్డి కి వివరించారు. ఈ కార్యక్రమం లో గౌరవ ఖమ్మం నియోజకవర్గ ఎంపి శ్రీ రామసహాయం రఘురామి రెడ్డి తో పాటు డైరక్టర్ శ్రీ డి.సత్యనారాయణ రావు మరియు



డైరక్టర్(పా) కే.వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియుసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్ , జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం శ్రీమతి కవిత నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్, జిఎం(సెక్యూరిటీ) సి హెచ్.లక్ష్మీనారాయణ, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ లు పీతాంబర రావు, ఎండి.రజాక్ మరియు ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కీలకమైన ఉగ్రవాదులను హతమార్చిన భారత సైన్యం వీరత్వానికి సెల్యూట్

బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడు సంఘం గ్రామం . తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 10:మీడియాతో మాట్లాడుతూ భారత సైన్యాన్ని ఎదిరించే దమ్ము లేక సామాన్య ప్రజలపై పాక్ సైన్యం చేస్తున్న దాంబు దాడులు వారి నీచమైన బుద్ధికి నిదర్శనమని, జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది అమాయక టూరిస్టుల ప్రాణాలు కోల్పోతే..భారత ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పేరుతో..ఈనెల 7న పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి..ఉగ్రవాద శిబిరాలను నిర్వీర్యం చేసినప్పటి నుండి..పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూ..ఎల్ఓసీ వెంట కాల్పులు జరుపుతూ..భారత్ పైన డ్రోన్లతో, బాంబులతో అమాయక ప్రజలపై దాడులు చేస్తుంటే..పాక్ సైన్యాన్ని నిల్వరించి వీర మరణం పొందిన జవాన్లకు కన్నీటితో ఘన నివాళులర్పిస్తూ..వారి త్యాగానికి పాదాభివందనం చేస్తున్నామని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ , ఆయన స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశం కోసం, ధర్మం కోసం శక్తి వంచన లేకుండా పోరాడుతూ..ఉగ్రవాదులకు, తీవ్రవాదులకు కాపు కాస్తున్న పాక్ సైన్యాన్ని చీల్చి చెండాడుతూ దూసుకుపోతున్న మన భారత సైన్యానికి మనమంతా అండగా నిలబడదామన్నారు. రోజు రోజుకు భయంతో భారత సైన్యం దాడికి ఉక్కిరి బిక్కిరి అవుతూ..ఊపిరి ఆడని దయనీయస్థితిలో పాకిస్తాన్ ఉందని, అయినప్పటికీ పశ్చాత్తాపం, తప్పు చేశామనే బాధ ఏమాత్రం వారిలో లేదన్నారు. ప్రపంచ పటంలో పాకిస్తాన్ లేకున్నా మంచిదే కానీ..ఉగ్రవాదం, తీవ్రవాదం లేకుండా వాళ్ళు బ్రతకలేరని, మత ఉన్మాదంతో ప్రపంచ అశాంతికి కారణమవుతున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు బహిష్కరించాలన్నారు. 140 కోట్ల మంది భారతీయులు ఒక్కసారి గట్టిగా జై భారత్ అంటే ఆ శబ్దానికే పాకిస్తాన్ నామరూపాలు లేకుండా పోతుందన్నారు. పాకిస్తాన్ కు అహం, బలుపు చైనా,టర్కీ దేశాలని..రేపు పాకిస్తాన్ ఉగ్రవాదులు మీపై కూడా దాడి చేస్తే మీకు అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని భారతదేశానికి క్షమాపణలు చెప్పి ఇకముందు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వంకర బుద్ధి మానుకొని ప్రశాంతంగా జీవించాలని, లేకపోతే ప్రపంచ పటంలో మీ దేశాలు కూడా ఉండవని..ఇది హిందూస్తాన్ హెచ్చరికగా చెప్తున్నామన్నారు.



## భూభారతిలో సర్వేయర్లు సువర్ణ అవకాశం- అర్హులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితెలంగాణ పత్రిక,నల్లగొండ మే 10:భూ భారతి చట్టం- 2025 అమలులో భాగంగా అర్హులైన సర్వేయర్ల కు శిక్షణ ఇచ్చేందుకుగాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సర్వేయర్ల శిక్షణ కోసం ఈ నెల 17 లోగా సమీపంలోని మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.ఎంపికైన సర్వేయర్లకు ఈనెల 26 నుండి జూలై 26 వరకు (50 పని దినాలు) శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.రెవెన్యూ పరిపాలన కు తోడుగా, సర్వే ,ల్యాండ్ రికార్డ్స్ శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5,000 మంది సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయిలో శిక్షణ ఇచ్చి సర్వేయర్లను నియమించనున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి (భూమి హక్కుల రికార్డు చట్టం- 2025) ద్వారా భూమి సంబంధిత సేవలను ప్రజలకు కల్పించి వారి భూ సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతో లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.అందువల్ల జిల్లాలోని సర్వేయర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,ఈనెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.



## కన్న తండ్రినే కడతేర్చిన కసాయి కొడుకు...

### రాజూరా గ్రామంలో విషాద ఛాయలు- రోకలి దుడ్డుతో తలపై బాది హత్య- ఘటనా స్థలాన్ని పరిశీలించిన భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐ మల్లేష్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 10 (తెలంగాణ పత్రిక): కన్న కొడుకు చేతిలోనే తండ్రి హత్యకు గురైన ఘటన శనివారం మండలంలోని రాజూర గ్రామంలో సంచలనం సృష్టించింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజూరా గ్రామానికి చెందిన గన్నారం భూమన్న(80), అతని పెద్ద కుమారుడు గన్నారం భూమన్న(57)తో కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నారు. అయితే గత సంవత్సరం క్రితం కొడుకు, కోడలు మధ్య గొడవ జరిగి కోడలు తన తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. ఇంట్లో తండ్రి, కొడుకు ఇద్దరు మాత్రమే ఉంటున్నారు. తన బాగోగులు సరిగా చూసుకుంటలేదనే విషయమై కొడుకు భూమన్న తండ్రితో తరచూ గొడవపడేవాడు. అదే విషయమై శనివారం ఉదయం కూడా తండ్రి కొడుకుల మధ్య గొడవ జరగడంతో విచక్షణ కోల్పోయిన కొడుకు రోకలి దొడ్డుతో తన తండ్రి తలపై బలంగా బాది హత్య చేశాడు. తండ్రిని హత్య చేసిన అనంతరం భూమన్న ఈ విషయాన్ని అతని చెల్లెలు సుజాతకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సిఐ మల్లేష్, లోకేశ్వరం ఎస్సై అశోక్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుని కుమార్తె సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



## వడ్ల కొనుగోలు చెయ్యాలని బిబిపేటలో రైతుల ధర్నా

కామారెడ్డి, మే 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం తుజాల్ పూర్ గ్రామంలో వడ్లు కొనుగోలు చేయాలని రైతులు ధర్నా నిర్వహించారు గత పది రోజుల నుండి ఈదురు గాలులతో వడ్లు తడి ఆరబెట్టుకోవడం కోసం ఇబ్బందులు పడి ఇప్పుడు తడి ఆరిన వడ్లను కొనుగోలు చేయమంటే రైస్ మిల్స్ చైర్మన్ పప్పుల రాజు కొనుగోలు పై ఆంక్షలు విధిస్తూ లారీలను రానివ్వకుండా ఏ ఏ రైస్ మిల్లులకు వడ్ల లారీలను కేటాయించారు వివరాలు ఇవ్వకుండా ఆశల పేరుతో తరుగు పాపు చెబుతూ సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తున్న వడ్లను సక్రమంగా రవాణా చేయక ఇబ్బందులకు గురి చేస్తుందని రైతులు ఆవేదన చెంది రైస్ మిల్ చైర్మన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా రాస్తారోకో చేశారు పోలీసులు వచ్చి సముదాయి సుమారు మూడు గంటలకు పైగా రైతులు ధర్నాలో కూర్చొని ఆవేదన వ్యక్తం చెందారు గత పది రోజుల క్రితం వడ్ల కల్లాల వద్ద ఐదుగురు పై పిడుగు పడి గాయ లైన రైతులపై దయ లేకుండా సొంత ఊరిలో రైతులకు న్యాయం చేయలేని రైస్ మిల్ అసోసియేషన్ చైర్మన్ జిల్లా రైతాంగానికి ఏం న్యాయం చేస్తాడని రైతులు తప్పుపట్టారు ఇతని నిర్లక్ష్యం వల్లనే వడ్ల కొనుగోలు గత మాదిరిగా రవాణా కాకుండా ఈ సంవత్సరం కాంక్షలు పేరుతో ఇబ్బందులు చేస్తున్నాడని అతని తీరును ఎండగాడుతో నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో రైతులు మానేయ రాములు శ్రీనివాస్ రెడ్డి మల్లేశం హనుమ గౌడ్ యాదయ్య అంజనేయులు రాజు పెంటయ్య గుట్ట య్యా. రమేష్, కిరణ్ కుమార్ శ్రీధర్ బాలమల్లు వెంకట్ పాల్గొన్నారు



## ఆపరేషన్ సింధూర్లో తెలుగు వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళులు



గరిడేపల్లి: మే10(తెలంగాణ పత్రిక) జమ్మూకాశ్మీర్ కాలుపులో మురళి నాయక్ కు గరిడేపల్లి మండల భారతీయ జనతా పార్టీ యూత్ అధ్యక్షుడు నర్సింగ్ వినయ్ వారికే ఘన నివాళులు అర్పించారు వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ పరిధిలోని కల్లితండాకు చెందిన మురళీనాయక్ జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు.తన ప్రాణాలు అడ్డు పెట్టి బలంగా బోర్డర్ సరిహద్దులో చొరబాటుదారుల కాల్పుల్లో మురళీనాయక్ ప్రాణాలు విడిచారు.2022లో ఆర్మీ లో చేరాడు నాసిక్ లో శిక్షణ పొంది జమ్మూకశ్మీర్ విధులు నిర్వహించి తిరిగి పంజాబ్ కు ట్రాన్సర్ అయ్యాడు పంజాబ్ లో పనిచేస్తుండగా భరత్ పాక్ ఉద్రిక్త నేపథ్యంలో పాక్ కాల్పుల్లో జవాన్ విరమరణం పొందారు.

## ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను హరించాలని చూస్తే ఊరుకునేది లేదు



ఇల్లంతకుంట మే 10 తెలంగాణ పత్రిక :సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంట్లో పోలీసులు ఎలాంటి అనుమతులు లేకుండా సోదాలు నిర్వహించడం సరైనది కాదని, వారి ఇంట్లో వారిని భయభ్రాంతులకు గురిచేయాలని చూసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని టి యు డబ్ల్యు జె ఐ జేయూ ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షుడు మామిడాల అనిల్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను హరించాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి అడిగే హక్కు ఉంటుందని, కానీ ఇలా దౌర్జన్యంగా ఇంటిపై కి వచ్చి అక్రమంగా సోదాలు చేయడం సరైనది కాదన్నారు. తప్పుడు కథనాలు ప్రచురిస్తే పత్రిక పై ,యాజమాన్యంపై, విలేకరిపై కోర్టును ఆశ్రయించి పరువునష్ట దావా వేయవచ్చని, కానీ ఇలా చేయడం సరైనది కాదన్నారు. ఇలాంటి చర్యలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం చూడాలని కోరారు

## ఆపరేషన్ సింధూర్లో తెలుగు వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళులు




సంగారెడ్డి : మే10(తెలంగాణ పత్రిక): జమ్మూకాశ్మీర్ కాలుపులో మురళి నాయక్ కు గరిడేపల్లి మండల భారతీయ జనతా పార్టీ యూత్ అధ్యక్షుడు నర్సింగ్ వినయ్ వారికే ఘన నివాళులు అర్పించారు రాయికోడ్ మాజీ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ పరిధిలోని కల్లితండాకు చెందిన మురళీనాయక్ జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు.తన ప్రాణాలు అడ్డు పెట్టి బలంగా బోర్డర్ సరిహద్దులో చొరబాటుదారుల కాల్పుల్లో మురళీనాయక్ ప్రాణాలు విడిచారు.2022లో ఆర్మీ లో చేరాడు నాసిక్ లో శిక్షణ పొంది జమ్మూకశ్మీర్ విధులు నిర్వహించి తిరిగి పంజాబ్ కు ట్రాన్సర్ అయ్యాడు పంజాబ్ లో పనిచేస్తుండగా భరత్ పాక్ ఉద్రిక్త నేపథ్యంలో పాక్ కాల్పుల్లో జవాన్ విరమరణం పొందారు.

## అంగరంగ వైభవంగా కార్పొరేటర్ బన్నాల గీత జన్మదిన వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 10( తెలంగాణ పత్రిక )చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ కార్యాలయంలో చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు వివిధ డివిజన్ల నాయకులు కార్పొరేటర్ గీత ప్రవీణ్ కి భారీ కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలకు జీవితం ఉన్నంతవరకు రుణపడి ఉంటానని కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేంతవరకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటానని కొనియాడారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని వచ్చి తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు

# జిల్లా వ్యాప్తంగా స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక దాడులు

# భారీ ఎత్తున లభ్యమైన రాగి, వాహనాలు, మోటర్లు

## 35 బృందాలతో జిల్లాలోని 10 మండలాలలో ఒకే కాలంలో నిర్వహించిన రైడ్- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మే 10 :- జిల్లాలో 13 స్క్రాప్ దుకాణాల వద్ద దొంగతనం కాబడ్డ అనుమానాస్పదంగా ఉన్న వస్తువుల స్వాధీనం.రాగి, వాహనాలు, పితలం, బ్యాటరీలు, గ్యాస్ సిలిండర్లు, ఐరన్ వైర్లు, తదితర దొంగతనం చేయబడ్డ వస్తువులు స్వాధీనం.

లభ్యమైన షాపుల యజమానులపై ఆయా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు,అరెస్ట్.దొంగ వస్తువులను కొన్న, కొనడానికి ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు.ఆదిలాబాద్ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలనే ఉద్దేశంతో జిల్లాలు ఏకకాలంలో 35 బృందాల చేత పది మండలాలలో స్క్రాప్ దుకాణాలపై మూకుమ్మడిగా తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ దొంగతనం కాబడ్డ వస్తువులను స్క్రాప్ దుకాణాలు ఎలాంటి పరిస్థితుల్లోనూ కొనవద్దని కొన్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, బేల, ఇంద్రవెల్లి, ఇచ్చోడా, గుడిహత్నూర్, నేరడిగొండ నార్నూర్ బోథ్ ఏకకాలంలో స్క్రాప్ దుకాణాలలో జిల్లా పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 13 స్క్రాప్ దుకాణాల వద్ద పలు వస్తువులు లభ్యమైనట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. లభ్యమైన షాపులపై ఆయా పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలించిన బడ్డ సరుకును వస్తువులను వాహనాలను రాగి లాంటి లోహాలను కొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లభ్యమైన షాపుల, కొన్న వస్తువుల వివరాలు

ఆదిలాబాద్ వన్ టౌన్ 1) రఫీక్ స్క్రాప్ షాప్, నివాసం: సీసీఐ– రోడ్ ఫెన్సింగ్ వైర్ బండిల్స్ – 4– జాలి ఫెన్సింగ్ వైర్ బండిల్ – 1 – రాగి –20 కిలోలుపిత్తళం – 5 కిలోలుగ్యాస్ సిలిండర్లు – 3 –సబ్ మెర్సిబుల్ మోటార్లు – 1 – జియో ఫైబర్ పిప్ లు – 48 కరెంట్ సర్వీస్ వైర్ – 5 మీటర్స్ మోటార్స్ – 3 2) ఇస్సాక్, నివాసం: పంజేషా రాగి వైర్ – 8 కిలోలు బైక్ ఇంజిన్లు – 1 గ్యాస్ సిలిండర్ – 2 3) మొహమ్మద్ ఫయాజ్ , నివాసం: తీర్పెల్లి గ్యాస్ సిలిండర్లు – 2 2



హెచ్‌పి మోటార్లు – 2 సబ్మర్సిబుల్ మోటార్లు – 5 రాగి –3 కిలోలు ఎలక్ట్రానిక్ వైర్ –20 మీటర్లు బైక్ ఇంజిన్ – 1 4) రియాజ్, నివాసం: హమీద్‌పుర రాగి వైర్ – 69 కిలోలు 5) సమీర్ రాగి – 60 కిలోలు సబ్ మెర్సిబుల్ – 2 మావలా పోలీస్ స్టేషన్ 1) సయ్యద్ బాబు, నివాసం: ఆర్జీఐఎంఎస్ ఎదురుగా రాగి వైర్ – 3 కిలో అల్యూమినియం – 1.6 కిలోలు 2) మహమ్మద్ ఫాజిలోడిన్ఏషఫీ, నివాసం: పిట్టలవాడ అల్యూమినియం బ్యాగ్ – 60 నెస్త్ర

ఆదిలాబాద్ టు టౌన్

1) గోరే, నివాసం: ఖుర్షీద్‌నగర్ అర్ధ హెచ్‌పి మోటార్ – 1 %సబ్మర్సిబుల్ వైర్ – 50 మీటర్లు సర్వీస్ వైర్ – 60 మీటర్లు బేలా పోలీస్ స్టేషన్ 1) అఫ్రాజ్ బటియా రాగి – 100 కిలోలు మోటార్లు – 4 స్క్రాప్ బైక్స్ – 3 ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ 1) కరణ్ ఎస్/ఓ రాజేందర్ బైక్ – 3– ఆటో – 1, ఆటో ఇంజన్ – 1 ఇచ్చోడ పోలీస్ స్టేషన్ 1) ముజ్జు బైక్స్ – 2–ఇన్వర్టర్ – 1 పెద్ద బ్యాటరీలు – 2 రాగి – 28 కిలోలు 2) షబ్బీర్ ఖాన్ బైక్స్ – 2: గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ 1) సత్పురే ప్రమోద్ హెచ్‌పి మోటార్లు – 3 సీ పి యూ – 1 నేరడిగొండ పోలీస్ స్టేషన్ 1) షేక్ యునూస్ బైక్స్ – 1

# వీరుడా నీ త్యాగాన్ని వృధా కానివ్వం నేటి యువతరం దేశ రక్షణ కోసం సైన్యంమై నిలవాలి

## భారతదేశం జోలికి వస్తే భారతీయులు సైతం ఓ మిస్సయిల్లా మారాలి...

కోడిమ్యాల– మే 10తెలంగాణ పత్రికఅమర వీర జవాన్ మురళి నాయక్ కు నివాళులు అర్పించిన కొడిమ్యాల వివిధ గ్రామాల యువకులు.యుద్ధం ఎప్పుడూ వచ్చిన దాన్ని 'ఢీ' కొట్టడానికి దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా యువత ముందు వరుసలో ఉండాలని కోరుకుంటు యువకులు పిలుపు నిచ్చారు.శనివారం కొడిమ్యాల మండల కేంద్రంలో యువకుల ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రముఖలతో వీరోచితంగా పోరాడి అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.అనంతరం 2నిమిషాల మౌనం పాటించారు. ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో యువకులు మాట్లాడారు. యుద్ధమే వస్తే మేము సైతం తుపాకీ పట్టి రణరంగంలో ఉండి పోరాడుతామని స్పష్టం చేశారు.దేశం కోసం అమరుడైన జవాన్ మురళి నాయక్ త్యాగం



వృధా పోదని అన్నారు.మురళి నాయక్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, దేశ రక్షణ కోసం పాటు పడాలన్నారు.యావత్ దేశం,తెలంగాణ రాష్ట్రం భారత సైనిక దళాలకు పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు.మురళి నాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ,ప్రజా ప్రతినిధులు,యువతి,యువకులు పాల్గొన్నారు.

# బీజేవైఎం లక్ష్యం యువతలో జోష్, పార్టీ విజయమే గమ్యం

## - రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్

కేశంపేట, మే 10(తెలంగాణ పత్రిక)రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రంలో బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు రాధిక, అధ్యక్షతన ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్,హాజరయ్యారు.సభలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, "యువతే దేశ భవిష్యత్. బీజేపీ యువమోర్చా నేతృత్వంలో యువతను రాబోయే ఎన్నికల పోరాటానికి సిద్ధం చేయాలి. మండల స్థాయిలో కమిటీలను బలోపేతం చేసి, ప్రతి గ్రామానికి బీజేవైఎం కార్యకర్తను కల్పించాలి. సమస్యలపై ప్రజల్లోకి వెళ్లి ఉద్యమాలు చేపట్టాలి. ఇది పార్టీ విజయానికి తొలి అడుగు అవుతుంది," అని స్పష్టం చేశారు.అలాగే, ఆయన కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తూ, "రాబోయే రోజుల్లో బీజేపీ చేపట్టబోయే రాష్ట్రవ్యాప్తంగా యువజన ర్యాలీలు, రోడ్ షోలు, ప్రత్యేక సమావేశాల్లో కేశంపేట మండల యువత ముందుండాలి. బీజేపీ ఐడియాలజీని గ్రామ స్థాయిలో వ్యాప్తి చేయాల్సిన అవసరం ఉ



ంది. యువత రాజకీయంగా చైతన్యవంతం కావాలి," అని పిలుపునిచ్చారు.సభలో మండల స్థాయి నూతన కమిటీ ఏర్పాటుపై చర్చించబడింది. స్థానిక సమస్యలపై యువమోర్చా పాత్ర ఎలా ఉండాలి అనే దానిపై సభ్యుల నుంచి సూచనలు, అభిప్రాయాలు తీసుకున్నారు. కార్యక్రమానికి మండల స్థాయి యువ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహం వ్యక్తం చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు

## సీఐ జీ చరమంద రాజు

సూర్యాపేట జిల్లా బ్యూరో మే 10 (తెలంగాణ పత్రిక):హుజూర్నగర్ సిఐ ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలో లో మైనర్లు వాహనాలు నడిపి దొరకగా మరియు వారి తండ్రులను అందరిని హుజూర్నగర్ సర్కిల్ ఆఫీస్ కు తీసుకువచ్చి వారందరికీ సీఐ జీ చరమంద రాజు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది, తరువాత అట్టి వాహనాలపై చట్ట ప్రకారం ఫైన్ విధించడం జరిగింది, 18 సంవత్సరాల లోపు గల మైనర్లు ఎవరు కూడా వాహనాలు నడపవరాదని, ఎవరైనా నడిపినచో చట్ట ప్రకారం వారి పైన, వారి గార్డియన్స్ పైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించడం జరిగింది, మైనర్ వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు కారణమవుతున్నారని, అదేవిధంగా వారి నిండు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, ఆ విధంగా ఎవరు చేసుకోకూడదని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హుజూర్నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి , పాలకీడు, ఎస్ఐలు మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# వెల్దుర్తి నుండి నర్సాపూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో బంగారు ఆభరణాలు చోరీ



వెల్దుర్తి, మే,10 (తెలంగాణ పత్రిక):ఆర్టీసీ బస్సులో బంగారు ఆభరణాలు చోరీ జరిగిన సంఘటన నర్సాపూర్ లో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం వెల్దుర్తి.. నుండి ఆర్టీసీ బస్సులో నర్సాపూర్ వెళ్తున్న నాలాచెరువు అనసూయ అని మహిళా బ్యాగ్ నుంచి ఆరు తులాల బంగారు ఆభరణాలు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. నర్సాపూర్ బస్టాండ్ లో బస్సు దిగిన అనంతరం గమనించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆపరేషన్ సింధూర్లో తెలుగు వీర జవాన్ మురళి నాయక్ కు ఘన నివాళులు

## హస్నాబాద్ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మోహన్



సంగారెడ్డి : మే10(తెలంగాణ పత్రిక) జమ్మూకాశ్మీర్ కాలుపులో మురళి నాయక్ కు గరిడేపల్లి మండల భారతీయ జనతా పార్టీ యూత్ అధ్యక్షుడు నర్సింగ్ వినయ్ వారికీ ఘన నివాళులు అరిపించారు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ పరిధిలోని కల్లితండాకు చెందిన మురళీనాయక్ జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు.తన ప్రాణాలు అడ్డు పెట్టి బలంగా బోర్డర్ సరిహద్దులో చొరబాటుదారుల కాల్పుల్లో మురళీనాయక్ ప్రాణాలు విడిచారు. 2022లో ఆర్మీ లో చేరాడు నాసిక్ లో శిక్షణ పొంది జమ్మూకాశ్మీర్ విధులు నిర్వహించి తిరిగి పంజాబ్ కు ట్రాన్స్ఫర్ అయ్యాడు పంజాబ్ లో పనిచేస్తుండగా భరత్ పాక్ ఉద్రిక్తత నేపథ్యంలో పాక్ కాల్పుల్లో జవాన్ విరమరణం పొందారు

# బంగారం దుకాణాల యజమానులతో అవగాహన సదస్సు:సిఐ జి చరమంద రాజు



సూర్యాపేట జిల్లా బ్యూరో, మే 10 (తెలంగాణ పత్రిక):హుజూర్నగర్ పోలీసు వారి ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలో ఉన్న బంగారం దుకాణాల యజమానులు అందరిని పిలిపించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సిఐ జి చరమంద రాజు వారికి పలు సూచనలు చేయడం జరిగింది, ముఖ్యంగా ప్రతి షాపులో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోమని, మంచి లాకర్ సిస్టం ఏర్పాటు చేసుకోమని, తగిన భద్రతతో కూడిన షట్టర్స్ ఏర్పాటు చేసుకోమని చెప్పడం జరిగింది, అదేవిధంగా బంగారం షాపు వద్దకు కొంతమంది దొంగలు గుంపుగా వచ్చి ఏ మర్చి ఏ విధంగా దొంగతనం చేస్తారో వివరించడం జరిగింది, అదేవిధంగా షాప్ యజమానులు అందరు కలిపి రాత్రి వేళలో సెక్యూరిటీ గార్డు ని నియమించుకోమని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఎస్ఐ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ ను కలిసిన సదాశివపేట కాంగ్రెస్ నాయకులు

సదాశివపేట, మే 10,(తెలంగాణ పత్రిక) ఈరోజు సంగారెడ్డి పట్టణంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న బొమ్మ మహేష్ కుమార్ గారిని కలిసిన సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముని పల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్, పిల్లోడు విశ్వనాథం, కోవూరు శంకర్ గౌడ్, చిరంజీవి కలవడం జరిగింది



# ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం పైనుంచి పడి మహిళ మృతి..



(నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 10 తెలంగాణ పత్రిక): ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం పైనుంచి పడి మహిళ మృతి చెందిన ఘటన శనివారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. లోకేశ్వరం ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. కుంటాల మండలం కల్లూరు గ్రామానికి చెందిన పసుల సాయన్న,అతని భార్య పసుల గోదావరి(40)తో కలిసి లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో మృతురాలి యొక్క తమ్ముని కుమార్తె పెళ్లి ఉండటతో రెండు రోజుల క్రితం బయల్దేరి వెళ్లారు. ఇక శనివారం భార్యాభర్తలిద్దరూ ద్విచక్ర వాహనంపై తమ స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో లోకేశ్వరం మండలంలోని హవర్గ గ్రామ సమీపంలోని స్మశాన వాటిక వద్ద ప్రమాదవశాత్తు మృతురాలు బైక్ పైనుంచి పడిపోవడంతో తలకు బలమైన గాయాలవ్వడంతో బైంసా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మృతురాలి తమ్ముడు దాస శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అశోక్ తెలిపారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ఇల్లంతకుంట మే 10 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన బొర్ర స్వామి గ్రామ వాట్సాప్ గ్రూపులో ప్రజలను రెచ్చగొట్టే విధంగా , శాంతి భద్రతల సమస్య సృష్టించే విధంగా చేసిన వ్యక్తి పై ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన నాగ సముద్రాల బాలకృష్ణ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్ ను సీజ్ చెయ్యడం జరిగింది. ఇలా ఎవరైనా సోషల్ మీడియా లో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసిన మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చేసిన వారిపై కేసు చెయ్యడం జరుగుతుంది ఎస్సై తెలిపారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించిన హరీశ్ రావు



నంగునూరు, మే 10(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్మాణంలో ఉన్న అయిల్ ఫామ్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరి నిర్మాణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. క్షేత్ర స్థాయి లో కలియ తిరిగి నిర్మాణ పనులను అడిగి తెలుసు కున్నారు. ఇప్పటికే అయిల్ ఫామ్ క్రాప్ అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. జులై నాటికీ ఫ్యాక్టరీ అందుబాటులో తేవాలన్నారు. జిల్లాలో రైతులు ఆయిల్ ఫామ్ ఎంతో కష్టపడి సాగు చేస్తున్నారని తెలిపారు. రైతులకు మేలు కోసమే ఈ ఫ్యాక్టరిని ఏర్పాటు చేసామన్నారు. ఆయిల్ ఫెడ్ కమిషనర్ గారితో ఫోన్ లో మాట్లాడి ఆయిల్ రిఫైనరీ పనులు వేంటనే చేపట్టాలని కోరారు. పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు.

# డాక్టరేట్ అవార్డు అందుకున్న నిరడి లక్ష్మణ్ అభినందన సభ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 10:నిజామాబాద్ నగరం లోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపం లో శనివారం ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసర్చ్ యూనివర్సిటీ వారు సామాజిక మరియు రాజకీయ సేవకు గాను డాక్టరేట్ అవార్డు నిరడి లక్ష్మణ్ కు ప్రదానం చేసిన సందర్భంగా అభినందన సభ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తహేర్ భిన్,నుడా ఛైర్మన్ కేశ వేణు,గడుగు గంగాధర్,రత్నాకర్, జడ్పీ మాజీ ఛైర్మన్ విఠల్ రావు వారి అభిమానంతో నిర్వహించారు.విఠల్ రావు మాట్లాడుతూ...లక్ష్మణ్ జిల్లాలో సామాజిక సేవలు అందించారు.డాక్టర్ అంబేద్కర్ తెలిపిన వివరాల కార్యక్రమాలు మరియు రాజకీయ సేవ చాలామందికి అందజేయడం తో డాక్టరేట్ అవార్డు నిరడి లక్ష్మణ్ కు రావడం చాలా సంతోషమైన్ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.



# మీ కోసం మే మున్నాం ఫండ్ రేంజింగ్ ద్వారా అనారోగ్యంతో ఉన్న వాచ్ మెకానిక్ కి ఆర్థిక సహాయం

చర్ల మే10(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలో గల లింగాపురం పాడు గ్రామానికి చెందిన గుంజి వెంకటేశ్వరరావు చర్ల కేంద్రంలో గత 25 సంవత్సరాల నుండి వాచ్ మెకానిక్ గా పనిచేస్తున్న గుంజి వెంకటేశ్వరరావు అనారోగ్యం సోకడంతో హెర్నియా ఆపరేషన్ చేయించుకున్నారు. మరో రెండు నెలల వరకు బెడ్-రెస్ట్ లో ఉండాలని వైద్యులు చెప్పారు. అతనికి ఒక కుమారుడు, చాలీ చాలని ఆదాయం, రెక్కాడితే గానీ డొక్కాడని ఈ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే నిమిత్తం మీ కోసం మేమున్నాం టీం తరఫున ఫండ్ రైజింగ్ పోస్టు ద్వారా సేకరించిన రూ 11,600లు శనివారం చర్ల మండల కేంద్రంలో ఉన్న మీ కోసం మేమున్నాం టీం కార్యాలయంలో -దొడ్డి తాతారావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు



మనమంతా తలా ఓ చేయి వేసి సహాయమందిస్తే, వార్కి ఎంతో భరోసాను ఇచ్చినవారౌతామని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, బీవీ ప్రతాప్, కవ్వాల రాము, గాదెరాజు ప్రసాద్, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీ మృతి...

రాయికల్ మే 10(తెలంగాణ ప్రతిక):జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్గ్రామానికి చెందిన ఏగోలపు రాములు అనే ఉపాధి హామీ కూలి గుండె పోటుతో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.వారి వివరాల ప్రకారం మృతుడు రాములు ఈ నెల 8న ఉదయం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పథకం పనికి వెళ్ళాడు.అక్కడే పని చేస్తుండగా సుమారు 9గంటల సమయంలో గుండెలో నొప్పి రావడంతో పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ సూచన మేరకు కుటుంబ సభ్యులు



రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు.అతని పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ సైతం వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదర బాద్ గాంధీ ఆసుపత్రి కి తరలించారు.కాగా శనివారం అనగా ఈ రోజు ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.కాగా మృతుడు కుటుంబం పేద కుటుంబం కావున కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ల్యాబ్ అటెండెన్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు అనర్హుల ఎంపిక...

**- అర్హులనే ఎంపిక చేయాలని అభ్యర్థుల విజ్ఞప్తి**

సిరిసిల్ల టౌన్ మే 10(తెలంగాణ పత్రిక)మెడికల్ కాలేజీలో ల్యాబ్ అటెండెన్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, ఈసీజీ థియేటర్ అసిస్టెంట్ ఇతర పోస్టులకు జరిగిన అర్హత పరీక్షలో అనర్హులను ఎంపిక చేశారని అభ్యర్థులు పేర్కొన్నారు. ఈ పోస్టులకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా అందులో ల్యాబ్ అటెండెన్స్ డాటా ఎంట్రీ ఆపరేటర్ ఇతర పోస్టులకు అర్హత లేని వారికి మార్కులను జత చేసి ఫైనల్ లిస్టులో అనర్హులను సెలక్షన్ చేశారని వివరించారు. తాము కోవిడ్ సమయంలో ఆహారహము పనిచేశామని ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వగా తమకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అసలు అనుభవము లేని వారికే ఆ పోస్టులను ఇచ్చారని అన్నారు. ల్యాబ్ అటెండెన్స్ పోస్టులో దరఖాస్తు చేసుకోని వారికి కూడా ఇంటర్వ్యూకి పిలిచి ఫైనల్ లిస్టులో సెలక్షన్



చేశారన్నారు. మెడికల్ కాలేజీ సంబంధించి ఎంపిక చేసిన ఈ పోస్టుల్లో అన్ని తప్పులే ఉన్నాయని వివరించారు. ల్యాబ్ అటెండెన్స్, డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు తమకు ఇవ్వాలని ల్యాబ్ టెక్నీషియన్లు కే. ప్రవీణ్, సంతోష్, ఈ కిరణ్, బి ప్రశాంత్, ఈసీజీ టెక్నీషియన్ ఎన్. చంద్రశేఖర్ తదితరులు కోరారు.

# మాజీ మంత్రి జువ్వాడికి కాంగ్రెస్ నాయకుల వర్ధంతి నివాళులు

మల్లాపూర్ మే 10 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి అభిమానుల ఆధ్వర్యంలో మహానేత కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు శ్రీ జువ్వాడి రత్నాకర్ రావు గారి 5వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు రత్నాకర్ రావు గారు వేంపల్లి గ్రామానికి చేసిన సేవలు మరువలేనివి వివి రావుపేట్ హై స్కూల్ సబు స్టేషన్ వారి హయాంలోనే మాకు అందించారు ఇప్పటికీ మా మదిలోనే మెదులుతున్నాయి వారు వేంపల్లి వెంకట్రావుపెట్ గ్రామానికి చేసిన సేవలు మరువలేని అని కొనియాడారు ఈ కార్యక్రమంలో: కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతు శేఖర్, మాజీ సర్పంచులు మిట్టపల్లి జలపతి రెడ్డి, ఇస్లావత్ శంకర్, గ్రామ శాఖ



అధ్యక్షులు నానం రాకేష్, ఆదర్శ రైతు రాజేందర్, చిలివేరి శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, బుఖ్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# శంకర్ భవన్‌లో సమ్మర్ క్యాంప్...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్)(తెలంగాణ పత్రిక)మే:-10నగరంలోనిశంకర్ భవన్ పాఠశాలలో శనివారం నుంచి సమ్మర్ క్యాంప్ ప్రారంభమైంది. విద్యార్థులకు 15 రోజులపాటు డ్యాన్స్, డ్రాయింగ్, యోగా అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. సమ్మర్ క్యాంప్ ను ఎంఈవో సాయారెడ్డి, హెచ్ఎం మల్కేశం, పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు సోడి కృపాల్ సింగ్, డీసీఈబీ కార్యదర్శి సీతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కృపాల్ సింగ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో సమ్మర్ క్యాంప్ ను ఏర్పాటు చేయించిన డీఈవోకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. విద్యార్థులకు స్నాక్స్ తోపాటు తాగునీరు అందిస్తామని ఎంఈవో సాయారెడ్డి అన్నారు.




# పెద్దమ్మతల్లి విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న శాసన మండలి వైస్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గండ్ర...

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,10(తెలంగాణ పత్రిక):శాయంపేట మండలం, కొప్పుల గ్రామంలో ముదిరాజ్ ల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర, శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,ముదిరాజ్ సోదర సోదరీమణులు,బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన సిరిసిల్ల "పోపా" పాలిసెట్ ఉచిత శిక్షణ





సిరిసిల్ల టౌన్ మే 10 (తెలంగాణ పత్రిక)సిరిసిల్ల పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలిసెట్ ఉచిత శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన ముగింపు సమావేశానికి పాలిసెట్ ఉచిత శిక్షణ పొందిన 120 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. పోపా ఉపాధ్యక్షులు మామిడాల భూపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిరిసిల్ల మండల విద్యాధికారి దూసరగుపతి, రాష్ట్ర టెక్స్టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గాజుల ప్రతాప్, టెక్నికల్ ఎడ్యుకేషన్ రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ దాసరి నాగేశ్వర్, పోపా ఉపాధ్యక్షులు గెంట్యాల భూమేష్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ దిశగా చదువులో ముందుకు సాగాలని, ఏకాగ్రత పట్టుదల పెట్టుబడిగా శ్రమిస్తే ఫలితాన్ని అవలీలగా సాధించవచ్చని విద్యార్థులకు హితబోధ చేశారు. పోపా అందించిన ఉచిత పాలిసెట్ శిక్షణ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో విద్యా దానానికి తమ సమయాన్ని కేటాయించిన ఫ్యాకల్టీలను అభినందించారు. పాలీసెట్ శిక్షణలో ఫ్యాకల్టీగా సేవలందించిన హెచ్. ఓ .డి లు బైరి రవీందర్, శ్రీపతి శ్రీనివాస్, కృష్ణ సాయి, బండారి శ్రీనివాస్ ఆంజనేయులు తదితరులను పోపా తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మచ్చ ఆనంద్, ఆంకారపు జ్ఞానోభా, కోడం శ్రీనివాస్, మోర దామోదర్, కారంపూరీ రాజేశం, కోడం రాంప్రసాద్, చేరాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం...

గుండాల, తెలంగాణ పత్రిక:గుండాల మండలంలోని సుద్దాల లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారి జె. యాకూబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమంగా ఉండాలని, మండలంలోని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.317పశువులకు టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ యమ గాని మైసయ్యగోపాలమిత్రలు వి గోవింద్, కృష్ణ శేఖర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వేసవి క్రీడ శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు బిస్కెట్ల పంపిణీ

**- దాత , పోలే పాక బిక్షపతి రిపోర్టర్.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 10.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో నీ శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం కార్యక్రమం లో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మైదానంలో గత పది రోజుల నుండి సాగుతుంది కావున గ్రామీణ బాలబాలికలకు వాలీబాల్, ఖో ఖో వంటి ఆటలను ఆడిపించడం జరుగుతుంది. శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు శనివారం రోజున దాత హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, నాగేల్లి వలి, పబ్బు స్వామి గౌడ్, మైసొల్లశ్రీకాంత్, ఎడవెల్లి అనిల్, మైసొల్ల శంకర్,



బాలరాజ్, గాడిపల్లి అశోక్ , హై స్కూల్ క్యాంపు పిడి స్వామి రాజ్, క్యాంపు ఇన్చార్జ్ పోలేపాకసాయికుమార్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్త కుటుంబానికి రూ. 2,00,000/- ఆర్థిక సహాయ చెక్కు అందచేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,10(తెలంగాణ పత్రిక):బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ప్రమాదపు శాత్తు మరణించిన గోరికొత్తపల్లి మండలం, ఇజ్జయ్యపల్లి గ్రామ వాస్తవ్యుడు కీ.శే జక్కుల శ్రీనాథ్ కు బిఆర్ఎస్ పార్టీ తరుపున వచ్చిన రూ. 2,00,000/- సభ్యత్వం చెక్కును శ్రీనాథ్ కుటుంబ సభ్యులకు అందించారు. అనంతరం మాజీ ఎం ఎల్ ఏ గండ్ర మాట్లాడుతూ బి అర్ ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వారి వెంట గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యువత త్యాగాలకు సిద్ధంగా ఉండాలి.!..

**- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 10 (తెలంగాణ పత్రిక):భారతదేశం ఉగ్రవాదులపై దాడి చేయడం సరైన చర్య అని,ఇలాంటి సమయంలో దేశంలోని ప్రతీ యువతీ యువకుడు త్యాగానికి సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పిలుపునిచ్చారు. భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న పోరాటంలో భారత సైన్యంలో వీర మరణం పొందిన భారత సైనికుడు మురళి నాయక్ చిత్ర పటానికి సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం నివాళులు అర్పించారు.మురళి నాయక్ చేసిన పోరాటం, చూపిన సాహసం వృథా కాదని, భారతదేశం ఖచ్చితంగా గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు. సైనికుల పోరాటం చాలా గొప్పదని, వారి త్యాగం వృధా కాదని చెప్పారు. దేశ రక్షణ కోసం



ప్రాణాలర్పించిన అమర సైనికులకు, వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని అన్నారు. దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండి, సైనికుల కుటుంబాలకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. సైనికుల కోసం రక్త దానానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. భారత్ గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి..

**- సిఐటియు మండల అధ్యక్షులు అంజాగౌడ్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 10రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల అధ్యక్షులు అంజాగౌడ్ ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ను విడుదల చేశారు అనంతరం అంజా గౌడ్ మాట్లాడుతూ సిఐటియు హక్కుల కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సక్కులవా సలహాదారుడు బరిగల బిక్షపతి.రవి.గజసింగారం



ఎల్లయ్య. దమ్మన్నపేట. ఎల్లయ్య. రాఘవ లక్ష్మి. మోటా బాబాయ్. బండ సత్యం తదితరులు పాల్గొన్నారు

# మూడున్నర దశాబ్దాల వెట్టి చాకిరి తొలగేదెన్నడు..

**- రాష్ట్రంలో పార్ట్ టైం స్వీపర్ల వెతలు**

**- దినసరి కూలీల కన్నా దుర్భరం**

నంగునూరు, మే 10(తెలంగాణ పత్రిక):మూడున్నర దశాబ్దాల క్రితం పార్ట్ టైం స్వీపర్లుగా ఉద్యోగంలో చేరారు. అప్పుడు వారి 'జీతం' నెలకు కేవలం 75 రూపాయలు మాత్రమే. దశాబ్దాలు గడిచినా వారికి నేటికీ రెగ్యులర్ స్కేల్ మంజూరు చేయలేదు. పాలకులు అప్పుడో వంద, ఇప్పుడో యాభై రూపాయలు జీతం పెంచారే తప్ప, వారిపై కనికరం చూపలేదు. సర్వీసును క్రమబద్ధీకరించలేదు. ఇంత అన్యాయం రుగుతున్నా ఉమ్మడి రాష్ట్రంలో స్వీపర్ల సమస్యను పరిష్కరించాలని సంఘాలు ఉద్యమించలేదు. ప్రభుత్వంపై ఒత్తిడి చేయలేదు. అసలు వారి పక్షాన నిలబడి గట్టిగా కొట్లాడిన నాథుడే లేడు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నేతలు వెట్టిచాకిరి నుంచి విముక్తి చేసి, పార్ట్ టైం స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేస్తామని గొప్పగా చెప్పారు. రాష్ట్రం ఏర్పాటైతే కాంట్రాక్టు, పార్ట్ టైం అనేదే ఉండదని అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని నమ్మబలికారు. దాంతో స్వరాష్ట్రం ఏర్పాటైతే తమ బతుకులు బాగు పడుతాయని స్వీపర్లు గంపెడాశలు పెట్టుకొని, ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. చిరుద్యోగులైనప్పటికీ సకల జనుల సమ్మె చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకో లేదు. దీంతో వారి ఆశలన్నీ వమ్ము అయ్యాయి. రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి, తమను ఆదుకోవాలని స్వీపర్లు చేస్తున్న విన్నపాలు అరణ్య రోదనగానే మిగిలిపోతున్నాయి. ఆర్థిక సమస్యలు వెంటాడి వేధిస్తున్నా, కుటుంబాలు అతలాకుతలం అవుతున్నా ఉద్యోగంలో కొనసాగుతున్న రాష్ట్రంలోని పార్ట్ టైం స్వీపర్ల (కాంటింజెంట్ ఉద్యోగుల) దీన స్థితి ఇది.

### రోజుకి రూ.173ల జీతమా!...

1979 నుంచి 1989 వరకు పాఠశాలల అవసరాల దృష్ట్యా స్వీపర్ పోస్టులు మంజూరు చేసి భర్తీ చేశారు. అలా నియామకమైన వారిలో మెజారిటీ స్వీపర్లు ఇప్పటికే రిటైరయ్యారు. కొందరు సర్వీస్‌లో ఉండగానే చనిపోయారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు మూడు వేల మంది వరకు పార్ట్ టైం స్వీపర్లు (పీటీఎస్) జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. వీరికి 1979లో నిర్దేశించిన జీతం నెలకు 75 రూపాయలే. పదేళ్లకు వీరి జీతం 150 రూపాయలు. ఆ తర్వాత 1991లో రూ.350, 1994లో రూ.500, 2003లో రూ.780, 2006లో రూ.1,071 , జులై 2008లో రూ. 1,298కి పెంచారు. డిసెంబర్ 2010లో రూ.1623కి, సెప్టెంబర్ 2019 నుంచి రూ.4000కి పెంచి, 15 జూన్, 2021 నుంచి నెలకు 5200 రూపాయలు చెల్లిస్తున్నారు. అదికూడా నెల నెలా ఇవ్వడం లేదు. ఏ మోడు నెలలకో, ఆరునెలకో ఒకసారి చెల్లిస్తున్నారు. రెగ్యులర్ ఆఫీస్ సబార్డినేట్స్(అటెండర్లు)కు ఏ మాత్రం తీసిపోకుండా విధులు నిర్వహించే స్వీపర్లకు చెల్లించే వేతనం రోజుకు 173 రూపాయల 33 పైసలు. నైపుణ్యం లేని దినసరి కూలీలు సైతం రాష్ట్రంలో రోజుకు రూ.600 నుంచి రూ.1000 పొందుతున్న ఈ రోజుల్లో పార్ట్ టైం స్వీపర్లకు ప్రభుత్వం ఇస్తున్న వేతనం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కనీస వేతనాల చట్టం ప్రకారం చూసినా స్వీపర్లకు ఎంతో అన్యాయం జరుగుతోంది. ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకే తాళం తీసి ఆవరణ, గదులు మూత్రశాలలు, మరుగుదొడ్లు, శుభ్రం చేయడంతో పాటు, మంచినీటి ఏర్పాటు, గంట కొట్టడం,చివరకు అందరూ వెళ్ళిపోయాక తాళం వేసుకునే వరకు వీరు పనులు చేస్తున్నారు.

### వర్క్ ఫుల్, సౌకర్యాలు నిల్!...






అలాగే ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉండే ఏ సౌకర్యమూ స్వీపర్లకు లేదు. సెలవులు లేవు. అత్యవసర పరిస్థితి ఉండి లీవ్ పెడితే, ఆ మేరకు వేతనంలో కోతే! మెడికల్ రీయింబర్స్మెంట్ స్కీం, నగదు రహిత వైద్యానికి అర్హులు కారు. పీఆర్సీలు ఉండవు. కరవు భత్యం, అలవెన్సుల ఊసే లేదు. దురదృష్టవశాత్తు స్వీపర్ చనిపోతే, ఆ కుటుంబం రోడ్డున పడాల్సిందే. జీవిత భాగస్వామి, పిల్లలకు పెన్షన్ రాదు. కారుణ్య నియామక పథకం వర్తించదు. తనపై ఆధారపడిన కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వరు. రిటైరైతే పెన్షనరి బెనిఫిట్స్ వర్తించవు. అసలు ప్రభుత్వం దృష్టిలో స్వీపర్లు ఎలాంటి హక్కులు లేకుండా ఇచ్చింది పుచ్చుకునే నెల జీతగాళ్ళు మాత్రమే. ఏ విధమైన సౌకర్యాలు లేకపోయినా, అనేక ఇబ్బందులు ఉన్నా భవిష్యత్తులో తమకు రెగ్యులర్ స్కేలు వస్తుందనే ఒకే ఒక ఆశతో మాత్రమే వారు పని చేస్తున్నారు. వీరిలో చాలామంది బడుగు బలహీన వర్గాలకు చెందినవారే. వారిలోనూ చాలామంది దివ్యాంగులు ఉన్నారు. పంటి బిగువున బాధలను భరిస్తూ ఉద్యోగంలో కొనసాగుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వీపర్లు రోజుకు నాలుగు గంటలు మాత్రమే పనిచేయాలి. ఆ తర్వాత వారు మరేదైనా పార్ట్ టైం పని చేసుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం. పార్ట్ టైం పనులు ఎక్కడ దొరుకుతాయి? పార్ట్ టైం ఉద్యోగం చేసే సంస్కృతి, ఆ పని విధానం మన దగ్గర ఉందా? అయినా, వారు పేరుకే పార్ట్ టైం ఉద్యోగులు పని మాత్రం ఫుల్ టైం చేయాల్సిందే. వారితో మూడు, నాలుగు దశాబ్దాల నుంచి అరకొర జీతాలు చెల్లిస్తూ స్వీపర్లతో గొడ్డుచాకిరీ చేయిస్తున్నారు.

### రెగ్యులర్ స్కేల్ ఇచ్చేదెన్నడో!?...

1993 నవంబర్ 25 నాటికి 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి, అటెండర్లుగా నియమించాలని 22 ఫిబ్రవరి, 1994 న ఉమ్మడి రాష్ట్రంలో 212 జీవో జారీ అయింది. ఈ జీవో ప్రకారం రెగ్యులర్ స్కేల్ పొందడానికి అర్హత కల్గిన స్వీపర్లు వెయ్యి మందికి పైగానే వివిధ జిల్లాల్లో ఉన్నారు. జీవో జారీ అయి మూడు దశాబ్దాల పుణ్యకాలం గడిచినా నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. జీవో జారీ అయ్యేనాటికి నిర్ణీత సర్వీసును పూర్తి చేయలేదు అనే సాకుతో తెలంగాణాలోని పార్ట్ టైం స్వీపర్లను పక్కన పెట్టేశారు. ఆంధ్ర ప్రాంతంలోని పార్ట్ టైమ్ స్వీపర్లను మాత్రమే క్రమబద్ధీకరించినట్లు అప్పట్లో ఆరోపణలు ఉన్నాయి. ఓ వైపు వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు లేరు. కనీసం గంట కొట్టే దిక్కులేక పాఠశాలలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. హెడ్మాస్టర్లు, టీచర్లే గంట కొట్టే దుస్థితి రాష్ట్రంలోని వందలాది స్కూళ్లలో ఉంది. మరో వైపు స్వీపర్లను మాత్రం అటెండర్లుగా నియామకం చేయడం లేదు. ఇంత అన్యాయం మరెక్కడైనా ఉంటుందా? పైగా, స్వీపర్లకు అటెండర్లుగా నియమించడానికి అదనపు గ్రాంటు అవసరమే లేదు. ఖాళీ అటెండర్ పోస్టులకు కూడా ప్రభుత్వం ఏటా బడ్జెట్‌లోనే జీతాల గ్రాంటు కేటాయిస్తుంది కాబట్టి, ఆ గ్రాంటు నుంచే వేతనాలు చెల్లించవచ్చు. అదనంగా ఒక్క నయా పైసా భారం పడకుండా స్వీపర్లను ఆదుకునే వీలున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం స్వీపర్లకు అంతులేని ఆవేదన కలిగిస్తోంది. యూనివర్సిటీ విద్యార్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఆర్థికంగా భారమైనా, కోర్టు తీర్పులు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించిన గత ప్రభుత్వం, చిరుద్యోగులైన స్వీపర్ల గోడు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాదు. వీరి రెగ్యులరైజేషన్ కోసం ఎలాంటి అడ్డంకులు లేక పోయినా పార్ట్ టైం స్వీపర్ల పట్ల కనికరం చూపించలేదు. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు 2023 మే 17వ తేదీన ఆర్సీ నం.176/ఈ ఎస్ఎస్టీ-1/2022 ఉత్తర్వుల ద్వారా రాష్ట్రంలోని స్థానిక సంస్థలు, ప్రభుత్వం పాఠశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్ స్వీపర్ల వివరాలతో కూడిన సమాచారాన్ని పంపాలని ఆదేశించారు. అయినప్పటికీ తదుపరి చర్యలు మృగ్యమయ్యాయి

### ఉద్యోగ భద్రత కరువు...

పాఠశాలల్లో స్వీపర్లు 30, 40 ఏండ్ల నుంచి పని చేస్తున్నారు. రిటైర్‌మెంట్ సమీపిస్తున్నా ఉద్యోగ భద్రత కరువైందని వాపోతున్నారు. 2018 ముందు వరకు స్వీపర్లు పాఠశాలల్లో రెండు పూటలా(ఉదయం నుంచి సాయంత్రం వరకు) విధులు నిర్వహించేవారు. ప్రధానోపాధ్యాయులు రెండు పూటలా హాజరు వేసే వారు. దీంతో కొందరు స్వీపర్లు ఫుల్ టైం పని చేస్తున్న పాఠశాల నుంచి సర్వీస్ ధ్రువ పత్రాలు తీసుకుని సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో కోర్టు ఉత్తర్వులు తెచ్చుకున్న కొన్ని జిల్లాల్లోని స్వీపర్లను ప్రభుత్వం రెగ్యులర్ చేసి రెగ్యులర్ స్కేల్ వర్తింప జేస్తూ నెలకు రూ.27 వేల వేతనం పొందుతున్నారు. కోర్టుకు వెళ్లని వారికి రెగ్యులర్ స్కేలు వర్తింపజేయలేదు. సర్వీసు ధ్రువ పత్రాలను ఇచ్చిన ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం సోకాజు నోటీసులు జారీ చేసింది. ఎవరు కూడా సర్వీసు ధ్రువ పత్రాలను స్వీపర్లకు ఇవ్వవద్దని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రధానోపాధ్యాయులు ఎవరు కూడా సర్వీసు ధ్రువపత్రాలను స్వీపర్లకు ఇవ్వడం లేదు. దీంతో మిగిలిన వారు కోర్టుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. 2018 అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వీపర్లను పార్ట్‌టైం ఉద్యోగులుగా గుర్తిస్తూ మధ్యాహ్నం 12 గంటల వరకు పాఠశాలల్లో పనులను చేయించుకోవాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో స్వీపర్లు పాఠశాలల్లో రోజంతా పనిచేసినా కేవలం మధ్యాహ్నం 12 గంటల వరకే గుర్తిస్తున్నారు. ఒక్కపూట మాత్రమే హాజరు వేస్తున్నారు. పార్ట్‌టైం సిబ్బంది అయినందున రెగ్యులరైజ్‌కు అర్హులు కారనే సాంకేతిక కారణాలను చూపి ప్రభుత్వం స్వీపర్లను రెగ్యులరైజ్ చేయకుండా సాకులు చెబుతోంది. స్వీపర్లలో కొందరు వారి తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా ఇదే పని చేస్తున్నారు. స్వరాష్ట్రం ఏర్పడినా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు.

### సంఘాలు చొరవ చూపాలి..

ఉద్యోగ సంఘాలు తమ సమస్యల పట్ల చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని స్వీపర్లు ఆవేదన చెందుతున్నారు. ఉద్యోగుల డిమాండ్‌ను ప్రభుత్వం ముందు పెట్టి ప్రజల మద్దతు పొందుతున్న సంఘాలు తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేయడం లేదని వాపోతున్నారు. గత్యంతరం లేక 50 రోజులకు పైగా రెగ్యులర్ స్కేల్ వర్తింపజేయాలని జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. నిజానికి జిల్లాల్లో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులను స్వీపర్లకు రెగ్యులర్ స్కేలు మంజూరుతో భర్తీ చేస్తే సగం సమస్య పరిష్కారం అవుతుంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అటెండర్లు లేని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పోస్టులు శాంక్షన్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఇక 212 జీవో పరిధిలో లేని స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరుకు అవసరమైతే జీవోను సవరించి అయినా సమస్యను పరిష్కరించాలి.

### పార్ట్ టైం స్వీపర్లను ఆదుకోండి...

అయితే ఇది ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకుంటేనే సాధ్యమవుతుంది. ఈ చర్యతో ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ల కొరత కూడా తీరుతుంది. అలాగే ఎలాంటి పెన్షన్, ఇతర బెనిఫిట్స్ ఇవ్వకుండానే ఉద్యోగ విరమణ చేయించి ఖాళీ చేతులతో ఇంటికి పంపించిన స్వీపర్లపై కాస్తయినా కనికరం చూపి వారికి ఆర్థిక సహాయం చేయాలి. ఇప్పటికైనా వారి సమస్య పరిష్కారానికి ఉద్యోగ సంఘాలు చొరవ తీసుకోని వారికి అండగా నిలచి సమస్యను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళాలి. రాష్ట్రంలో వీఆర్ఏలకు రెగ్యులర్ స్కేల్, ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసి ఆ కుటుంబాల్లో వెలుగులు నింపిన గత ప్రభుత్వం తమ దయనీయ స్థితిని పట్టించుకోలేదు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా మానవీయ కోణంలో, సానుభూతితో పరిశీలించాలి. పార్ట్ టైం స్వీపర్లకు సత్వరం రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

### పార్ట్‌టైం ఉద్యోగులుగా గుర్తించడం సరికాదు...

**-కట్కూరి యాదగిరి, దివ్యాంగుడు, స్వీపర్, ఖాతా...**

రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు పూటలా 2018 వరకు 25 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేశాం. వెట్టిచాకిరీ చేయించుకుని రిటైర్‌మెంట్ దశలో రెగ్యులర్ చేయాల్సి వస్తుందని పార్ట్ టైం సిబ్బందిగా ముద్ర వేయడం న్యాయం కాదు. రోజుకు కేవలం రూ.150 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దినసరి కూలీలకు కూడా రూ.400 నుంచి 600 చెల్లిస్తున్నారు.

### ఇల్లు గడవడమే కష్టంగా ఉంది..

**-జంగిటి రాములు, దివ్యాంగుడు, స్వీపర్, నంగునూరు...**

ప్రభుత్వం ఇచ్చే రూ.5,200 లతో ఇల్లు గడవడమే కష్టంగా ఉంది. ఇంత వరకు సొంత ఇల్లు కట్టుకోలేదు. పిల్లల పెళ్లిళ్లు చేసేందుకు డబ్బులు లేని దీనావస్థలో ఉన్నాం. మాలో ఎక్కువ మంది దళితులు, బలహీన వర్గాల వారే ఉన్నారు. వికలాంగులు ఉన్నారు. అందుకే మా గోడు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యల పరిష్కారం కోసం ఒక్కసారి హైద్రాబాద్‌కు వెళ్లి వస్తే నెల జీతం ఖర్చుయిపోతుంది. సీఎం రేవంత్ రెడ్డి దయతలచి రెగ్యులర్ చేయాలి.

---

## నాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ఆదేశాలతో బడి బాట కార్యక్రమం...

వేములవాడ, మే,10, తెలంగాణ పత్రిక. వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యాశాఖ ఆదేశాలతో బడిబాట కార్యక్రమంలో భాగంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సభ్యులు మహిళా స్వయం సేవక సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొని పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరుగుదల గురించి విద్యార్థులకు వివిధ రకాల కృత్యాలు నేర్చుకోవడం, గణితం, సామాన్య శాస్త్రం పట్ల అవగాహన కల్పించడం వంటి అంశాలపై గురించి ప్రధానోపాధ్యాయులు వత్సల, ఉపాధ్యాయులు



ఉమాదేవి,రజిత,వినయ్ కుమార్ ,కమలాకర్ రెడ్డి,జ్యోతి, శైలజ

## వేములవాడ పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు





**- సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలి.**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

వేములవాడ, మే,10, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో, మరియు నాంపెల్లి దేవస్థానం, మిడ్ మ్యానేర్ డ్యామ్ తో పాటుగా , వేములవాడ బస్టాండ్ లలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో తనిఖీలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ మరియు ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బస్టాండ్లు,దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికూడే,పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి,ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలి.ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు.సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని, అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీసులు,ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలన్నారు.

## మిడ్ మానేర్ డ్యామ్ పై బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు...

**- సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని పోలీసులు,ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలి.**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.,.**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే 10)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం భారతదేశ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.శనివారం రోజున జిల్లాలోని వేములవాడ దేవస్థానం, నాంపెల్లి గుడి, మిడ్ మ్యానేర్ డ్యామ్, తో పాటుగా సిరిసిల్ల,వేములవాడ బస్టాండ్ లలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో తనిఖీలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ మరియు ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం.జరుగుతుందన్నారు.జిల్లాలోని బస్టాండ్లు,దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికూడే,పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి,ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలి.ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు.సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని,అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీసులు,ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశానికి బయలుదేరిన మండల ఉద్యమకారులు

మంగపేట, మే10(తెలంగాణ పత్రిక) ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం హనుమకొండ ప్రెస్ క్లబ్ నిర్వహించబడును ఈ కార్యక్రమం టి యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ , ఆధ్వర్యంలో జరుగును,టి యు ఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు మురారి బిక్షపతి పిలుపుమేరకు మంగపేట నుండి టిఆర్ఎస్ ఉద్యమకారుల మండల అధ్యక్షులు గాదె శ్రీనివాసచారి నాయకత్వంలో ప్రస్తుత పరిస్థితులు డిమాండ్లపై చర్చ గోష్టి నందు పాల్గొనుటకు ముఖ్య నాయకులతో సమాయత్తమై బయలుదేరడమైనది తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ రెండు నాటికి ఇప్పుడు ఉన్నటువంటి తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ ముందు కాంగ్రెస్ లో పెట్టిన మేనిఫెస్టో ప్రకారం ఉద్యమకారులకు కేటాయించిన 250 ఇంటి గజాల స్థలం 25 వేల పెంచిన అదేవిధంగా ఉద్యమకారులకు హెల్త్ కార్డు ఇవన్నీ మేనిఫెస్టోలో పెట్టిన సారాంశం ప్రకారంఆయన మేనిఫెస్టోలో పెట్టిన మాట ప్రకారం జూన్ 2 వ తారీకు వరకు ఉద్యమకారుల ఆశయం నెరవేర్చాలని కాంక్ష ఉద్యమకారులు ఈ రౌండ్ టేబుల్ సమావేశం అడుగడుగున ఉద్యమకారులు ఏదో ఒక కార్యక్రమం హక్కులు సాధించుకునే వరకు చేస్తూనే ఉంటాం మళ్లీ జూన్ 2వరకు ఉద్యమకారులకు అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని దీని సారాంశం తద్వారా జూన్ 2 తర్వాత మళ్లీ ఉద్యమకారుల ఉవ్వెత్తున భారీ ఐక్యవేదిక బహిరంగ సభ నిర్వహించడం కూడా జరగనున్నది.

# మళ్లీ పెరుగుతున్న గన్ కల్చర్?



నల్గొండ, ,: తెలంగాణలో గన్ కల్చర్ పెరుగుతోంది. ఇందుకు కారణాలు ఏమైనా.. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. దీంతో క్షేత్రస్థాయిలో పనిచేసే పోలీసులకు మళ్లీ ఆయుధాలు ఇవ్వాలనే అంశంపై ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారని పోలీస్ శాఖలో చర్చలు జరుగుతున్నా యి.దాదాపు పదేళ్ల కిందట సూర్యాపేట బస్టాండులో సిమీ ఉగ్రవాదులు ఇద్దరు పోలీసులను కాల్చి చంపేశారు. అప్పుడే పోలీసు లకు ఆయుధాలు ఇవ్వాలని భావించారు. కానీ అమలు కాలేదు. ఇటీవల హైదరాబాద్ నగరం అఫ్జల్‌గంజ్ ఘటనతో మళ్లీ అంశం తెరపైకి వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదం బలంగా ఉన్న సమయంలో.. ప్రభావిత ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు ఉండేవి. ఒకవేళ మావోయిస్టులు దాడి చేసినా.. సిబ్బంది ఆయుధాలతో ఎదుర్కొనేలా చర్యలు తీసుకున్నారు.గతంలో ఎస్సై, ఆపై స్థాయి అధికారుల వద్ద ఆయుధాలు ఉండేవి. స్టేషన్లలోనూ ఆయుధాలను అందుబాటులో ఉంచేవారు. అయితే.. వామపక్ష తీవ్రవాదం కాస్త తగ్గిన తర్వాత ఈ విధానానికి తెరదించారు. కేవ లం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఆ పైస్థాయి అధికారులకు మాత్రమే పిస్తోలు వంటి ఆయుధాలను ఇచ్చారు. సాయుధ సెంట్రీ పోస్టులను కూడా తీసేశా రు. కేవలం వాచ్ పేరుతో.. ఆయుధాలు లేని కానిస్టేబుళ్లే కాపలా విధులు నిర్వర్తిస్తున్నారు. తెలంగాణలో మావోయిస్టుల పెద్దగా లేని ప్రాంతాలు, పట్టణాలు, నగరాల్లోని పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది అం దరికీ ఆయుధాలు తొలగించారు. దీంతో ఎన్నో ఘటనలు జరిగాయి. కొందరు పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. 2009, 2010 సంవత్సరాల్లో ఉగ్రవాది వికారుద్దీన్ జరిపిన కాల్పుల్లో.. ఆయుధాలు లేని కారణంగా ఇద్దరు పోలీసులు చనిపోయారు. మరో ఐదుగురు గాయపడ్డారు.2014లో మరో ఘటన జరిగింది. నకిలీ నోట్ల కేసులో తనను పట్టుకోవడానికి వచ్చిన పోలీసులపై రౌడీషీటర్ ఎల్లం గౌడ్ కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఈశ్వరయ్య అనే కానిస్టేబుల్ చనిపోయారు. 2015 ఏప్రిల్ 2న సూర్యాపేట బస్టాండ్‌లో అస్లాం, ఎజాజుద్దీన్ అనే ఇద్దరు సిమీ ఉగ్రవాదులు.. కానిస్టేబుల్ మెట్టు లింగయ్య, హోంగార్డు కుమ్మరి మహేష్‌లను కాల్చి చంపారు. వారిని వెతుక్కుంటూ వెళ్లిన ఎస్సై సిద్దయ్య, కానిస్టేబుల్ నాగరాజులపై కాల్పులు జరిపి చంపేశారు.తాజాగా కర్ణాటకలోని బీదర్‌లో దోపిడీకి పాల్పడ్డ ఇద్దరు నిందితులు.. డబ్బు సంచులతో హైదరాబాద్ వచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్ వెళ్లేందుకు బస్సు ఎక్కడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో మరోసారి కాల్పులు జరిపారు. ఇటీవల నార్త్ ఇండియా నుంచి తెలంగాణలోకి విచ్చలవిడిగా గన్‌లు రవాణా అవుతున్నాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదం పొంచి ఉందనే హెచ్చరికలు ఉన్నాయి. ఈ పరిణామాలతో క్షేత్రస్థాయిలో పోలీసులకు కూడా ఆయుధాలు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని పోలీస్ శాఖ చర్చ జరుగుతోంది.

# వీర జవాన్ కు అశ్రునివాళి




## - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ మే 10: భారతదేశం పాకిస్తాన్ ల మధ్య జరుగుతున్న యుద్ధంలో శత్రు ముఖాలతో పోరాడిన గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తండాకు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీరమరణం పొందడంపై శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహము నుండి అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి జవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి దేశ ప్రజలందరూ అండగా ఉన్నారని ఆకుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు.మురళి నాయక్ వీరమరణం దేశానికి ఎంతో గర్వకారణమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్,పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరికోప్పుల సైదులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై సమీక్ష సమావేశం..

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి - భూసేకరణ పెండింగ్ పనులను వేగంతవంగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ మే 10:నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కింద భూసేకరణ పూర్తయినందున తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్ ప్రాజెక్టు పనులపై మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు.నెల్లికల్ లిఫ్టు ఇరిగేషన్ కు సంబంధించి పిఎన్ పూర్తయినందున బిల్లుల చెల్లింపును , తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. కాగా నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి భూసేకరణ పేపర్ నోటిఫికేషన్ ఇదివరకే జారీ చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన చెల్లింపులు చేయాల్సి ఉన్నందున వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అదేవిధంగా విద్యుత్ ఛార్జీలపై సైతం ఈ సమీక్ష సందర్భంగా సమీక్షించి సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.నిడమనూరు చెరువుకు నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ నుండి నీరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నిడమనూరు ట్యాంకుకు ఓటి ద్వారా నీళ్లు నింపేందుకు ప్రణాళిక రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి దున్నపోతుల గండి, పోతుల పాలెం, వీర్లపాలెం భూసేకరణ తో పాటు, రెండు లిఫ్టులకు ఇది వరకే ఎంజాయ్మెంట్ సర్వే పూర్తయినందున తదుపరి ప్రక్రియపై దృష్టి కేంద్రీకరించాలని ఆమె ఆదేశించారు.

అదేవిధంగా మిగిలిన లెఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిలు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలో పెండింగ్లో ఉన్న ఎత్తిపోతల పథకాల పనులను, భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, మిర్యాలగూడసబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇరిగేషన్ ఎస్. ఈ మల్లికార్జున్, ఈఈ కరుణాకర్, డిఈ కేశవ్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# నీటి కష్టాలకు చెక్..



హైదరాబాద్: ఎండాకాలం వచ్చిందంటే చాలు.. హైదరాబాద్ నగరంలో నీటి కష్టాలు మె?దలవుతాయి. హైటెక్ సిటీ నుంచి బస్తీల వరకు ఎక్కడ చూసినా వాటర్ ప్రాబ్లమే. స్లమ్ ఏరియాల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అక్కడ వారం, పది రోజులకు ఒకసారి కూడా నీళ్లు రావు. గ్రౌండ్ వాటర్ అడుగంటిపోవటంతో ప్రతిసారీ ఇదే పరిస్థితి ఎదురవుతుంది. మరో రెండు నెలల్లో సమ్మర్ మె?దలు కానుంది. దీంతో ఈసారి ఎటువంటి నీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని నగరవాసులు ఇప్పట్నుంచే టెన్షన్ పడుతున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఈసారి నీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మహానగరం దాహార్తిని తీర్చేందుకు గోదావరి జలాలను వాడుకోవాలని డిసైడ్ అయింది. 20 టీఎంసీల గోదావరి జలాలను నగరానికి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. గోదావరి రెండో దశ ప్రాజెక్టుకు వారంలో టెండర్లు పిలిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రూ. 7,360 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టనుండగా.. రానున్న 24 నెలల్లో పూర్తిచేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు మరో రెండ్రోజులు వెల్లడికానున్నాయి. గోదావరి నుంచి రెండో దశలో 15 టీఎంసీలు, మూడో దశలో 5 టీఎంసీలు నీటికి తీసుకురావాలని గతంలోనే నిర్ణయించారు. అయితే నగర తాగునీటి అవసరాలు భారీగా పెరిగిన నేపథ్యంలో రెండో దశలోనే 20 టీఎంసీలు తీసుకురావాలని తాజాగా డిసైడ్ అయ్యారు. హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చటంతో పాటుగా రేవంత్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టులో భాగంగా జంటజలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలు తీసుకురానున్నారు. మె?త్తం నగర ప్రజల తాగునీటి అవసరాలకు 30 టీఎంసీలు కేటాయించగా.. ప్రస్తుతం 10 టీఎంసీలు వినియోగించుకుంటున్నారు. మరో 20 టీఎంసీల నీటి తరలింపునకు తాజాగా ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం రోజుకు 550 ఎంజీడీల నీటిని నగరానికి సరఫరా చేస్తున్నారు. నగర ప్రజల అవసరాలకు ఇవి ఏమాత్రం సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రతిపాదించిన గోదావరి జలాలు తరలిస్తే.. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారం లభించనుంది.

## హైదరాబాద్ పాడ్ ట్యాక్సీ...!

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. కొన్నిసార్లు ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద గంటల తరబడి వెయిట్ చేయాల్సిన పరిస్థితి. కి.మీ మేర వాహనాలు బారలు తీరుతాయి. అలా ట్రాఫిక్‌లో చిక్కుకుపోవటం నరకంలా అనిపిస్తుంటుంది. దీంతో చాలా మంది మెట్రోలను ఆశ్రయిస్తున్నారు.మెట్రో ట్రైన్లలో నగరం ఓమూల నుంచి మరో మూలకు వెళ్లేవారు ఈజీగా ప్రయాణాలు సాగిస్తున్నారు. త్వరలో మరింత ఈజీగా ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జర్నీ చేయవచ్చు. నగర ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెడుతూ.. పాడ్ ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వం-మెట్రోరైల్ లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) భాగస్వామ్యంతో వీటిని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారుపాడ్ ట్యాక్సీలను పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్‌గా వ్యవహరిస్తుంటారు.




# రైతు బంధులో రాబందులు..?

ఖమ్మం: రియల్ ఎస్టేట్ వెంచర్లు, కోళ్ల ఫారాలు, ఇటుక బట్టీలు, రాళ్ల గుట్టలు, మట్టిదిబ్బలు, మట్టి క్వారీలు, వడ్ల మిల్లులు, కోల్డ్ స్టోరేజీలు, బీడుభూములు.. కావేవి రైతుబంధుకు అనర్హం అని కొందరు ఘనాపాటీలు నిరూపించారు. చక్కగా ఏళ్లకు ఏళ్లు ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం పొందారు. 'రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసి, వాటిని తీర్చలేక ఆగం కావొద్దు.. సాఫీగా సాగు చేసుకోవాలి..' అన్న సంకల్పంతో గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు చేసిం ది.తద్వారా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసింది. కానీ.. రాజకీయ నేతల 'అండ దండలు', అధికారుల 'సహాయ సహకారాల'తో కొందరు సాగులో లేని భూములకు పట్టాలు చేయించుకున్నారు. వారి ఖాతాల్లో సుమారు రూ. 10 కోట్లకు పైగా జమఅయింది. 'రైతుభరో సా' అమలు కోసం ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో వెలుగులోకి వస్తున్న ఇలాంటి వాస్తవాలు ఎన్నో.. రాష్ట్రప్రభు త్వం ఈనెల 26 నుంచి 'రైతుభరోసా' అమలు చేయనున్న నేపథ్యంలో వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికా రులు ఈ నెల16 నుంచి ఖమ్మం జిల్లావ్యాప్తంగా యోగ్యత ఉన్న భూముల గుర్తింపునకు సర్వే చేపడుతున్నారు. ఈ సర్వేలో రైతుబంధు అక్రమాలు కుప్ప లు తెప్పలుగా బయటపడుతున్నాయిఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా సాగుకు పనికి రాని సుమారు 15 వేల ఎకరాలకు పైగానే రైతుబంధు పథకం వర్తించినట్లు సర్వేలో తేలింది. జిల్లాకేంద్రం సమీపంలోని రఘునాథపాలెం, బల్లేపల్లి, వి.వెంకటాయపాలెం, ధంసలాపు రం, అల్లీపురం, కొదుమూరు, ప్రకాశ్‌నగర్, ఇల్లెందు రోడ్, శ్రీనివాసనగర్, ఖమ్మం రూరల్ ప్రాంతాల్లోనే సాగులో లేని 500 ఎకరాలకు పైగా ఈ పథకం వర్తించినట్లు సర్వేలో వెల్లడైంది.ఖమ్మం నగరానికి కూతవేటు దూరంలోని ధంసలాపురం ప్రాంతంలో సాగులో లేని సుమారు 250 ఎకరాలకు పథకం వర్తించినట్లు అధికా రులు సర్వేలో గుర్తించారు. ఖమ్మం నగరం రోజురోజకూ తన పరిధులను విస్తరించుకుంటున్న క్రమంలో శివారు గ్రామాల్లోని భూముల ధరలకు రెక్కలు వచ్చాయి.

# పెద్దోళ్ల 'శ్రమ'వారం!



**అక్కడ 70 ఏళ్లు పైబడిన వారంతా చీపుర్లు, చేటలు పట్టుకుని వీధులు ఊడ్వడం, చెత్త సేకరించడం విధిగా చేస్తున్నారు. ఒకటి, రెండు కాదు, పదేళ్లకి పైగా ఈ పనిలోనే వారంతా నిమగ్నమై ఉన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత దొరికిన తీరిక సమయాన్ని సమాజసేవ కోసం వెచ్చిస్తున్న ఈ పెద్దవాళ్లు భువనేశ్వర్ బాలాసోర్‌కి చెందినవారు. పరిసరాల పరిశుభ్రతపై సమావేశాలు నిర్వహించడం, అవగాహన**

తయారై ఎర్ర చొక్కా వేసుకుని కమ్యూనిటీ రూమ్‌కి చేరుకుంటారు. అక్కడికి అతని వయసువారే మరికొంతమంది వచ్చి చేరతారు. అందరు ఎర్రచొక్కాలతో సిద్ధమై అప్పటికే నిర్దేశించుకున్న ప్రాంతాన్ని శుభ్రం చేసేందుకు చీపుర్లు, చేటలతో బయలుదేరతారు. దారిలో కనిపించిన అడ్డంగా పెరిగిన తుప్పలు, పిచ్చి మొక్కలను నరుకుతూ రహదారి శుభ్రం చేస్తూ వెళ్లడం వాళ్ల పని. ప్రతి ఆదివారం రెండు గంటలు శ్రమపడుతున్న వీళ్లు పరిసరాల శుభ్రతపై పిల్లలకు,

సామగ్రిపెన్షన్ సొమ్ము నుండో, పొదుపు నుండో తీసి ఖర్చు పెడుతున్నారు. మొదట పది మందితో మొదలైన ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రస్తుతం 107మంది సభ్యులు ఉన్నారు. ఈ బృందం ఇప్పటివరకు 684వారాలు విరామం లేకుండా శ్రమించింది. పెద్దవారు చేస్తున్న కృషికి తమ వంతుగా పిల్లలు, మహిళలు, రోజు కూలీలు కూడా వీరితో చేయి కలుపుతున్నారు. 50 గ్రామాల్లో వీరి సేవలు విస్తరించాయి. స్కూళ్లు, కాలేజీలతో పాటు బీచ్‌లు, పూరీ ఆలయం, రామ్‌చండి, చంద్రభాగ వంటి 20 పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాలు, హాస్పటళ్లు వంటి జనరద్దీ ఎక్కువగా ఉండే చోట కూడా చీపుర్లతో ఊడుస్తున్నారు. ఇప్పటివరకు 40కి పైగా స్కూళ్లల్లో, ఇతర చోట్ల, 105కి పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారంటేనే వీరి కృషి అర్థం చేసుకోవచ్చు. ఈ సేవలు నచ్చి ఎవరైనా వీళ్లతో కలసి పనిచేయాలంటే నామమాత్రపు రుసుము రూ. 10 చెల్లిస్తే చాలని బృంద నాయకులు నిర్ణయించారు. అలా ఈ బృందంలో భాగమైన మాజీ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి శ్రీకంఠ పాండా ఇలా చెబుతున్నారు%ౌ% : 'నేను వీళ్ల నుండి చాలా స్ఫూర్తి పొందాను. రెండేళ్ల క్రితమే వీళ్లతో కలసి పనిచేయడం ప్రారంభించాను.

చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనసుకు ఎంతో హాయిగా ఉంటుంది. ఆకార్యక్రమంలో మనమే స్వయంగా భాగమైతే ఆ ఆనందమే వేరు' అంటున్నారు. పెద్దలంతా ఇంత బాధ్యతగా పర్యావరణంపై అవగాహన పెంచుతుంటే అది చూసిన స్థానికులు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మొదలుపెట్టారు. మార్కెట్లో వ్యాపారులు వృధాగా ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయడం మానేశారు. మార్కెట్‌కి వచ్చేవాళ్లు కూడా పాలిథీన్ కవర్లు ఎక్కడ

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/1/1/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001, Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110143

## ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



మంగపేట,మే10(తెలంగాణ పత్రిక) మండలం నర్సింహసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకుడు బెల్లి కుమార్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలు మాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చి 20వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేసిన ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్,జిల్లా నాయకులు తాటి కృష్ణ,తుమ్మ మల్లారెడ్డి,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, ములుగు జిల్లా,బి ఆర్ టి యు అధ్యక్షులు ఎస్.కె కుర్బన్ ఆలీ, మేడారం మాజీ డైరెక్టర్, చిలకమర్రి రాజేందర్, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్, మండల యూత్ నాయకులు గౌని రమేష్, మండల నాయకులు పూజారి శ్రీనివాస్, దంతానపల్లి నరేందర్, అల్లే జనార్దన్ ,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్, నర్సింహాసాగర్ గ్రామ యూత్ అధ్యక్షులు, పానుగంటి లవణ్ కుమార్ ,నర్సింహాసాగర్ గ్రామ నాయకులు, పోగు ఆదినారాయణ,అంతటి వెంకటేష్, జీగాట శ్రీనివాస్, నైనారాపు కేశవులు, కంద్ర వెంకటేశ్వర్లు, రేసు కుమార్,ఎంబటి సతీష్, ,తదితరులు పాల్గొన్నారు,

# రాత్రిదందా చేసుకోవాలంటే కాసులు ఇవ్వాల్సిందే

- స్టేషన్ లో కెమెరాల కోసమని రూ.40 వేల వసూలు
- డబ్బులిచ్చినా కూడా తహసీల్దార్ వద్ద బైండోవర్
- డబ్బుల కోసం హెటల్ కెమెరాల ధ్వంసం చేసిన ఎస్సై

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-10శాంతిభద్రతలపర్యవేక్షణకు నిజామాబాద్ పోలీసు కమిషనర్ గా రెండు నెలల క్రితం బాధ్యతలు స్వీకరించిన సాయిచైతన్య కఠినంగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రాత్రివేళ సంచారాన్ని తగ్గించాలని, అసాంఘిక శక్తులు, సంఘవిద్రోహులు, దొంగలు, సంచరించే సమయాన్ని కట్టడి చేయాలని భావించారు. అందులో భాగంగా నిజామాబాద్ నగరంలో ఆపరేషన్ టప్పా చబూత్ర నిర్వహించారు. అది సరిపోదని రాత్రివేళ వ్యాపార కార్యకలాపాలపై నియంత్రణ విధించారు. రాత్రి 10:30 గంటల తర్వాత దందాల బంద్ కు ఉపక్రమించారు. ఈ విషయంలో రాజకీయంగా ఒత్తిళ్ళు వచ్చినా కూడా వెనుకడుగు వేయలేదు. శాంతిభద్రతల విషయంలో ప్రధానంగా ప్రజలకు అసౌకర్యంగా మారినా రౌడిమూకలు, న్యూసెన్స్ కేసులు, డ్రంక్ డ్రైవ్ కేసులను జల్లెడ పట్టేందుకు రాత్రివేళ ఫుట్ పెట్రోలింగ్ తో పాటు కమ్యూనిటీ పోలీసింగ్ ను అమలు చేస్తున్నారు.కానీ ఇదే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ కొందరు పోలీసులు దందాలకు అనుమతివ్వాలంటే కాసుల బేరానికి తెరలేపారు. ఎక్కడ పోలీసు బాసుకు తెలిస్తే తమ గుట్టురట్టవుతుందని వారిపై బలప్రయోగం చేస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని ఒక హెటల్ యజమానికి స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో రాత్రి 10 గంటల తర్వాత బంద్ చేయాలని కొన్ని రోజుల క్రితం వార్నింగ్ ఇచ్చాడు. రాత్రివేళనే తన గిరాకీ అని హెటల్ యజమాని ఎస్సైతో కాలబేరానికి వచ్చాడు. పోలీస్ స్టేషన్ లో సీసీ కెమెరాలు పెట్టించాలని పురమాయించాడు. తాను చిన్న హెటల్ యజమాని అని ఇచ్చుకోలేనని బ్రతిమాలడంతో కనీసం 55 ఇన్చుల టీవీని కొనివ్వాలని డిమాండ్ చేశాడు. చివరకు స్వయంగా పోలీస్ స్టేషన్ లోనే హెటల్ యజమాని నుంచి రూ.40 వేల నగదును ఇచ్చుకున్నాడు. డబ్బులు తీసుకున్న తర్వాత కొన్ని రోజుల పాటు హెటల్ వైపు కన్నెత్తి చూడలేదు. హెటల్ ముందు భాగంలో లైట్లు నిలిపివేసి వెనుక నుంచి హెటల్ ను తెరిచి బిర్యానీ అమ్ముకున్నాడు యజమాని. కానీ అధికారులకు నగరంలో హెటళ్ల దందా గురించి తెలియడంతో యజమానిని తహసీల్దార్ బైండోవర్ చేశాడు. తాను డబ్బులు ఇచ్చినా వేదింపులు ఏమిటని అడుగలేని పరిస్థితిలో ఎస్సైకి తన దందాకు సహకరించాలని మొరపెట్టుకున్నాడు. ఈసారి ఏకంగా హెటల్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను రాత్రిపూట పెట్రోలింగ్ వేళ ఎస్సై స్వయంగా విరగొట్టాడని బాధితుడు వాపోతున్నాడు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య



నిక్కచ్చిగా ఉంటూ శాంతిభద్రతల పర్యవేక్షణకు రాజీపడకుండా పని చేస్తుంటే కొందరు మాత్రం రాత్రిపూట జరిగే దందాలలోనూ కాసుల వేటను మొదలుపెట్టారు. హెటళ్ళు, బెల్టుషాప్ లు ముఖ్యంగా బిర్యానీ హెటళ్ళను టార్గెట్ చేశాడు. మరికొందరు తమ ఏరియాలో లిక్కర్ అమ్మే వారు వారానికే మామూళ్ళు ఇవ్వాలని బేరాలతో దందాలను కొనసాగిస్తున్నారు. రాత్రిపూట పెట్రోలింగ్ చేసేది తామే కాబట్టి బ్యాక్ డోర్ లో దందాలు చేసుకోవాలని బేరసారాలను సాగిస్తుండడం పోలీసు శాఖకు మచ్చతెచ్చేలా ఉంది. ఈ విషయంపై పోలీసు కమిషనర్ నిఘా వర్గాల ద్వారా వివరాలు తెలుసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని పోలీసు శాఖపై ప్రజలకు 3 నమ్మకాన్ని నిలబెట్టాలని కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేసే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 10) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు గ్రామాల్లో ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం గుండన్నపల్లిలో 8 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అలాగే స్తంభం పల్లి గ్రామంలో ఎండోమెంట్ ఆద్వర్యం లో నిర్మించబోయే సుగ్రీవ ఆలయ నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి సంబంధిత మంత్రితో మాట్లాడి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తానని అన్నారు. అనంతరం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో కన్నం ప్రభాకర్ జీవనోపాధి కోసం 50000 చెక్కులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రతి వాడకు సిసి రహదారి నిర్మాణమే లక్ష్యంగా మండలంలో అనేక గ్రామాల్లో మూడు కోట్ల 10 లక్షల తో. సిసి రహదారులు మంజూరు చేశామని అలాగే కొండపోచమ్మ ఆలయనికి దారి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రాగానే 50 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టామని తెలిపారు అలాగే మండల కేంద్రంలోని మాడల్ స్కూలుకు గత ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా పోయలేదని బోయినిపల్లి కోదురుపాక వెళ్లే డబుల్ రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు 25 లక్షల తో సీసీ రోడ్డు రహదారి నిర్మాణం చేశామని గుర్తు చేశారు. సి ఆర్ ఆర్ గ్రాంట్ ఎస్సీ. ఎస్ టి. సబ్ ప్లాన్ ద్వారా బోయినిపల్లి మండలానికి ఒక కోటి 60 లక్షలు మంజూరు చేశామని ఈ నిధులతో మండలంలోని 23 గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం త్వరలో చేపడతామని తెలిపారు గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు అక్కడ ఉన్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించి దగ్గరికి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ.అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, సేస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొడగాని వెంకటేష్, మాజీ ఎంపిటిసి



అక్కనపల్లి ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్. మండల కాంగ్రెస్ నాయకులు సంబలక్ష్మి రాజం. ఏనుగుల కనకయ్య మమ్మద్ కొప్పుల నగేష్.రాజేష్. ప్రవీణ్ గోపాల్. సువిన్. కైలాసం మెరుపుల మహేష్. మధు లక్ష్మణ్. నాగుల వంశీ రాజు. స్వామి. అజయ్.రమేష్. వెంకటేష్. మైపాల్ రెడ్డి. పిట్టల రమేష్. నల్లమోహన్. రఫీ ఖాన్.మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## చికిత్స పొందుతున్న రామ్ రాజును పరమర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట మే 10 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ నాయకుడు తుమ్మలపల్లి మహేందర్ సోదరుడు తుమ్మలపల్లి రామరాజు విద్యుత్ అగాథంతో గాయపడి హనుమకొండలోని హాజర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. గాయాలు తీవ్రంగా ఉండడంతో హాజర ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు రామరాజుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు తాను అండగా నిలబడతానని ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు మాజీ ఎమ్మెల్యే వెంటా మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, టిఆర్ఎస్ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షుడు యార శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఆర్మూర్‌లో వివాహిత అనుమానాస్పద మృతి..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్)(తెలంగాణ పత్రిక)మే:-10ఆర్మూర్ మున్సిపల్ 7వ వార్డుపరిధిలోని తిరుమల కాలనీలో శనివారం ఉదయంమహిళ ఆకుల లావణ్య (28) అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది. స్థానికులు, ఆర్మూర్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆకులప్రవీణ్ 9 సంవత్సరాల కిందట జక్రాన్ పల్లి మండలకేంద్రానికి చెందిన లావణ్య ను వివాహం చేసుకున్నారు. వీరిద్దరికీ ముగ్గురు సంతానం కాగా..వారిలో కుమార్తెలు అక్షయ, అద్వైత లు కాగా, చిన్నకుమారుడు నిహాల్ లు ఉన్నారు. ఆకుల లావణ్య కు చెందిన మామ బుచ్చన్న గత కొన్ని సంవత్సరాల కిందట రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టి గృహం నిర్మించిన విషయంలో ఆర్థికంగా వీరి కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటుంది.రియల్ ఎస్టేట్ రంగ వ్యాపారులతో ఈ ఆర్థికలావాదేవీలపై తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది. ఇదే



విషయంలో మృతురాలు వివాహిత అయిన ఆకుల లావణ్య ఆమె మామ బుచ్చన్న బైక్ పై వెళ్ళింది. ఈ విషయంపై ఆకుల లావణ్యకు ఆమె భర్త ప్రవీణ్ తో గొడవ జరిగినట్లు స్థానికులుచెబుతున్నారు.శనివారం ఉదయం వారింట్లో మృతురాలు ఆకుల లావణ్య గొంతు కోసి ఆ బెడ్ రూమ్ లోని బెడ్ షీట్ లో ఆమె మృతదేహాన్ని చుట్టి ఉంచినట్లు స్థానికులు పోలీసులు గుర్తించారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలతో పాటు ఒక కుమారుడు ఉన్నారు. మృతి చెందిన ఈ వివాహిత ఆకుల లావణ్య మృతికి ఆర్థిక కారణాలు కారణమా..! లేక వివాహేతర సంబంధాలు కారణమా..? అనే విషయాలు పూర్తిగా తెలియాల్సి ఉంది. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని తిరుమల కాలనీకి చెందిన స్థానికులు ఈ వివాహిత మృతికి ఆమె భర్త ఆకుల ప్రవీణ్ కారణమై ఉంటాడని గుసగుసలాడుతున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, ఎస్సై రమేష్ పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. మృతురాలి బంధువుల, స్థానికుల సమాచారం మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి...





- సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు

పినపాక, మే 10(తెలంగాణ పత్రిక)బి టి పి ఎస్. 14 16టైర్స్ అసోసియేషన్, హెూండా షోరూం, హీరో షోరూం, జీవి మాల్, ఆర్ టి సి పలు ప్రైవేట్. ప్రభుత్వ.రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని. సిఐటియు జిల్లానాయకులు సత్రపల్లి సాంబశివరావు. కార్మికులు పనిచేసే పని వద్ద వారితో మాట్లాడుతూ సమ్మె నోటీసులు యాజమాన్యాలకు ఇస్తూ మే 20 న కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సి ఐ టి యు ఈ సమ్మెకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం నిసిగ్గుగా ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తున్నది ప్రజలను మతముస్కులో ముంచి ప్రజలపై అధిక బారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాచి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడలను తీసుకొచ్చిందని వెంటనే లేబర్ కోడులను విరమించుకోవాలని లేనిచో ప్రభుత్వము. దేశంలో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని. ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేస్తున్న మే 20 సార్వత్రిక సమ్మెను పారిశ్రామిక కార్మికులు అసంఘటిత కార్మికులు రైతాంగము వ్యవసాయ కూలీలు సమస్త పేద ప్రజానీకం పాల్గొని జయప్రదం. చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో హేమంత్ రావ్. బిటిపిఎస్ సంఘం ఉపాధ్యక్షులు ఎగ్గడి రవి . బిక్షపతి. శ్రీను. రమేష్. లారీ అసోసియేషన్ డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్. సాంబయ్య.సతీష్. హెూండా హీరో షోరూం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తున్నారా, తల్లిదండ్రులు జర జాగ్రత్త

- ఇద్దరు వేర్వేరు మైనర్ కొడుకులకు వాహనాలు ఇచ్చిన తండ్రులపై కేసులు నమోదు.
- మొదటిసారి కౌన్సిలింగ్ చేసి విడిచిపెట్టిన తర్వాత మళ్లీ - నిర్లక్ష్యంగా నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తాం.
- డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 10 :-ఆదిలాబాద్ టూ టౌన్ లో ఒక కేసు, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులను నమోదు చేస్తాం.మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారు లేదా ప్రమాదాలను గురి చేస్తున్నారు.గతవారం జిల్లా వ్యాప్తంగా 295 మైనర్ లు నడిపిన వాహనాలను వారం రోజులపాటు తాత్కాలికంగా జప్తు చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందజేసిన తర్వాత నిన్న రాత్రి ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఇద్దరు మైనర్లకు వాహనాలు ఇచ్చిన తండ్రులపై వేరువేరుగా రెండు కేసులు నమోదు చేయబడ్డాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాలలో ఆదిలాబాద్ టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు 17 సంవత్సరాల మైనర్ యువకునికి తండ్రి వేణుగోపాల్ పై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో 125 బిఎన్ఎస్ సెక్షన్ ప్రకారం క్రైమ్ నెంబర్ 224/25 తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు నర్సయ్య, తన కొడుకు 12 సంవత్సరాల వ్యక్తికి వాహనాన్ని ఇచ్చి నందున పొచ్చర గ్రామం వద్ద వాహనాన్ని సీజ్ చేసి ఇచ్చిన తండ్రి నరసయ్య పై 125 బి ఎన్ ఎస్ సెక్షన్ ప్రకారం క్రైమ్ నెంబర్ 138/25తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిర్లక్ష్యం వహించిన, నిబంధన అతిక్రమించి మైనర్లకు వాహనాలను ఇచ్చి న తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అదేవిధంగా ప్రమాదాలకు గురి చేస్తున్నారని విషయాన్ని గమనించి తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా ఉండాలని సూచించారు. మైనర్లు అర్హత వచ్చేంతవరకు ఆగి వాహన లైసెన్స్ ను పొందిన తర్వాత వాహనాలు నడపాలని లేనియెడల తల్లిదండ్రులపై అనవసరంగా కేసులు నమోదు అవుతున్నాయి అనే విషయాన్ని గ్రహించాలని సూచించారు.

# వీరుడా నీ త్యాగాన్ని వృధా కానివ్వం

**- నేటి యువతరం దేశ రక్షణ కోసం సైన్యంపై నిలవాలి ....**

**- భారతదేశం జోలికి వస్తే భారతీయులు సైతం ఓ మిస్సయిల్లా మారాలి...**





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 10 :-అమర వీర జవాన్ మురళి నాయక్ కు నివాళులు అర్పించిన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్:యుద్ధం ఎప్పుడూ వచ్చిన దాన్ని 'ఢీ' కొట్టడానికి దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా యువత ముందు వరుసలో ఉండాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు పిలుపునిచ్చారు.శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలో వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రమూకలతో వీరోచితంగా పోరాడి అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.అనంతరం 2నిమిషాల మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు.యుద్ధమే వస్తే నేను సైతం తుపాకీ పట్టి రణరంగంలో ఉండి పోరాడుతానని స్పష్టం చేశారు.దేశం కోసం అమరుడైన జవాన్ మురళి నాయక్ త్యాగం వృధా పోదని అన్నారు.మురళి నాయక్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని, దేశ రక్షణ కోసం పాటు పడలన్నారు.యావత్ దేశం,తెలంగాణ రాష్ట్రం భారత సైనిక దళాలకు పూర్తిగా అండగా ఉంటుందని తెలిపారు.మురళి నాయక్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మాజీ జవానులు డాకురే శత్రుఘన్, నరోటి వినాయక్ లను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,వెడ్మ ఫౌండేషన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు,యువతి,యువకులు పాల్గొన్నారు.

# మహిళ పై సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి, మహిళను లైంగిక వేదింపులకు గురి చేసిన వ్యక్తి అరెస్ట్

**- వ్యక్తిని విజిలెన్స్ కి పట్టించాడని కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మహిళను వేధింపులకు గురి చేసిన వ్యక్తి.**

**- వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 10 :-ఆదిలాబాద్ సైబర్ క్రైమ్ బృందం సహాయం తో, ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసు సిబ్బంది పంజాబ్ నుండి తీసుకువచ్చి అరెస్ట్ చేశారు.వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విచారణఆదిలాబాద్ పట్టణానికి చెందిన మహిళ బంధువులు పంజాబ్ లో నివసిస్తున్నారు. కొన్ని అవసరాలు నిమిత్తం అమృత్సర్ కు చెందిన ఒక అసిస్టెంట్ ట్రెజరర్ మునీష్ కుమార్ అనే వ్యక్తిని సంప్రదించగా, అసిస్టెంట్ ట్రెజరర్ నిరాకరించిన కారణంగా అతనిని మహిళ తరపు బంధువులు విజిలెన్స్ అధికారులకు పట్టించడం జరిగింది. ఈ కారణంగా వారిపై కక్షసాధింపు చర్యలలో భాగంగా మునీష్ కుమార్ అనే నిందితుడు ఆదిలాబాద్ కు చెందిన మహిళపై ఫేక్ ఫేస్బుక్ ఐడి ని క్రియేట్ చేసి ఫేస్బుక్ నందు మహిళ యొక్క చిత్రాలను మార్ఫింగ్ చేసి, ఫేస్బుక్ నందు ఉంచి లైంగిక వేధింపులకు గురి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కారణంగా ఆదిలాబాద్ సైబర్ క్రైమ్ బృందం సహకారంతో, ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది నిందితున్ని గుర్తించి అమృత్సర్ నుండి ఆదిలాబాద్ కు తీసుకువచ్చి ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడు అసిస్టెంట్ ట్రెజరర్ మునీష్ కుమార్ పై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. మహిళపై లైంగిక వేధింపులకు గురి చేసినందున నిందితున్ని పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు.

# బీరప్ప స్వామి దేవాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట మే 10 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలో కురుమ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన బీరప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని బీరప్ప స్వామి దేవాలయాన్ని ప్రారంభించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి. మాధవరెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ . బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస రెడ్డి . చుక్క రమేష్ యూత్ నాయకులు శివాజీ . భరత్ కురుమ సంఘ%శీ% నాయకులు. భక్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ కు గురై చికిత్స పొందుతున్న రామ్ రాజును పరామర్శించిన

**- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్**



నర్సంపేట మే 10 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకుడు తుమ్మలపల్లి మహేందర్ సోదరుడు తుమ్మలపల్లి రామరాజు విద్యుత్ షాక్ తో గాయపడి హనుమకొండలోని హౌజర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పరామర్శించారు. గాయాలు తీవ్రంగా ఉండడంతో హౌజర ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు రామరాజుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు తాను అండగా నిలబడతానని ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ వెంటా, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, హన్మకొండ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు బుస్స మల్లేశం , తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి , ఎన్నారై విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు..

**- రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం**





పరకాల నియోజకవర్గం మే 10 (తెలంగాణ పత్రిక)గీసుకొండ గ్రామంలో దౌడు కట్టయ్య మనుగొండ గ్రామంలో గుర్రపు రమేష్ చనిపోయిన విషయం తెలుసుకొని ఈ రెండు కుటుంబాలను పరామర్శించి ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి 5,000 వేల చొప్పున రెండు కుటుంబాలకు 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన మండల నాయకులు అల్లం మర్రెడ్డి జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్ ఈ కార్యక్రమంలో కోలా కుమారస్వామి పొగాకు బిక్షపతి దౌడు బాబు సునీల్ రాజేష్ మేకల బాబు ఇనుముల ప్రభాకర్ కోట ఐలయ్య ప్రకాష్ దౌడు ప్రకాష్ దౌడు రాంబాబు మేకల అనిల్ ఇనుముల గాంధీ వరిగల యాకుబ్ చాపర్తి వరుణ్ ఎంబాడి పరమేష్ అనబోయిన సాంబయ్య గుర్రపు నర్సింహా స్వామి ఎంబాడి చిన్న శంకర్ తదితరులు పాల్గొన్నారు

# యువత క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎస్ఐరవీందర్ నాయక్**



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 10నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నర్సయ్య గూడెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును శనివారం స్థానిక ఎస్ ఐ రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీరానికి దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న అంబేద్కర్ యూత్ ను ఎస్ఐ రవీందర్ నాయక్ అభినందించారు.కార్యక్రమంలో అలక సైదిరెడ్డి,నూకల సందీప్ రెడ్డి,మన్నెం దుర్గారావు,బొరిగొర్ల ఉపేందర్,కంపసాటి కృష్ణ,నాగరాజు,మలిగిరెడ్డి మల్లారెడ్డి,కంభం భగవంత రెడ్డి,ఉదయ్ సింహారెడ్డి,మన్నెం సతీష్,మన్నెం వెంకన్న,నన్నేపంగ శ్రీను,బిక్షం,సందీప్,నాగరాజు,సైదులు నాయుడు,యారవ సురేష్,చారి,ధనుష్,ఉదయ్,చందు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# "పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపు" పై సంబంధిత అధికారులకు మరియు ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమం



కొత్తగూడెం టౌన్ మే 10 ( తెలంగాణ పత్రిక) డైరక్టర్ (పా) %ఒ% పి%ఒ%పి శ్రీ కే.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జీఎం(హెచ్ఆర్డి) జి.రఘుపతి ఆధ్వర్యంలో "పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపు" గురించి అవగాహన కల్పించుట కొరకు కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు మరియు ఇల్లందు ఏరియాల అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధికారులకు మరియు సిబ్బందికి 10.05.2025, శనివారం నాడు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా, విశాఖపట్నం ప్రొఫెసర్ వి.పార్వతీశం వారి చే ఒక్క రోజు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ తరగతులలో శిక్షణా కార్యక్రమం లో హిందూస్థాన్ అకాడమీ ఆఫ్ లా, విశాఖపట్నం ప్రొఫెసర్ వి.పార్వతీశం సెక్షన్4(1) ప్రకారం మహిళలు తమ పని ప్రదేశాలలో ఎదుర్కొనే లైంగిక వేదింపులు నివారణ మరియు పరిష్కారం మొదలగు అంశాలపై సంబంధించిన అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేస్ స్టడీస్ రూపం లో వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డి డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు, కొత్తగూడెం రీజియన్ లోని అంతర్గత ఫిర్యాదుల కమిటీ అధికారులు మరియు సిబ్బంది, హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ కే.సందీప్ లు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి

**- టిజెయు మోటకొండూరు మండల అధ్యక్షులు గట్టికొప్పుల శ్రీనివాస్**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 10రాష్ట్ర ప్రభుత్వం ఐటీవల నిరుద్యోగుల కోసం ఉపాధి అవకాశం పెంచడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి మోటకొండూరు మండల అధ్యక్షులు గట్టికొప్పుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ...ఎలాంటి జీతభత్యాలు లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని కోరారు.

# మందమర్రి 11వ మహాసభను విజయవంతం చేయండి



మందమర్రి టౌన్ మే 10 (తెలంగాణ పత్రిక) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మందమర్రి 11వ మహాసభను జయప్రదం చేయండి..ఈనెల 18వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ మందమర్రి పట్టణ 11వ మహాసభను విజయవంతం చేయాలని ఈరోజు స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి.. కామెర దుర్గారాజ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాధుని సుదర్శన్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ దున్నేవాడికే భూమిని అను నినాదంతో పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ముఖ్యపాత్ర పోషించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ.. మందమర్రి ప్రాంతంలో నాడు దొరల భూస్వాములు వారి అనుచరులు గుండాలు ప్రజలను కట్టు బానిసలుగా చేసి చిత్రహింసల గురి చేసినటువంటి సమయంలో కామ్రేడ్.. వి టి అబ్రహం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉంది. ఈ కార్యక్రమంలో బండారి రాజేశం బియ్యాల పద్మ ఆంటోని దినేష్, ఆర్ జనార్దన్. ఉప్పులేటి తిరుపతి.. సుంకర శ్రీనివాస్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,10(తెలంగాణ పత్రిక):శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో కనులపండుగగా పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. డప్పు చప్పులతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు, ఆలయ కమిటీ నిర్వాహకులుఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ,పెద్దమ్మతల్లి వారి ఆశీస్సులు, దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కొప్పుల గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయం..కొప్పుల పెద్ద గ్రామం.. ఈ గ్రామాభివృద్ధికి అన్ని విధాలా నా సహకారం ఉంటుందని అన్నారు.అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# జగిత్యాల అర్బన్ ఎంఈఓగా చంద్రకళ



మే 10 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల అర్బన్ మండల నూతన విద్యాధికారిణిగా చంద్రకళ నియమితులయ్యారు. ఇప్పటివరకు పనిచేసిన భూమయ్య గత నెల 30 న పదవీ విరమణ చేయడంతో ఖాళీ అయిన నేపథ్యంలో చంద్రకళ ను నియమించారు. ఎంఈఓ చంద్రకళ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నీ క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయ రజితోత్సవ వేడుకలు



ఆలయ రజిత ఉత్సవ వేడుకలకు హాజరైన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన జరిగిందని అలాగే స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు

మందమర్రి టౌన్ మే 10 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణ అంగడి బజార్ లోని శ్రీశ్రీశ్రీ శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయ రజితోత్సవ వేడుకలు. మందమర్రి పట్టణంలోని అంగడి బజార్ లో గల శ్రీ శ్రీ శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయ 25వ వార్షికోత్సవ ఉత్సవాలను శుక్రవారం నుండి శనివారం వరకు అత్యంత వైభవంగ నిర్వహిస్తున్నామని ఆలయ అర్చకులు దిలీప్ శుక్ల శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ శివ కేశవ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయం యొక్క 25 వార్షికోత్సవ వేడుకలను ఈ నెల 9వ తేదీ నుంచి పదవ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని ప్రతిరోజు ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అనంతరం మహా అన్నప్రసాద్ వితరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈనాటి

# ప్రతి మహిళ సంఘ అభివృద్ధికి తోడ్పడాలి



నర్సంపేట మే 10 (తెలంగాణ పత్రిక) లింగాలశ్రీదేవి స్థానిక నర్సంపేట పట్టణం యందు నెహ్రూ నగర్ 8వ వార్డు నందు కళాభారతి మహిళా పొదుపు సంఘం నెహ్రూ నగర్ కార్యాలయం ఆధ్వర్యంలో అధ్యక్షులు మైస వసంతకుమారి 31వ వార్షిక మహోత్సవం నిర్వహించగా సభ్యులు 592 మంది మహిళలు ఉండగా ముఖ్య అతిథులుగా సమితి అధ్యక్షులు లింగాల శ్రీదేవి ఉపాధ్యక్షులు పోపు రమాదేవిలు పాల్గొనగా సక్సతి సాగర సంగం సృష్టికర్తలు శశి రాజా గోపాలన్ కీర్తిశేషులు శ్రీమతి డిపి ఇందిరా కీర్తిశేషులు డిపి వసుంధర ఇలా చిత్రపటాలకు పుష్పాలు టెంకాయలు జ్యోతులు వెలిగిస్తూ సక్సతి సహకార పాటతో ప్రతి మహిళ యందు పొదుపు చైతన్యం వెలుగుపరుస్తూ గతంలో చనిపోయిన సభ్యులకు ఒక నిమిషం మౌనం పాటించగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంఘంలో ప్రతి మహిళ సభ్యురాలు పొదుపు అప్పులు, సకాలంలో నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణ పద్దతిలో సంఘానికి చెల్లిస్తూ సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అప్పు తీసుకున్న మహిళతో నలుగురు సభ్యులు పూర్తి బాధ్యతగా అప్పు సంఘానికి చెల్లె విధంగా చూస్తూ నియమ నిబంధనలు గుర్తు చేశారు సంఘంలో మార్గదర్శకులుగా 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని రావుల సుశీల గుర్రపు అరుణకు సమితి నుండి సంఘం లావాదేవీలు సరి చేయగా అధ్యక్షులు పాలకవర్గం చేతుల మీదుగా శాలువా పుష్పగుచ్ఛలతో సన్మానిస్తూ నగదు అప్పజెప్పడం జరిగింది తదుపరి ఎన్నికల అధికారి వలస శారద సమక్షంలో ఎన్నికలు నిర్వహించగా ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఆవుల విజయలక్ష్మి ఉపాధ్యక్షులుగా కాజీపేట అనిత ఎన్నుకోబడడం అభినందిస్తూ సంఘంలో రెండు కోట్ల 50 లక్షల 25 వేల 322 రూపాయల సంఘనిధిగా ఉండగా సభ్యులను అభినందిస్తూ సంఘం ముందు ముందు ఇంకా అభివృద్ధి బాటలో ఉండాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మైస వసంత కుమారి ఆవుల విజయలక్ష్మి కాజీపేట అనిత బండారి అనిత మంద అనిత ఆకారి మంజుల ముత్యం కవిత ధాన్యం పద్మావతి దూలం సుజాత కొత్త సింధార చట్టబోయిన సరిత ఘనకుల మల్లెల సుభాషిని వంగపండ్ల కృష్ణవేణి అతిథులుగా ఇతర సంఘాల అధ్యక్షులు ఘనకుల శ్రీదేవి రమాదేవి శారదా తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి పాఠశాల కొత్తగూడెం ఎస్ ఎస్ సి టాపర్ విద్యార్థులను అభినందించిన - డైరెక్టర్ పి ఏడబ్ల్యూ



కొత్తగూడెం టౌన్ మే 10 ( తెలంగాణ పత్రిక) సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెంలో చదువుతూ టాపర్ గా, నిలిచిన ఐదుగురు ఎస్ ఎస్ సి విద్యార్థులను సింగరేణి డైరెక్టర్ పి ఏ%ఽ%డబ్ల్యూ మరియు, సొసైటీ అధ్యక్షులు శ్రీ కే. వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సందర్భంగా సింగరేణి 9 స్కూల్లో ఎస్ ఎస్ సి చదివిన 500 మంది విద్యార్థులలో, 53 మంది విద్యార్థులకి 500 పైగా మార్కులు సాధించారు, అని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్ వివరించారు. కుమారి కే. అక్షిత ఎస్ఐసి -2 సింగరేణి పాఠశాలలో అన్ని పాఠశాలల్లో కల్లా అత్యధిక మార్కు సాధించి మొదటి స్థానంలో నిలిచింది అని వివరించడం జరిగింది. కొత్తగూడెం పాఠశాల విద్యార్థులలో ఎస్కే ఆలియా తస్నీర్, సనా, విశాల్, యువన్ మరియు వర్షన్ విద్యార్థులను అభినందించారు. వారి ఉన్నత చదువులకు ఆశీర్వదించడం జరిగింది. రాబోయే 2025–2026 ఎకడమిక్ ఇయర్లో సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ ఫలితములు సాధించాలని అందుకు ప్రణాళిక చేయాలని డైరెక్టర్ పిఏ%ఽ%డబ్ల్యూ గారు ఎస్సిఇఎస్ సెక్రెటరీ ని ఆదేశించడం జరిగింది. పాఠశాలల్లోని బోధన సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ విద్య అందించాలని కోరడం జరిగింది. యాజమాన్యం తరుపున సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని మన సి%ఽ%ఎండీ విద్యకు అత్యుత్తమ ప్రాధాన్యం ఇస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ జి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శ్రీ కే సునీల్ కుమార్, ఎస్టేట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ పిఏ%ఽ% డబ్ల్యూ సుశీల్ కుమార్, సింగరేణి కొత్తగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సాయి సుజాత, సీనియర్ ఉపాధ్యాయుడు శ్రీ డి ప్రతాప్ పూల్ సింగ్ పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో పివి రావు జయంతి వేడుకలు



కార్యక్రమంలో సామాజికవేత్త అరెటి బాల్ రాజు జిల్లా కో కన్వీనర్ మల్యాల రాజ్ వీర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏగదండి స్వామి నర్సాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మండల అధ్యక్షులు లక్కంబాబు ముఖ్య నాయకులు దోసల మధు దోసల శంకర్ నాందేడ్ అనిల్ కుమార్ తుమ్మల మల్లయ్య నాందేడ్ మనోజ్ కుమార్ కదారి రాజు తదితరులు పాల్గొన్నారు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 10 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కీర్తిశేషులు పివి రావు 73 వ జయంతి వేడుకలను జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ షెడ్యూల్డు కులాల వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడును స్థాపించి మహోద్యమాన్ని నిర్మించి ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్దం అంటూ సుప్రీం కోర్టులో కేసు వేసి కొట్టి వేయించిన ధీరుడు పి వి రావు తనకు గుండె శస్త్ర చికిత్స జరిగిన కొద్దిరోజులకే వైద్యులు విశ్రాంతి అవసరం అని చెప్పినప్పటికి అప్పటి యూపీఏ ప్రభుత్వం పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టే ఆలోచనలో ఉందని తెలిసి ఢిల్లీకి వెళ్లి ఢిల్లీ లోనే జాతి కోసం ప్రాణాలు విడిచిన త్యాగమూర్తి తన జీవిత పర్యంతం బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గాన్ని వీడక భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచిన పి వి రావు ఆశాయ సాధనలో ప్రతి ఒక్కరం నడవాలని పిలుపునిచ్చారు ఈ

# ఉచిత విద్యుత్ బిల్లులు ప్రభుత్వం చెల్లించాలి




మందమర్రి టౌన్ మే 10 (తెలంగాణ పత్రిక) పైళ్ళ ఆశయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ సమావేశం గంగరాజుల రామచంద్రం అధ్యక్షతన సింగరేణి గ్రౌండ్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 2 ప్రకారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్ రజక, నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్లు అందిస్తున్నారు. ఈ పథకానికి సంబంధించి సుమారు రూ:172 కోట్లు కరెంట్ బిల్లుల సబ్సిడీ విద్యుత్ శాఖకు ప్రభుత్వం అందించకుండా నిర్లక్ష్యం చేస్తుందని వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించి వృత్తి దారులపై భారం తగ్గించి విద్యుత్ అధికారులు వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు చేసిన అర్హత కలిగిన రజకుల యువకులకు రుణాలు అందించాలని, గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ ద్వారా మంజూరైన 141 మోడల్ ధోబి ఘాట్ల నిర్మాణం ప్రభుత్వం నిలుపుదల చేసిందని వెంటనే పునరుద్ధరించాలని తెలిపారు. రజకులపై జరిగే సామాజిక దాడులు, దౌర్జన్యాలు, అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష/ కార్యదర్శులు తంగేళ్లపల్లి వెంకటేష్ పాయిరాల రాములు మాట్లాడుతూ మంచిర్యాల, క్యాతన్ పల్లి, మందమర్రి, బెల్లంపల్లి, నర్సాపూర్ మున్సిపల్ కేంద్రాల్లో మంజూరైన దోబీఘట్లు పనులు వెంటనే చేపట్టాలని వృత్తిదారులకు ఉపాధి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సంగేపుహనుమంతు, ముష్కే చందు, పైతర్ ఓదేలు, కంచర్ల రాజమల్లు, తాడిగొప్పుల భాగ్య, తోట కళావతి, బాలయ్య ,సమ్మయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు మార్కండేయ స్వామి దేవాలయ అభివృద్ధికి

**- సత్యనారాయణ అంజలి ఒకలక్ష ఒక వంద పదహారు విరాళం**

**- దేవాలయ కమిటీ అధ్యక్షుడు వడ్లకొండ లక్ష్మీపతి**



కొడిమ్యాల మే 10.తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో పుట్టి పెరిగి హైదరాబాదులో ఉద్యోగరీత్యాలో స్థిరపడిన చిరంజీవి సత్యనారాయణ అంజలి పూడూరులోని మార్కండేయ స్వామి దేవాలయ ఆవరణలో దైవదర్శనానికి వచ్చిన భక్తులు సేద తీరడానికి గాను రెండు గదుల రేకుల షెడ్డు నిర్మాణానికి గాను ఒకలక్ష ఒక వంద పదహారు రూపాయలను నగదును సత్యనారాయణకు రావడం వీలు గాక వారి ఆడపడుచులు భాగ్యవ్వ భారతి ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు వడ్లకొండ లక్ష్మీపతికి అందజేయడం జరిగింది.అనంతరం ఈరోజు రెండవ శనివారం సందర్భంగా అమెరికాలో స్థిరపడిన కొడిమ్యాల జితిన్ రెడ్డి.అన్నదానం నిర్వహించారు ఈ రెండు కార్యక్రమంలో పాల్గొన్న వారు దేవాలయ కమిటీ అధ్యక్షుడు వడ్లకొండ లక్ష్మీపతి కార్యవర్గంతో పాటు మాజీ సర్పంచ్ వెలుముల రాంరెడ్డి మాజీ ఎంపీటీసీ వీర బత్తిని నారాయణ సార్ వేముల రాజమల్లయ్య మిట్టపల్లి రాజేశం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు సిరిసిల్ల ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ నరసింహా జయంతి




సిరిసిల్ల టౌన్ మే 10 తెలంగాణ పత్రిక అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ సిరిసిల్ల ఆధ్వర్యంలో 11వ తేదీ ఆదివారం శ్రీ నరసింహ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నరసింహ స్వామి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇస్కాన్ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలోని ఇస్కాన్ శ్రీ జగన్నాథ్ మందిరంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ మేనేజర్ శ్రీమాన్ ప్రాణనాథ అచ్యుత దాస్ సిరిసిల్ల మీడియా కు వెల్లడించారు. నేరెళ్ల గ్రామములో సుమారు 55 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ ఆధ్యాత్మిక కేంద్రంలో మొదటి కార్యక్రమంగా శ్రీ నరసింహ జయంతి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరినామ సంకీర్తన, నరసింహ యజ్ఞం, హరికథ, మంగళ హారతి , అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరుకావాలని ఇస్కాన్ మేనేజర్ అచ్యుతదాస్, రాధాకృష్ణ దాస్, ప్రభు, శివం ప్రభు రైతులతో కలిసి కోరారు.

# పుట్టినరోజు వేడుకకు హాజరై ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




నల్లబెల్లి మే 10 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి బిఆర్ఎస్ పార్టీ మండల క్లస్టర్ బాధ్యులు, ఆరే సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రగూడెం గ్రామ మాజీ సర్పంచ్ ఇంగ్లీ శివాజీ మనవడు దేవాన్ష్ మొదటి పుట్టినరోజు వేడుకకు హాజరై దేవాన్ష్ ను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి , మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ ..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నల్లబెల్లి మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు మండల పార్టీ నాయకులు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు...

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ





**- జగిత్యాల డి ఆర్ డి ఓ.రఘువరన్**

కొడిమ్యాల మే 10. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలంలో సేర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొడిమ్యాల.చెప్యాల. సెంటర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల డీ ఆర్ డి ఓ.రఘువరన్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు అనంతరం తూకం వివరాలను ఆన్లైన్ నందు వెనువెంటనే నమోదు చేయాలని అదేవిధంగా తూకం వేయడం వేగవంతం చేయాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా వారి వెంట ఇన్చార్జి ఏపిఎం అంకం పద్మ. సీసీలు మంగ వీర కుమార్ కొనుగోలు సెంటర్ల కమిటీ సభ్యులు గ్రామాల రైతులు ఉన్నారు.

# చికిత్స పొందుతున్న వారికి హరీశ్ రావు పరామర్శ



నంగునూరు, మే 10(తెలంగాణ పత్రిక):ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ నంగునూరు మండలం అక్కెనపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ ను శనివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పరామర్శించారు. ఇటీవల చికిత్స చేయించుకున్న ఆంధ్రజ్యోతి ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో ఇంచార్జి అరుణ్ కుమార్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# మాతృదినోత్సవ శుభాకాంక్షలు...

తన గర్భం నుండి భూమి మీదకి తీస్కుకొచ్చి
లోకాన్ని పరిచయం చేస్తుంది అమ్మ..!
కనులు తెరిచిన క్షణం నుంచి చివరి దుప్పటి కప్పుకొనే
వరకు బంధం కోసం కుటుంబం కోసం అందరికి
ఆత్మీయత పంచి, అహర్నిశలు కష్టించి, తన ఇంటిని
నందనవనం చేస్తుంది అమ్మ..!
నీడలా వెన్నంటే ఉంటూ జ్ఞానాన్ని అందించే
సరస్వతీ దేవిలా పెంచుతుంది అమ్మ..!
గురువులా లోకం పోకడలు, నవసమాజ
నిర్మా ణానికి అవసరమైన అన్ని అర్హతలు
కలిగి ఉన్న ఒక బాధ్యత గల పౌరురాలుగా,
పౌరుడిగా పెంచుతుంది అమ్మ..!
తొలి అడుగు తానై నడిపిస్తు మంత్రిగా,
మార్గదర్శిగా లోపాల్ని సరిదిద్దుతూ మన జీవితానికి
పునాదులు ఏర్పరుస్తు పెంచుతుంది అమ్మ..!
పచ్చని చెట్ల మధ్య గంతులు వేసే జింకపిల్లలా
పెంచుతుంది అమ్మ..!
తరతరాల చరిత్రకు సాక్ష్యం అమ్మ,
అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమనం లేదు. అమ్మ లేకపోతే సృష్టిలో జీవం లేదు. అమ్మ లేకపోతే అసలు సృష్టే లేదు".. కంటిపాపలా కాపాడే అమ్మకి మాతృ దినోత్సవ శుభాకాంక్షలతో...



శ్రీమతి మంజుల
పత్తిపాటి
(కవయిత్రి).
మాజీ ఆలేరు
వ్యవసాయ మార్కెట్
కమిటీ డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా.

# ఆపద కాలంలో ఆర్మీకి అండగా బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి

**- కిడ్డి బ్యాంకు నుండి లక్ష రూపాయలను భారత ఆర్మీకి అందజేస్తున్న బీర్ల అయిలయ్య ,కుమారుడు బీర్ల శివమణి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 10యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోనీ ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు 236 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు.అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..పాకిస్థాన్ ఉగ్రహవాదులను మట్టుబెట్టడం కోసం భారత ఆర్మీ చేస్తున్న పోరాటనికి నా తనయుడు బీర్ల శివమణి తన కిడ్డి బ్యాంక్ లో దాచుకున్న లక్ష రూపాయలను అందజేస్తున్నట్లు తెలిపారు. దాంతో పాటు బీర్ల ఫౌండేషన్ నుండి అలాగే తన నెల జీతం నుండి కూడా ఆర్మీకి రక్షణ శాఖ తరవున కలెక్టర్ కి డబ్బులను అందజేస్తున్నట్లు తెలిపారు.భారత్ దేశంలో,రాష్ట్రంలో మంచి పరిపాలన,కులమతాలకు అతీతంగా కొనసాగుతున్న తరుణంలో పాకిస్థాన్ ముష్కరులు



పహల్గాంలో పర్యాటకులను దాడి చేయడం చాలా బాధాకరమన్నారు...ఈ విషయంలో భారత దేశం ప్రభుత్వం ఉగ్రవాదులను మట్టుబెట్టడం కోసం చర్యలు చెప్పడం స్వాగతిస్తున్నామన్నారు. మా ప్రాణాలకోసం పోరాటం చేస్తున్న ఆర్మీ జావానులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఆలేరు నియోజకవర్గం ప్రజల తరపున ధైర్యంగా పోరాటం చేయడం కోసం అండగా వుంటున్నామని అన్నారు. ఆర్మీ జావానులు మంచి ఆరోగ్యం తో



ఉండాలని దేవుడిని వేడుకుంటునట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు కోసం సన్నబియ్యం అందిస్తున్నారని. ఆలేరు ని అన్ని రకాలుగా అగ్రగామిగా నిలపెట్టడం కోసం,అన్ని చెరువులు నింపటం జరిగిదన్నారు.ఈ పోరాటం లో మరణించిన జవానులకు శ్రద్దాంజలి ఘటిస్తున్నామన్నారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూములు అందజేసిన రైతులకు వెంటనేపరిహారం చెల్లించాలి ..

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా మే 10 (తెలంగాణ పత్రిక)జిల్లా కలెక్టరేట్లో శనివారం రోజు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటులో భూముల అందజేసిన రైతులకు నష్టపరిహారం చెల్లింపు పురోగతి, దామెర చెరువు సుందరీకరణ, పైడిపల్లి లో స్పోర్ట్ సిటీ ఏర్పాటు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్లోని నాయుడు పెట్రోల్ పంప్ నుండి ఏనుమాముల మార్కెట్ వరకు వయా తిమ్మాపూర్ 13 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి రైతులు అందించిన భూములకు ఇంకను పెండింగ్ లో ఉన్న పరిహారాన్ని ఖిలా వరంగల్, ఉర్స్, ఏనుమాముల ప్రాంత రైతులకు వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.కుడా ఆధ్వర్యంలో దామెర చెరువును సుందరీకరణ, అభివృద్ధి చేయనున్న దృష్ట్యా చెరువు ను ఇరిగేషన్ శాఖ నుండి కుడాకు బదలాయింపుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా పైడిపల్లి లో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్ ను మరింత అభివృద్ధి చేయుటకు గాను ప్రతిపాదనలు సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కూడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఆసుపత్రి పర్యవేక్షకులు మోహన్



దాస్, తహశీల్దార్లు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శని త్రయోదశి వేడుకలు



వెల్దుర్తి, మే 10, (తెలంగాణ పత్రిక): వెల్దుర్తి మండలం బస్వాపూర్ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శనివారం శని త్రయోదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. త్రయోదశి పురస్కరించుకొని శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి శనీశ్వరుడికి తైలాభిషేకం నిర్వహించారు. స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. శని త్రయోదశి రోజు శనీశ్వరుడికి తైలాభిషేకం చేయడంతో మంచి చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని ప్రేమ భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ జగ్గ అశోక్ గౌడ్ ,కోశాధికారి రమేష్ గౌడ్, ఆలయ పూజారి బసవప్ప, పని పంతులు పాల్గొన్నారు

# వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, మే ,10, తెలంగాణ పత్రిక వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యంగా మన ప్రియతమ నాయకులు పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే యాత్రకు పెద్ద ఎత్తున కరీంనగర్ కు వేములవాడ నుంచి హిందువులు బయలుదేరి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పుడు దేశంలో జరుగుతున్న దాడులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ప్రసిద్ధ సవిక్షత్రమైన వేములవాడ నుండి పెద్ద ఎత్తున కరీంనగర్ హిందూ ఏక్తా యాత్రకు 22 5 2025 రోజున పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ



కార్యక్రమంలో కోల కృష్ణ, రేగుల మల్లికార్జున్,, రేగుల రాజ్ కుమార్,వివేక్ రెడ్డి, కట్కం శీను, అన్నం నరసయ్య, గుంటి కనకయ్య, గుడిసె మనోజ్, వాసం మల్లేశం, బిల్ల కృష్ణారి, సగ్గు



రాహుల్ ,నామాల శేఖర్, సాయి రేగుల శ్రీకాంత్ రంజిత్ రెడ్డి తడుక రాజు, బచ్చువంశీ ,నాగరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాతంగి సంతోష్ కు దళిత రత్న అవార్డు



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్10 మే( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం మే 10ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా దళితరత్న అవార్డుకు మాదిగ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి సంతోష్ మాదిగ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా శుక్రవారం హైదరాబాదులో మాతంగి సంతోష్ దళిత రత్న అవార్డును అందుకున్నారు. దళితులను ఐక్యం చేయడంలో తమ వంతు పాత్ర పోషించిన మాతంగి సంతోష్ కు దళిత రత్న అవార్డు రావడం అభినందనీయమని పలువురు దళితులు కొనియాడారు.ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత సంతోష్ మాట్లాడుతూ దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.దళితులను ఐక్యం చేయడం, వారి హక్కులను సాధించడమే తమ ధ్యేయమన్నారు.అవార్డు రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. దీంతో వారు ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ,దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేసిన ఎమ్మెల్యే..

**- సరిహద్దులో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు నా సెల్యూట్**
**- ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ కు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిన ఇండియన్ ఆర్మీ**



గంగాధర మే 10 (తెలంగాణ పత్రిక) :దేశ ప్రజలు గర్వించే విజయాలను అందిస్తున్న భారత సైన్యానికి పూర్తి సంఘీభావం తెలుపుతూ, తమ కర్తవ్యం గా దేశ రక్షణ నిధికి ప్రజా ప్రతినిధులు ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దేశ రక్షణ నిధికి ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను భారతీయుడను– నేను భారత సైన్యానికి మద్దతుగా నిలబడతానని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి భారతీయుడు ఇండియన్ ఆర్మీకి మద్దతుగా నిలబడవలసిన సమయం వచ్చిందన్నారు. సరిహద్దులో పాకిస్తాన్ ముష్కరులను తరిమి కొడుతున్న భారత ఆర్మీ వీరులకు నా సెల్యూట్ చేస్తున్నానని పేర్కొన్నారు.పహల్గంలో అమాయక ప్రజల ఉసురు తీసి విర్రవీగుతున్న ఉగ్రముకలు, వారిని భారతదేశం పైకి ఉసిగలిపిన పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ పేరుతో ఇండియన్ ఆర్మీ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియన్ ఆర్మీకి భారతదేశ పౌరులు మద్దతుగా నిలబడే సమయం వచ్చిందన్నారు. నేను భారతీయుడిని, దేశ సరిహద్దుల్లో విరోచితంగా పోరాడుతున్న భారత వీర జవాన్లకు సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తమకు తోచిన విధంగా దేశ రక్షణ నిధికి విరాళం అందజేయాలని సూచించారు.

# శ్రీకృష్ణ యాదవ సంఘము మండల నూతన కార్యవర్గం ఎన్నిక



చిన్నకోడూరు, మే 10,( తెలంగాణ పత్రిక):ఈ రోజు చిన్నకోడూరు మండలం లోని 24 గ్రామాల యాదవ సంఘము సభ్యులచే మండలం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్బంగా మండలఅధ్యక్షులు గా కిష్టాపూర్ గ్రామానికి చెందిన సందబోయిన పర్శరాం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,అంతేకకుండా ఉపాధ్యక్షులుగా బంక పోచయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి గా సిద్ధుల శ్రీనివాస్, కార్యదర్శులుగా సందబోయిన వెంకటనర్సయ్య, పొట్ల ఎల్లయ్య, క్యాషియర్ గా ఇస్కిల్ల పర్శరాములు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్బంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతు యాదవ్ సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో ఆయా యాదవ సంఘాల నాయకులు కాల్వ ఎల్లయ్య యాదవ్, వంగ సంపత్ యాదవ్, మీసం మహేందర్ యాదవ్, ముక్కెర శ్రీనివాస్ యాదవ్,జక్కుల రాములు యాదవ్, నాలువల రాజు యాదవ్, కన్నబోయిన రాజు యాదవ్, కన్నబోయిన బాలకిషన్ యాదవ్, తమ్మనవేనా మల్లేశం యాదవ్, బత్తుల మల్లేశం యాదవ్,నక్క శ్రీను యాదవ్, కావడి సత్తయ్య,వివిధ గ్రామాల యాదవ సంఘము సభ్యులు తదితరులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి మే 10 (తెలంగాణపత్రిక)నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య సీతారాం– కమల కుమారుడు మధుకర్– మానస వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు....



# అల్లం బాల కిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పరకాల నియోజకవర్గం మే 10 (తెలంగాణ పత్రిక)ఆరెపల్లి (హ) లో ఇటీవల కాలంలో మరణించిన నాగుర్ల బిక్కయ్య వారి కుటుంబానికి పరామర్శించి ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన అల్లం మర్రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరగోని రాజ్ కుమార్ ఈ కార్యక్రమంలో తిప్పారపు రవిందర్ రఘుసాల శ్రీనివాస్ బొడిగె శోభన్ బాబు గుడిపెల్లి ఇంద్రసేనారెడ్డి శిరిషె శ్యామ్ సుందర్ కంచి కరుణా సాగర్ గుడిపెల్లి జేపాల్ రెడ్డి కర్రె శంకర్ మురిగె రాజమల్లు బేంబిరె జనార్ధన్ తుమ్మనపెల్లి రాజేందర్ ఎకంబ హన్మంతరావు డుకిరె శ్యాం మురిగె శ్రావణ్ శెట్టిపెల్లి సతీష్ అల్లాపురం శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా పివి రావు 73 జయంతిని నిర్వహించిన మాల మహానాడు పేరం మల్లయ్య...

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 10): రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసుజాకబ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షుడు కొర్లపాటి చిరంజీవి ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్లో ఘనంగా నిర్వహించారు మాలల కోసం ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాన్ని వదులుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన మార్గాన్ని ఎంచుకొని బోధించు సమీకరించు పోరాడు అనే మార్గంలో మాల మహానాడు స్థాపించి చివరి శ్వాస వరకు దళిత బహుజన ఐక్యత కోసం హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన పోరాటయోధుడు పివి రావు 73వ జయంతి శుభాకాంక్షలు వారు చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని అ మహనీయుని ఆశయ సాధన కోసం పోరాడుదాం ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కొరివి దయానంద్ జిల్లా ఉపాధ్యక్షుడు కొరివి భాస్కర్ కరాటే వేణు ప్రచార కార్యదర్శి పాగ యోనా నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ



నగర ప్రధాన కార్యదర్శి దోతుల వెంకన్న యువజన విభాగం అధ్యక్షుడు పోతురాజు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

# విగ్రహాల ఆవిష్కరణకు రండి

**- మాజీ మంత్రి హరీశ్ రావును ఆహ్వానించిన ముదిరాజ్ సంఘం**

నంగునూరు, మే 10(తెలంగాణ పత్రిక):సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలో ఏర్పాటు చేసిన కొరవి కృష్ణ స్వామి, సాయన్న విగ్రహాల ఆవిష్కరణకు రావాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును పాలమాకుల, జేపీ తండా ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం సిద్ధిపేటలోని క్యాంపు కార్యాలయంలో హరీశ్ రావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావును సన్మానించారు.



# గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**- సబ్ స్టేషన్ శంకుస్థాపనలో బట్టి విక్రమార్క!**

**- రాష్ట్రాన్ని అప్పులు ఊపులో నెట్టిన కేసీఆర్.. పొంగలేటి**

**- నాణ్యత మైన విద్యుత్తు కోసం 40 కోట్లు మంజూరి.... జారే**

**- ఏజెన్సీ ప్రాంతానికి కష్టజీవి జారే! ఎంపీ రామ్ సహాయ్**

**- అశ్వరావుపేట భారీ విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపనలు**

అశ్వరావుపేట మే 10 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని శనివారం స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీ నందు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 33/11 కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు ఎంపీ రామ్ సహాయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమం ముందుగా ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలకం ప్రారంభించి తదుపరి సభా వేదికపై జ్యోతిని వెలిగించి సమావేశాన్ని కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఎన్నో అభివృద్ధికి దిశగా తీసుకెళ్లడం జరుగుతుందని అందులో భాగంగా సన్న బియ్యం, బోనస్సు తోపాటు ఉద్యోగాలు వంటి కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నామని ఇటువంటి వాటిని కొందరు వారవలేక అపనిందలు వేస్తున్నారని ఇది సభం కాదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 8.19 కోట్ల రూపాయల మేరకు అప్పులు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు పాయింట్ 500 కోట్ల మేరకు జమ చేయడం జరిగిందని మొదటి విడతగా రాష్ట్రంలో నాలుగు లక్షల ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని అశ్వరావుపేట నియోజకవర్గం 3.500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇవ్వడం జరిగిందని వాటిని అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అనేక ఉద్యోగాలతో పాటు నిరుద్యోగస్తులకు రాజవ వికాస్ పథకాన్ని మంజూరు చేయడం జరిగిందని ఇటువంటి పథకానికి 9 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని అలాగే కళ్యాణ లక్ష్మి వంటి పథకాలను ఎన్నడూ ఆపలేదని సన్న బియ్యం ప్రభుత్వం ఇస్తుందని దీనికి గాను 9 లక్షల కుటుంబాలు లభ్యం చేకూరుతుందని 13 కోట్ల రూపాయలు ప్రతిపాదన చేయడం జరిగిందని ఇందిరమధ్యల వికాస్ పథకానికి 12 వేల కోట్ల రూపాయలతో సోలార్ సిస్టం కోసం ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరిగిందని మహాబాద్ జిల్లాలోని అచ్చంపేటలో చెంచుల కుటుంబాలలో నుండి ఇటువంటి పథకాన్ని ఈ నెల 18వ తారీఖున విజయవంతంగా ప్రారంభించడం జరుగుతుందని ఇటువంటి మంచి పథకాలు కేసీఆర్ కుటుంబం వారు లాగా నిందలు వేస్తుందని అలాగే ఆరోగ్యశ్రీ పథకంలో గత ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల మాత్రమే మంజూరు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షల రూపాయల వరకు మంజూరు చేసి ప్రతి కుటుంబానికి ఆసరాగా నిలిచిందని ప్రతి మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సులు సౌకర్యాలు కల్పించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మరియు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో పాటు జిల్లా కలెక్టర్ జితేత్ వి పటేల్ అదనపు కలెక్టర్ ఎస్పీ రోహిత్ ఐటిడిఈ రాహుల్ సిఎండి వరుణ్ రెడ్డి తో పాటు వివిధ రకాల శాఖల జిల్లా అధికారులు నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# రోడ్లపై ఇసుకలారీల నిలుపుదలను అరికట్టండి

**- ఈ విషయంలో స్థానిక మంగపేట తాహసిల్దార్, ఎస్సై ప్రత్యేక చొరవ తీసుకోవాలి**

**- ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి విజ్ఞప్తి**



మంగపేట,మే10( తెలంగాణ పత్రిక) మండలంలో ఇసుక లారీల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లపై లారీలను నిలపడం వల్ల మండల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అక్కడక్కడ రోడ్లకు రెండు వైపులా లారీలను నిలుపుదల చేయడంతో ఇతర ప్రయాణికులు చాలా అవస్థలు పడుతున్నారని, రాత్రిపూట లారీలు తాకడంతో చాలా గేదేలు చనిపోయే అవకాశం ఇసుక లారీల వల్ల మండలంలో రోడ్ల పరిస్థితి చూస్తే చాలా భయాందోళనకరంగా ఉందని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంలో అధికారులు కూడా అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల సౌకర్యార్థం తగు చర్యలు తీసుకోవల్సిన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయాలని, ప్రమాదాలను అరికట్టాలని, ఈ విషయంలో స్థానిక మంగపేట మండల తాహసిల్దార్, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని త్వరలో ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి పాడి గేద మృతి..



వెల్దుర్తి, మే 10, (తెలంగాణ పత్రిక):విద్యుత్ షాక్ తగిలి పాడి గేదె మృతి చెందిన ఘటన వెల్దుర్తి మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఉప్పు లింగాపూర్ గ్రామ చెందిన గుత్తి ప్రభాకర్ నిరుపేద రైతు కూలి పని చేసుకుని పాడి పోషణతో జీవనం సాగిస్తుంటారు. శనివారం ఉదయం పాడి గేదే మేతకు వెళ్లి ట్రాన్స్ఫార్మర్ వద్ద షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్షల 25 వేలకు విలువగల గేదె మృతి చెందడంతో నష్టపోయామని తమను ప్రభుత్వ మాదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు

# విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి



మల్లాపూర్ మే 10 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం గొర్రెపల్లి శివారులో కరెంట్ షాక్ తగిలి యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాదం నాగరాజు అనే యువకుడు కరెంటు పనుల నిమిత్తం స్తంభం పై ఎక్కడంతో పక్కనే ఉన్న 11 కేవ్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు వున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు...

# క్యాన్సర్ బాధితురాలిని పరామర్శించి ఆర్థిక సహాయం

**- అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

( తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 10): ఎదులాపురం మున్సిపాలిటీ ,ఇందిరమ్మ కాలనీ కి చెందిన కొడవల్ల.నాగమణి ఇటీవల క్యాన్సర్ కు గురై హైదరాబాద్ లోని ఏం ఎన్ జి హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ



డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్,సంగయ్య,ఉపేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# తాడికొండ వెంకటాచారి పెళ్లి రోజు వేడుకలో పాల్గొన్న గన్నోజు గోవిందమ్మ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి, ఖమ్మం జిల్లా మే 10):- 59 వ డివిజన్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తాటికొండ వెంకటాచారి పెళ్లి రోజు వేడుకల్లో పాల్గొన్నవారు. గన్నోజు గోవిందమ్మ విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మరియు తాడోజు వెంకటాచారి 59 వ డివిజన్ ఉపాధ్యక్షులు అనుమల సోమేశ్వర చారి , ప్రధాన కార్యదర్శి ముమ్మడి రాజయ్య కోశాధికారి జుజ్జూరు వెంకటేశ్వరావు ఆర్గనైజేషన్ సెక్రటరీ ఓలోజు రామాచారి సుంకర శ్రీనివాసాచారి ముమ్మడి వెంకన్న నర్సయ్య , చిట్టో జు రామ బ్రహ్మాచారి బాజోజు కోట చారి కన్నెగంటి అమరేంద్ర అబ్బోజు శ్రావణ్ 59 డివిజన్ అధ్యక్షురాలు వాణి మరియు విశ్వబ్రాహ్మణ



సంఘం కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మీడియా ఛానెళ్లకు కేంద్రం కీలక సూచన..

భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి జాతీయ, ప్రాంతీయ మీడియా ఛానెళ్లు విస్తృతంగా కవరేజీ ఇస్తున్నాయి. అయితే, పౌరులను అప్రమత్తం చేసేందుకు వినియోగించే సైరన్లను వార్తా కార్యక్రమాల్లో ఉపయోగించవద్దని మీడియా ఛానెళ్లకు కేంద్రం సూచించింది.కేవలం మాక్ డ్రిల్ల సమయంలో పౌరులకు అవగాహన కోసం మాత్రమే వినియోగించాలని పేర్కొంది. ఈ మేరకు కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫైర్

# శ్రీనగర్‌లో మరోసారి భారీ పేలుడు శబ్ధాలు...

**- శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో ఉదయం 11.45కు రెండు భారీ పేలుళ్లు**

**- అవంతిపురా వద్ద ఐదుసార్లు పేలుడు శబ్దాలు, దాల్ సరస్సులో క్షిపణి తరహా వస్తువు**

**- విద్యుత్ సరఫరాకు అంతరాయం, ఇళ్లకే పరిమితం కావాలని అధికారుల హెచ్చరిక**

జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ మరోసారి భారీ పేలుళ్లతో దద్దరిల్లింది. శ్రీనగర్ విమానాశ్రయం సమీపంలో ఈరోజు ఉదయం 11.45 గంటల ప్రాంతంలో రెండు పెద్ద పేలుడు శబ్దాలు వినిపించాయని, దీంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయని ఆర్మీ అధికారులు తెలిపారు. ఈ ఘటనల నేపథ్యంలో ఉత్తర, పశ్చిమ భారత్‌లోని పలు విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు.శ్రీనగర్ విమానాశ్రయ పరిసరాల్లో ఈ పేలుళ్లు సంభవించాయి. పేలుళ్ల తీవ్రతకు సమీప ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. తక్షణమే స్పందించిన భద్రతా బలగాలు, పలు ప్రాంతాల్లో సైరన్లు మోగించి ప్రజలను అప్రమత్తం చేశాయి. బహిరంగ ప్రదేశాలు, బాల్కనీలలో ఉండకుండా ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.అంతకుముందు, అవంతిపురా సమీపంలో కూడా ఐదుసార్లు భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు అధికారులు పేర్కొన్నారు. శ్రీనగర్‌లోని ప్రఖ్యాత దాల్ సరస్సులో క్షిపణిని పోలిన ఓ వస్తువు పడి ఉన్నట్లు గుర్తించామని వారు వివరించారు. శనివారం తెల్లవారుజామున శ్రీనగర్ విమానాశ్రయం, ఎయిర్ బేస్ లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేయగా, భారత్ సైన్యం ఆ ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టింది.ఈ వరుస పేలుళ్ల నేపథ్యంలో, ముందుజాగ్రత్త చర్యగా శ్రీనగర్‌తో పాటు ఉత్తర, పశ్చిమ భారత్‌లోని మొత్తం 32 విమానాశ్రయాలను ఈ నెల 15వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.